



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## భూ రికార్డుల ప్రక్షాళనకే

# రెవెన్యూ సంస్కరణలు

- వచ్చే 7 నెలల్లో 68.64 లక్షల పాసుపుస్తకాల జారీ
- ఈ నెల వరకూ 32.22 లక్షల పుస్తకాలు పంపిణీ
- పట్టాదారు పాసుపుస్తకాలకు టెక్నాలజీ రక్షణ కవచం
- పాత రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ
- డీఎస్సీపై టీచర్లు తిరగబడినా గొడ్డలి పార్టీకి బుద్ధిరాలేదు
- రాష్ట్రంలో ప్రతీ ప్రాజెక్టు తామే కట్టానని కలలు కంటున్నారు
- కలిదిండిలో మీ భూమి-మీ హక్కు సభలో సీఎం చంద్రబాబు

2



# మయన్మార్‌లో చిక్కుకున్న తెలుగు విద్యార్థులు



### బాధితులను స్వస్థలాలకు రప్పించేందుకు చర్యలు

### ఏపీ భవన్ అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం

### ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

అమరావతి (చైతన్యరథం): బ్యాంకాక్ ఉద్యోగాల పేరుతో మోసపోయి మయన్మార్‌లో చిక్కుకున్న నిరుద్యోగ యువకులకు ప్రభుత్వం అండగా ఉంటుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. బాధితులను స్వస్థలాలకు రప్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఏపీ భవన్ అధికారులను ఆదేశించారు. యువత సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడవద్దని కోరారు. వారిని సురక్షితంగా తీసుకువచ్చేం దుకు అన్ని చర్యలు



చేపడతామని చెప్పారు. ఇక ఇలాంటి వాటికి ఎవరూ మోసపో కూడదు, యువత సైబర్ నేరాలపై చైతన్యవంతు లై అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.




## ఆంధ్రప్రదేశ్ పీపీపీ
# పాలసీ విడుదల

- స్వర్ణాంధ్ర విజన్‌కు అనుగుణంగా రూపకల్పన
- రాష్ట్రంలో భారీ పెట్టుబడులే ప్రధాన లక్ష్యం
- రూ.1,500 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండింగ్

8



9

మెడికో ప్రియాంక అంత్యక్రియలకు మహిళా కమిషన్ చైర్‌పర్సన్




## దేశంలోనే తొలిసారిగా ‘తల్లీ బిడ్డ” ఎక్స్‌ప్రెస్

సీఎం చంద్రబాబు ఆదేశాలతో ‘102’లు సిద్ధం

వాహనాల్లో అత్యాధునిక భద్రతా సదుపాయాలు

ఎయిర్ బ్యాగులు, సీట్ బెల్టులు, ఇతర సౌకర్యాల కల్పన

తొలిదశలో 300 అధునాతన వాహనాలు సిద్ధం

త్వరలో అందుబాటులోకి మరో 200 వాహనాలు

నేడు నరసరావుపేటలో ప్రారంభించనున్న వైద్య మంత్రి

10

# ఎఫ్‌సీవీ పొగాకు రైతుకు నష్టం రానివ్వం

- నిర్ణయించిన ధరలకు నేటినుంచే కొనుగోలు
- నిబంధనలు పాటించని కంపెనీలపై కఠిన చర్యలు
- ప్రతి పొగాకు రైతుకు రూ.50 వేల వడ్డీలేని రుణం
- ఆఫ్‌స్టైల్, లోగ్రేడ్ పొగాకుకు ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సాయం
- వచ్చే సీజన్‌లో 80 మిలియన్ కేజీలకు మించి సాగుకు అనుమతి లేదు
- పొగాకు రైతుల శ్రేయస్సుపై సీఎం ప్రత్యేక దృష్టి
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి

8



### పెట్టుబడిదారులకు నమ్మకం...
### రాష్ట్ర భవితకు దిక్సూచి...

# ఆంధ్రా రైజింగ్ స్టార్ నారా లోకేష్

6

### భారత్‌లో కనీవినీ ఎరుగని

# వరల్డ్ క్లాస్ సిటీగా అమరావతి

ఫార్చ్యూన్ ఇండియా ఇంటర్వ్యూలో యువ నేత లోకేష్

7



# భూ రికార్డుల ప్రక్షాళనకే రెవెన్యూ సంస్కరణలు



- వచ్చే 7 నెలల్లో 68.64 లక్షల పాసుపుస్తకాల జారీ
- ఈ నెల వరకూ 32.22 లక్షల పుస్తకాలు పంపిణీ
- పట్టాదారు పాసుపుస్తకాలకు టెక్నాలజీ రక్షణ కవచం
- పాత రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ
- డీఎస్సీపై టీచర్లు తిరగబడినా గొడ్డలి పార్టీకి బుద్ధిరాలేదు
- రాష్ట్రంలో ప్రతీ ప్రాజెక్టు తామే కట్టానని కలలు కంటున్నారు
- కలిదిండిలో మీ భూమి-మీ హక్కు సభలో సీఎం చంద్రబాబు



కైకలూరు(చైతన్యరథం): గత పాలనలో అస్తవ్యస్తంగా మారిన భూమి రికార్డుల ప్రక్షాళనకే రెవెన్యూ రికార్డుల రిఫార్మ్స్ 2026 తీసుకొచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారమే అజెండాగా కూటమి ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. 2027 నాటికి రీ సర్వే ప్రక్రియను పూర్తిచేసి రైతులు, భూ యజమానులకు రాజము ద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను జారీ చేస్తామని తెలిపా రు. కైకలూరు నియోజకవర్గం కలిదిండిలో మీ భూమి-మీ హక్కు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి సీఎం హాజరయ్యా రు. ఈకేవైసీ పూర్తి చేసిన అనంతరం నల్లజర్ల దుర్గా భవానీ అనే మహిళా రైతుకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాన్ని సీఎం జారీ చేశారు. రీసర్వే ప్రక్రియకు సంబంధించి కలిదిండిలో నిర్వహించిన గ్రామసభకు హాజరైనట్టుగా సీఎం రిజిస్టర్‌లో సంత కం చేశారు. అనంతరం ప్రజలు, రైతులను ఉద్దేశించి ప్రసంగిం చారు. రాష్ట్రం, కేంద్రంలో డబుల్ ఇంజన్ సర్కారు బుల్లెట్ వేగం తో అభివృద్ధి చేస్తోంది. రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులకు ఇచ్చిన భూమిని 22ఏలో పెడితే దానిని పరిష్కరించి వారికి పట్టాలు ఇచ్చాం. మీ భూమి మీ హక్కు దానిపై ఇతరులు పెత్తనం చేయడానికి వీల్లేదు. పాసు పుస్తకాలపై గత పాలకులు ఫొటోలు ఎలా వేసుకుంటారు. 2019-24 మధ్య గత పాలకులు చేసిన విధ్వంసం కారణంగా రెవెన్యూ రికార్డులు ధ్వంసం అయ్యా యి. వారికి ఇష్టం లేని వ్యక్తుల భూములు, ఆస్తులను డిజిటల్‌గా 22ఏలో పెట్టేసి వివాదాస్పదం చేశారు. 2024లో అధికారంలోకి రాగానే ఎక్కడికి వెళ్లినా భారీఎత్తున భూ ఫిర్యాదులు అందాయి. అప్పుడే వీటన్నిటినీ పరిష్కరించాలని నిశ్చయించుకున్నాం. ఒక్కొక్కటిగా వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు.

## ఆస్తుల వివరాలు ట్యాంపర్ చేయకుండా భద్రత

గత పాలకులు బటన్ నొక్కటం, పరదాల చాటున రావటం, సభలు పెట్టి చెట్లు నరికేశారు. సమస్యలు పట్టించుకోని వారికి ప్రజలు 11 సీట్లు మాత్రమే ఇచ్చారు. ప్రజల సమస్యలు తెలుసుకోవాలనే ప్రతినెలా సమావేశాల ద్వారా వారిని కలుస్తున్నాం. కరెన్సీకి ఉండే పటిష్టమైన భద్రతా ఫీచర్లను పట్టాదారు పాస్ పుస్తకాలకు కూడా అమలు చేస్తున్నాం. బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ఆస్తుల వివరాలను ట్యాంపర్ చేయకుండా భద్రత కల్పిం చాం. క్యూఆర్ కోడ్ సహా ఇతర సాంకేతికపరమైన భద్రతా ఫీచర్ల ను ఏర్పాటు చేశాం. 32.32 లక్షల పట్టాదారు పాసుపుస్తకాలను ఇప్పటివరకూ రైతులకు, భూ యజమానులకు అందించాం. వచ్చే ఏడు నెలల్లో 9365 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 68.64 లక్షల పాస్ పుస్తకాలు జారీ చేస్తామని స్పష్టం చేశారు.

## రెవెన్యూ సంస్కరణలతో రైతులకు ప్రయోజనాలు

ఇప్పటివరకూ 41 వేల ఎకరాల మేర భూ సమస్యలు క్లియర్ చేశాం. దీని ద్వారా 1.27 లక్షల మందికి పైగా రైతులు, పరిశ్ర మలు, ప్రజలకు ప్రయోజన కలిగింది. 1.36 లక్షల ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశాం. ప్రతీ రైతుకు, భూ యజమానికి రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసే వరకూ విశ్రమిం చం. భూమి తమదైనా వేర్వేరు ఇబ్బందులతో రైతులు, భూ యజ మానులు ఇప్పటివరకూ సమస్యలు ఎదుర్కొన్నారు. 1బీ, అడం గల్, డీకేటీ, ఏఆర్సీ, ఇనామ్, సీలింగ్ లాంటి పాత భూమి రికా ర్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ చేపట్టాం. లింక్ డాక్యుమెంట్లన్నీ ఆన్ లైన్ ద్వారా అందిస్తాం. భూ రికార్డులను చట్టబద్ధంగా నవీకరించి ధృవీకరించే ప్రక్రియను పకడ్బందీగా చేస్తున్నాం. 9 లక్షల మంది కి ఇప్పటివరకూ ఆటో మ్యూటేషన్

(తరువాయి 3లో..)





## భూ రికార్డుల ప్రక్షాళనకే

# రెవెన్యూ సంస్కరణలు

(2వ పేజీ తరువాయి.. )

సౌకర్యం కల్పించాం. రీసర్వే ప్రక్రియను రైతుల సమక్షంలోనే చేసి ఈకేవైసీ తీసుకున్న తర్వాతే రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను ముద్రించి పంపిణీ చేస్తున్నాం. గ్రామసభ నిర్వహించి పూర్తి పారదర్శకంగా వాటిని పంపిణీ చేసేలా చర్యలు చేపట్టామని వివరించారు.

### భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ఉద్దేశం

రాష్ట్రంలో భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలన్నదే మా ఉద్దేశం. వివాదాలు తగ్గి లావాదేవీలు పెరుగుతాయి. ఐటీతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను అనుసంధానించి ప్రజలకు సులభంగా పౌరసేవలు అందేలా చర్యలు చేపట్టాం. కొల్లేరు వద్ద తాగునీటి సమస్యను పరిష్కరించేలా రూ.36 కోట్లను కైకలూరుకు మంజూరు చేశాం. ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల్లో పదేపదే మరమ్మతులు వచ్చే రహదారులకు కూడా శాశ్వ త పరిష్కారం ఉండేలా సిమెంట్ రోడ్లు వేయాలని ఆలోచన చేస్తున్నాం. గత పాలనలో గోతులు పడిన రోడ్ల గురించి ప్రశ్నిస్తే బటన్ నొక్కామని సమాధానం ఇచ్చేవారు. గత పాలన తాలూకు విధ్వంసపు గడ్డు రోజులను అధిగమించి క్రమంగా అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం. 2019-24 మధ్య రాష్ట్రం ఆర్థికంగా ధ్వంసమైంది. ఇప్పుడు పశ్చిమాసియాలో యుద్ధం లాంటి పరిస్థి తులు ఆక్వా రంగాన్ని దెబ్బతీశాయి. కానీ కూటమి వచ్చాక ఆక్వా కు రూ.1.50కు యూనిట్ చొప్పున రాయితీ విద్యుత్‌ను జోన్‌తో నిమిత్తం లేకుండా ఇస్తున్నాం. ప్రభుత్వానికి



రూ.1150 కోట్ల అదనపు భారం పడినా.. దేశానికి ఆదాయం వచ్చేలా చేస్తున్న రైతుల కోసం దీనిని భరిస్తున్నాం. నాన్ ఆక్వాజోన్ పరిధిలోని 12,500 మంది రైతులకు కూడా కొత్తగా ఈ రాయితీ విద్యుత్ అమలు అవుతుందని వెల్లడించారు.

### పరామర్శల పేరుతో గొడ్డలి పార్టీ నానాయాగీ

ఓ దౌర్భాగ్యపు పార్టీ కుట్రలు, కుతంత్రాలు చేస్తోంది. గొడ్డలి పార్టీ వల్ల రాష్ట్ర ప్రజలు నష్టపోతున్నారు. నక్సల్స్ నాపై క్లైమోర్ మైన్స్ పేల్చినా కేవలం ప్రజల కోసమే రాజకీయాల్లో కొనసాగు తున్నాను. రాయలసీమలో ఫ్యాక్షన్, హైదరాబాద్‌లో మత విద్వేషా లను కూడా సమర్థంగా నియంత్రించాం. ఆ తర్వాతే రాష్ట్రంలో అభివృద్ధి జరిగి సంపద పెరిగింది. అంతర్జాతీయ స్థాయి కంపెనీ లు వచ్చాయి. రాష్ట్రంలో గొడ్డలి పార్టీ వల్ల గంజాయి, రౌడీ బ్యాచ్ కారణంగా అరాచకాలు జరిగాయి. మేం అధికారంలోకి వస్తూనే గంజాయి పంటను నిర్మూలించాం. దేవరపల్లి వద్ద పొగాకు రైతుల పరామర్శకు వెళ్లి నానా యాగీ చేశారు. స్వైరవిహారం చేశారు. రోడ్లపై ప్రమాదకరంగా మోటారుసైకిళ్లతో సర్కస్ చేస్తూ భయపె డుతున్నారు. రైతుల పొగాకు మొత్తం తొక్కించారు. పొగాకు కిలో కి రూ.10 చొప్పున సబ్సిడీ ఇవ్వటంతో పాటు బ్యారన్‌కు రూ.50 వేల రుణం ఇప్పించేలా కేంద్రంతో మాట్లాడాం. తప్పుచేస్తే మా పార్టీ వ్యక్తులైనా చర్యలు తీసుకుంటున్నాం. గుంటూరులో ఓ మహి ళపై అసభ్యంగా ప్రవర్తించారని టీడీపీ నేతను సస్పెండ్ చేశాం. కేసు పెట్టి విచారణ చేస్తున్నాం. శ్రీకాకుళంలో ఓ మాజీ మంత్రి కొడుకు బైక్‌తో గుద్ది ఓ వ్యక్తిని చంపేస్తే అతన్ని పరామర్శించ డానికి గొడ్డలి పార్టీ అధ్యక్షుడు వెళ్లి అరాచకం చేశారు. ప్రధాన మంత్రి పర్యటన ఓ వైపు ఉంటే రోడ్లపై గంటలు గంటలు ర్యాలీ చేశారు. ఓ మహిళా పోలీసు అధికారిపై దాడి చేశారు. తిరిగి పోలీ సులపై నెపం వేశారని మండిపడ్డారు.

### యువతను కించపరిచేలా గొడ్డలి పార్టీ చర్యలు

మెగా డీఎస్సీ ద్వారా 15 వేల టీచర్ల పోస్టులు భర్తీ చేస్తే దానిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. పూర్తి మెరిట్‌తో ఉద్యోగాలు సంపాదించిన యువతను కించ పరిచేలా గొడ్డలి పార్టీ వ్యవహరి స్తోంది. ఢిల్లీలో నీట్ పరీక్ష పేపరు లీక్ అయితే..ఇక్కడ కూడా లోకేష్ రాజీనామా చేయాలని అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారు. మెగా డీఎస్సీలో ఉద్యోగాలు పొందిన టీచర్లు రోడ్లపైకి వచ్చి ర్యాలీ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. పాఠాలతో పాటు గుణపాఠాలు కూడా చెబుతామని వాళ్లు హెచ్చరించారు. కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద గొడ్డలి పార్టీకి వ్యతిరేకంగా టీచర్లు ఆందోళన చేశా రు. ఇంత చేసినా ఆ పార్టీకి బుద్ధిరావటం లేదు. ఇంకా ఆందోళన చేస్తాం, రోడ్లపై స్వైరవిహారం చేస్తామంటున్నారు. రప్పా రప్పా అంటూ గొడ్డలి పార్టీ రౌడీలు, గంజాయి బ్యాచ్‌లు ప్రజలకు నిద్ర లేకుండా చేస్తారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కడి తే అది నేనే కట్టాను అంటున్నాడు. పోలవరం పూర్తి అయితే అది కూడా నేనే చేశానంటాడు. అమరావతి నిర్మిస్తే అది కూడా నేనే అంటాడు. అభివృద్ధి పనులు పూర్తిచేసి మేం ఆనందిస్తుంటే.. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు విధ్వంసం చేసేసి ఆరోపణలు చేస్తున్నాడు. ఎవరు ప్రజలకు ఇబ్బంది కలిగించినా వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు. అనంతరం రైతులకు ట్రాక్టర్లను పంపిణీ చేశారు. వేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ సభలో మంత్రులు కొలుసు పార్థసారథి, అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, సీఎస్ సాయిప్రసాద్, సీసీఎల్ఏ జయలక్ష్మి, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం

- **కలిదిండి తహసీల్దార్ కార్యాలయంలో రైతులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి**
- **22(ఎ) నుంచి మాజీ సైనికుల భూముల తొలగింపు**
- **లబ్ధిదారులకు 1-బి ప్రతులు అందజేసిన ముఖ్యమంత్రి**



కైకలూరు (చైతన్యరథం) ప్రజల భూ, రెవెన్యూ సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటికి అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపుతున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గ పరిధిలోని కలిదిండిలో సోమవారం నిర్వహించిన 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. తొలుత ఆయన తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ 22(ఎ) బాధితులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ భూ, రెవెన్యూ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

**మాజీ సైనికులకు ఊరట**

మాజీ సైనికులతో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా మాట్లాడారు. ఉద్యోగ విరమణ అనంతరం తమకు ప్రభుత్వం అందించిన భూములను 22(ఎ) జాబితాలో చేర్చడంతో ఎదురవుతున్న ఇబ్బందులను వారు వివరించారు. సమస్యను సావధానంగా విన్న సీఎం సంబంధిత భూములను 22(ఎ) జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. అదే విధంగా డీ నోటిఫికేషన్ ప్రక్రియను సులభతరం చేసేలా ఆర్డీవోకు అధికారాలు కల్పించాలని సూచించారు. అసైన్డ్ భూములను పట్టా భూములుగా వర్గీకరించే ప్రక్రియను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తమ భూ సమస్యలకు పరిష్కారం లభించడంతో మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు



చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

**2,745 ఎకరాలకు విముక్తి...**

ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు కొన్నేళు ల్లగా తాము ఎదుర్కొంటున్న భూ సమస్యలను ముఖ్యమంత్రికి వివరించారు గతంలో ఎన్నిసార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం లభించలేదని వివరించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమం ద్వారా తమ భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భాస్కరరావుపేట, వైవాక, గురవయ్యపాలెం, ఉనికిలి, కలిదిండి గ్రామస్తులతో సీఎం మాట్లాడారు. వారి ఇబ్బందులను ఓపిగ్గా విని సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలను తక్షణం తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వెనువెంటనే అధికారులు ఉనికిలి, కలిదిండి, వైవాకల్లోని 830 గ్రామాలకు సంబంధించి 2,745 ఎకరాలను రిజిస్ట్రేషన్‌కు విముక్తి కలిగించారు. దీంతో ఇప్పటివరకు ఏలూరు జిల్లాలో 4,977 ఎకరాలను 22(ఎ) నుంచి ప్రభుత్వం తొలగించింది. అనంతరం సీఎం చంద్రబాబు నేరుగా లబ్ధిదారులకు 1-బి అడంగల్ ప్రతులను అందజేశారు. భూ సమస్యలను స్వయంగా విని సంబంధిత అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు ఇచ్చి సమస్య పరిష్కరించడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.


















# కలిదిండిలో సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండిలో మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు జిల్లా ప్రజాప్రతినిధులు, నేతలు, అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం సభలో పాల్గొని పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు.














చైతన్యరథం

పెట్టుబడిదారుల్లో విశ్వాసం... రాష్ట్ర భవితకు దిక్సూచి...

# ఆంధ్రా రైజింగ్ స్టార్ నారా లోకేష్




**సాహసోపేతమైన సంస్కరణలతో అంతర్జాతీయ పెట్టుబడిదారుల విశ్వాసం చూరగొంటూ రాష్ట్ర భవిష్యత్తుకు నారా లోకేష్ ఎలా ఊపిరి పోస్తున్నారో ఫార్చ్యూన్ ఇండియా జర్నలిస్టులు అశుతోష్‌కుమార్, వి.కేశవ్‌దేవ్ తాజా సంచికలో సాక్షాత్కరించారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్య శాఖల మంత్రిగా, తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, ప్రస్తుత ప్రభుత్వానికి ప్రధాన డీల్‌మేకర్, ఎగ్జిక్యూటర్‌గా లోకేష్ పని చేస్తున్నారు. ఈ నైపుణ్యాలన్నీ "ఏపీ సీఈవో సీఎం"గా పేరొందిన తన తండ్రి చంద్రబాబు నాయుడు నుంచి ఆయన నేర్చుకున్నారని వారు చెప్పుకొచ్చారు. తాతగారి వారసత్వం, నాయుడు గారి టెక్నాలజీ ఆధారిత పాలన నమూనా అనే రెండు వారసత్వాలే లోకేష్ రాజకీయ అరంగేట్రానికి పునాది అని ఫార్చ్యూన్ ఇండియా తాజా సంచికలో "ఆంధ్రా రైజింగ్ స్టార్" పేరిట ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. ఆ కథనం పూర్తి వివరాలు 'చైతన్యరథం ' పాఠకుల కోసం...**

విజయవాడ నుంచి ఆంధ్రప్రదేశ్ అద్భుతమైన కొత్త గ్రీన్‌ఫీల్డ్ రాజధాని నగరం అమరావతి వైపు వెళ్లే రహదారికి ఇరువైపులా పచ్చని పచ్చిక మైదానాల అందమైన విస్తరణలు కనిపిస్తాయి. కృష్ణానది ఒడ్డున ఉన్న ఉండవల్లిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నివాసం కూడా అంతే స్వచ్ఛంగా ఉంది. నది ప్రశాంతంగా ప్రవహిస్తుండగా, ఆయన నివాసంలోని సందర్శకుల హాల్ మాత్రం జనంతో కిక్కిరిసి ఉంది. సాంప్రదాయ రాజకీయ కార్యాలయాల మాదిరిగా కాకుండా ఎగ్జిక్యూటివ్‌లు (ఉన్నతాధికారులు) తమ టాబ్‌లలో ప్రెజెంటేషన్లు చూసుకుంటూ, కీలక చర్చల కోసం బృందాలతో సమావేశమవున్నారు. అప్పుడప్పుడు వారు సందర్శకులతో మర్యాదపూర్వకంగా మాట్లాడుతున్నారు. అక్కడి వాతావరణం గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ లాబీలాగా సందడిగా ఉంది. టెక్నాలజీ కంపెనీలు, స్టీల్ తయారీదారులు, రెన్యువబుల్ ఎనర్జీ సంస్థలు, డేటా సెంటర్ డెవలపర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థల నుంచి వచ్చిన ప్రతినిధులందరూ "స్వర్ణాంధ్ర"లో భాగం కావాలనుకుంటున్నారు. నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం 2047 నాటికి రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల (209 లక్షల కోట్లకు పైగా) ఆర్థిక వ్యవస్థగా, తలసరి ఆదాయం $42,000 కంటే ఎక్కువగా, ఎగుమతులు $450 బిలియన్లకు పైగా ఉండేలా మార్చాలనే వ్యూహాత్మక లక్ష్యమే స్వర్ణాంధ్ర.

## వేగంగా నిర్ణయాలు... మరింత వేగంగా అమలు

ఫార్చ్యూన్ ఇండియా టీమ్‌ను కలవడానికి ప్రత్యేక గెస్ట్ రూమ్‌లోకి వచ్చిన నారా లోకేష్ "ఆలస్యం కావడం నాకు ఇష్టం ఉండదు" అని అన్నారు. షెడ్యూల్ చేసిన సమయం కంటే 30 నిమిషాలు ఆలస్యమైనందుకు ఆయన సహేతుకమైన వివరణ ఇచ్చారు. స్పష్టమైన తెల్లని చొక్కా, ముదురు నేవీ బ్లూ ప్యాంటు ధరించిన లోకేష్ ఇప్పుడు అందరి దృష్టిలో ఉన్న వ్యక్తి. ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్య శాఖ మంత్రిగా, తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, ప్రస్తుత ప్రభుత్వానికి ప్రధాన డీల్‌మేకర్, ఎగ్జిక్యూటర్‌గా లోకేష్ పనిచేస్తున్నారు. ఈ నైపుణ్యాలన్నీ "ఏపీ సీఈవో సీఎం"గా పేరొందిన తన తండ్రి చంద్రబాబునాయుడు నుండి ఆయ నేర్చుకున్నారు. నాయుడు గారి ఏకైక కుమారుడు, రాజకీయ వారసుడైన లోకేష్, రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు ఇచ్చే "వేగంగా నిర్ణయాలు, మరింత వేగంగా అమలు" అనే హామీకి ప్రతిరూపంగా ఉన్నారు. ఇందులో ఆశ్చర్యం ఏమీ లేదు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల్లోనే రాష్ట్ర ప్రభుత్వం 254 ప్రాజెక్టుల ద్వారా రూ.11.48 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. ఇండియాలోని అతి పెద్ద కంపెనీలు మాత్రమే కాదు, సిలికాన్ వ్యాలీ నుంచి వచ్చిన కంపెనీలు కూడా రాష్ట్రంతో పోటీపడి వస్తున్నాయి.

## ఎంవోయూలు కాదు... ప్రాజెక్టుల గ్రౌండింగ్ లక్ష్యం

గూగుల్ $15 బిలియన్లతో అమెరికా వెలుపల తన అతిపెద్ద ఏఐ హబ్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తోంది. ఆర్సెలర్‌మిట్టల్/ నిప్పాన్ స్టీల్ అనకాపల్లి జిల్లా రాజయ్యపేటలో రూ.70వేల కోట్ల యూనిట్ ఏర్పాటు చేయాలని చూస్తోంది. దక్షిణ కొరియా దిగ్గజం LG ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీలో రూ.7,000 కోట్లతో మూడవ తయారీ ప్లాంట్ నిర్మిస్తోంది. మార్కెట్ క్యాప్ పరంగా దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్‌రంగ కంపెనీ అయిన రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా విశాఖపట్నంలో రూ.1.08 లక్షల కోట్లతో గిగా-స్కేల్ AI డేటా సెంటర్ నిర్మిస్తోంది. అదనంగా రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కార్యక్రమాల కోసం రూ.65వేల కోట్ల కట్టుబడి కూడా ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు ప్రకారం మరో 420 ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయి. పోర్టులు, విమానాశ్రయాలు సహా మౌలిక సదుపాయాలలో భారీ పెట్టుబడులు ప్రణాళిక చేయబడ్డాయి. అమరావతి రూ.85వేల కోట్లతో సింహభాగాన్ని దక్కించుకుంది. ఇందులో ఐకానిక్ భవనాలు, క్వాంటం వ్యాలీ కూడా ఉన్నాయి. ఇవి నిజంగా భారీ విజయాలే. కానీ లోకేష్‌కు ఇది కేవలం ప్రారంభం మాత్రమే. "నేను MoUలు సంతకం చేసే పనిలో లేను. ప్రాజెక్టులు భూమిపైకి రావాలి. అదే భారతదేశం కోరుకుంటోంది" అని 43 ఏళ్ల లోకేష్ అన్నారు.

## పల్లి పల్లి మినిస్టర్ నారా లోకేష్

పెట్టుబడులను ఆకర్షించడంలో చురుకైన విధానం, వేగవంతమైన అనుమతులు ఇవ్వడం వల్ల నారా లోకేష్‌కు ఒక కొరియన్ స్నేహితుడు "పల్లి పల్లి" మంత్రి అనే బిరుదు ఇచ్చారు. కొరియన్ భాషలో "పల్లి పల్లి" అంటే "త్వరగా త్వరగా" అని అర్థం. లోకేష్ ఈ పేరును పాజిటివ్‌గా స్వీకరించారు. నిజమైన "పల్లి పల్లి" స్ఫూర్తితో, సంక్లిష్టతలు ఉన్నప్పటికీ, భారీ ప్రాజెక్టులు రికార్డు సమయంలో గ్రౌండ్ అయ్యేలా చూస్తున్నారు. ఉదాహరణకు గూగుల్‌ను తీసుకోండి. డిసెంబర్ 2024లో వీశీఖ సంతకం చేసిన 18 నెలల్లోపే... ఈ ఏప్రిల్‌లో భూమి పూజ జరిగింది. LG విషయంలోనూ అదే జరిగింది. చర్చలు జూన్ 2024లో మొదలయ్యాయి, శంకుస్థాపన గత సంవత్సరం మే నెలలో జరిగింది. ఇలాంటి విజయాల జాబితా చాలా పొడవుగా, ఆకట్టుకునేలా ఉంది.

## అభివృద్ధి కోసం కారిడార్/క్లస్టర్ విధానం

విశాఖపట్నం ఎకనామిక్ కారిడార్: గ్రీన్ హైడ్రోజన్, పెట్రో కెమికల్స్, ఇనుము, ఉక్కు; ఐటీ, షిప్‌బిల్డింగ్.
అమరావతి ఎకనామిక్ కారిడార్: ఫైనాన్స్; క్వాంటం, డీప్‌టెక్, పరిశోధన, అభివృద్ధి.
తిరుపతి ఎకనామిక్ కారిడార్: అంతరిక్షం; ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, రక్షణ, పర్యాటకం.
థీమాటిక్ క్లస్టర్లు: క్వాంటం వ్యాలీ, స్పేస్ సిటీ, ఏరోస్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, ఫార్మా సిటీ.

నాయుడు గారు సీఎంగా ఉన్న మొదటి పదవీకాలం అంతా ఐటీ, ఐటీఈఎస్ గురించి ఉంటే, ఈసారి అది క్వాంటం కంప్యూటింగ్ వైపు మళ్లింది. ఈ ఏడాది ప్రారంభంలోనే భారతదేశపు స్వదేశీ క్వాంటం కంప్యూటింగ్ టెస్ట్‌బెడ్‌లను ఆంధ్రప్రదేశ్ ప్రారంభించింది. ఒకటి అమరావతిలోని ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో, మరొకటి గన్నవరంలోని మేధా టవర్స్‌లో వర్చువల్‌గా శ్రీకారం చుట్టారు. ఇవన్నీ అమరావతి క్వాంటం వ్యాలీ కార్యక్రమంలో భాగంగానే చేపట్టారు. ఈ పర్యావరణ వ్యవస్థ ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో అధునాతన కంప్యూటింగ్ పరిశోధనకు ప్రముఖ గమ్యస్థానాల్లో ఒకటిగా నిలబెడుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

## స్టాన్‌ఫోర్డ్‌లో చదివిన ఏకైక భారతీయ నేత

లోకేష్ దృష్టిలో స్వర్ణాంధ్ర@2047 అనేది ఒక దార్శనిక పత్రం. "నాయుడు గారు తరచూ మాకు చెబుతారు-చైనా లేదా ఇతర దేశాల గురించి కథలు విని భారతీయులు విసిగిపోయారని. అదే తరహాలో భారతీయులు గర్వపడేలా ఏదైనా ఇక్కడ చేయాలని (అమరావతిలో) ఆయన కోరుకుంటారు. ఏపీలో ఇలాంటి ఐకానిక్ భవనాలు అవసరమా అని కొందరు విమర్శించవచ్చు. కానీ ప్రపంచ స్థాయి నగరాన్ని కోరుకోవడంలో తప్పేముంది?" అన్నారు నారా లోకేష్. ఈ మాటలు విన్నాక తన తండ్రి దార్శనికతను అమలు చేయడానికి లోకేష్ కంటే మంచి వ్యక్తి ఎవరూ లేరని అన్పించింది. ఈ కాంబినేషన్‌ను బలంగా మార్చేది ఏమిటంటే- లోకేష్ కార్నెగీ మెల్లన్ యూనివర్సిటీ నుంచి అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ, స్టాన్‌ఫోర్డ్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి ఎంబీఏ చేసిన దేశంలోని ఏకైక రాజకీయ వారసుడు. అంతే కాకుండా, ఆయన రాజకీయాలను చాలా సంక్లిష్టమైన మార్గంలో సుదీర్ఘంగా నేర్చుకున్నారు.

## క్షేత్ర స్థాయి సమస్యలపై అవగాహనతో ఉన్నాం

ఆయన తండ్రి గత 20 ఏళ్లలో 15 ఏళ్లు అధికారానికి దూరంగా ఉన్నారు. 2004 నుండి 2014 వరకు 10 ఏళ్లు, 2019 నుంచి 2024 వరకు మరో 5 ఏళ్లు. ప్రస్తుత ప్రభుత్వ కాలాన్ని మునుపటి కాలం నుండి వేరు చేసేది ఏమిటని అడిగినప్పుడు ఆయన తరచూ చెప్పే ఒకే ఒక్క పాఠం సమర్థవంతమైన పరిపాలన సగం పని మాత్రమే, మిగతా సగం ప్రజలకు దగ్గరగా ఉండి సమస్య వచ్చే ముందే దాన్ని పసిగట్టడం. "చారిత్రకంగా చూస్తే, ప్రజల మనోభీష్టాన్ని తేలికగా తీసుకున్నప్పుడు టీడీపీ ఓటమి పాలైంది. మేము పని చేస్తూనే ఉంటాం, కానీ మేము చేసిన పనిని ప్రజలకు తెలియజేయడానికి తగినంత సమయం వెచ్చించం. ఈసారి క్షేత్రస్థాయిలో ఏం జరుగుతోందో దానిపై మేము చాలా అవగాహనతో ఉన్నాం" అని లోకేష్ అన్నారు.

## క్రమశిక్షణే ముందుకు నడిపిస్తోంది

రాజకీయాల్లోకి అడుగుపెట్టక ముందు నుండే క్రమశిక్షణ లోకేష్‌ను తీర్చిదిద్దింది. దేశంలోనే అత్యంత ప్రభావవంతమైన రాజకీయ కుటుంబాలలో ఒకదానిలో పెరిగినా, లభించిన అవకాశాలు ఆయనకు ఎప్పుడూ అధికారం లేదా అర్హతగా మారలేదు. లోకేష్ జననం ఆయన కుటుంబ పొలిటికల్ స్టోరీతో ముడిపడి ఉంది. 1983 జనవరిలో ఆయన జన్మించారు. అదే నెలలో ఆయన తాత, తెలుగు సినీ దిగ్గజం, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. సంవత్సరాలు గడిచే కొద్దీ చంద్రబాబునాయుడు పార్టీలో, ఎన్‌టీఆర్ నీడను దాటి తనదైన ప్రత్యేక వారసత్వాన్ని నెలకొల్పారు. ఆయన తాతగారి వారసత్వం, నాయుడు గారి టెక్నాలజీ ఆధారిత పాలనా నమూనా అనే ఈ రెండు వారసత్వాలే ఆయన రాజకీయ అరంగేట్రానికి పునాది. "ఎన్టీఆర్‌కు ప్రత్యేకమైన వ్యక్తిత్వం, తనదైన స్వభావం ఉంది. అలాగే ప్రస్తుత మా అధినేత చంద్రబాబునాయుడికి కూడా ప్రత్యేకమైన వ్యక్తిత్వం, శైలి ఉంది. నా విధానం ఆ ఇద్దరి మేలు కలయిక" అని లోకేష్ గర్వంగా చెబుతారు. కానీ అలాంటి శక్తివంతమైన వ్యక్తుల మధ్య పెరగడం మామూలు విషయం కాదు. క్రమశిక్షణలో రాజీ లేదు, ఎటువంటి మినహాయింపు లేకుండా పాటించేవారు. "ఎన్‌టీఆర్ గారు క్రమశిక్షణ విషయంలో చాలా కఠినంగా ఉండేవారు" అని లోకేష్ గుర్తు చేసుకున్నారు. "నా తల్లి భువనేశ్వరి ఆయన నుంచే క్రమశిక్షణ నేర్చుకున్నారు. మేము ఎక్కడా మా పలుకుబడిని చూపించడానికి అనుమతి లేదు.

## విదేశాల్లో చదవాలన్నది అమ్మ ఆలోచన

2000 సంవత్సరంలో ఒక మాజీ రాష్ట్ర మంత్రి ల్యాండ్‌మైన్ పేలుడులో హత్యకు గురయ్యేటంత తీవ్రమైన నక్సలైట్ల ఉనికి ఉన్న సమయంలో, లోకేష్ తల్లే అందరికంటే ఎక్కువగా ఆయన్ను విదేశాల్లో చదువుకోవాలని ప్రోత్సహించారు. అక్కడ భద్రతతో పాటు ప్రపంచాన్ని విస్తృతంగా చూసే అవకాశం దొరుకుతుందని ఆమె భావించారు. భారతదేశంలోని పరీక్షలకు ప్రాధాన్యత ఇచ్చే విద్యా విధానం కంటే అమెరికా విద్యా విధానం తనకు విద్యాపరంగా బాగా నచ్చిందని లోకేష్ నిర్మొహమాటంగా చెబుతారు. కార్నెగీ మెలన్‌లో బట్టీ కంటే విమర్శనాత్మక, విశ్లేషణాత్మక ఆలోచనకు ప్రాధాన్యత ఉంటుంది. "నేను కష్టపడి బట్టీ పట్టే విద్యార్థిని కాదు. నేను ఎక్కువగా విమర్శనాత్మకంగా, విశ్లేషణాత్మకంగా ఆలోచించే వ్యక్తిని" అని ఆయన అంటారు. కానీ ఆయన్ను తీర్చిదిద్దడంలో పాఠ్యాంశాలతో పాటు చుట్టూ ఉన్న సంస్కృతి కూడా ముఖ్య పాత్ర పోషించింది. ఆయన ప్రతి వేసవి, శీతాకాలపు సెలవుల్లో ఇంటికి వెళ్లకుండా ఆకలితో అలమటించే సహ విద్యార్థులతో కలిసి పని చేశారు.

'ఆంధ్రా రైజింగ్ స్టార్' నారా లోకేష్-2... రేపటి సంచికలో



# భారత్‌లో కనీవినీ ఎరుగని వరల్డ్ క్లాస్ సిటీగా అమరావతి

## ఫార్చ్యూన్ ఇండియా ఇంటర్వ్యూలో "ఆంధ్రా రైజింగ్ స్టార్" నారా లోకేష్

**"రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది, 2047 నాటికి 'స్వర్ణాంధ్రప్రదేశ్' సాధించడమే తమ ధ్యేయమని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. అమరావతి నిర్మాణం నుంచి ప్రభుత్వ పాలనలో టెక్నాలజీ వినియోగం వరకు అనేక అంశాలపై ఫార్చ్యూన్ ఇండియా ప్రతినిధులు వి.కేశవ్‌దేవ్, ఆశుతోష్ కుమార్‌లకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తమ మనోగతాన్ని సాక్షాత్కరించారు. ఆ ఇంటర్వ్యూ పూర్తి వివరాలు "చైతన్యరథం" పాఠకుల కోసం..."**

**రాజకీయ కుటుంబంలో పెరగడం మీ ప్రయాణాన్ని ఎలా ప్రభావితం చేసింది?**

సాధారణ రాజకీయ కుటుంబాలకు భిన్నమైన వాతావరణంలో నేను పెరిగాను. మా తండ్రి చంద్రబాబునాయుడుకు రాజకీయాల్లో ఉన్న ప్రత్యేకత, తర్వాత విదేశాల్లోని ప్రఖ్యాత విద్యా సంస్థల్లో నేను అభ్యసించిన విద్య... ఇవన్నీ నా రాజకీయ ప్రయాణాన్ని ప్రభావితం చేశాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తాతయ్య ఎన్టీ రామారావు ప్రమాణస్వీకారం చేసిన కొద్దికాలానికే నేను జన్మించాను. అందువల్ల చిన్నప్పటి నుంచే మొత్తం వ్యవస్థను చూస్తూ పెరిగాను. ఎన్టీఆర్‌ది ప్రత్యేకమైన వ్యక్తిత్వం, తనదైన స్వభావం ఉంది. అలాగే ప్రస్తుత మా అధినేత చంద్రబాబునాయుడికి కూడా ప్రత్యేకమైన వ్యక్తిత్వం, శైలి ఉంది. దీనివల్ల నాకు పని విధానాన్ని, అవకాశాలను అర్థం చేసుకునే ఆస్కారం ఏర్పడింది.

**కార్నెగీ మెలన్ విశ్వవిద్యాలయం మిమ్మల్ని ఒక వ్యక్తిగా ఎలా తీర్చిదిద్దింది?**

భారతీయ విద్యా వ్యవస్థలో సాధారణంగా పరీక్షలకు ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది. కానీ అక్కడ విమర్శనాత్మక ఆలోచన (Critical Thinking)పై ఎక్కువగా దృష్టి పెట్టేవారు. నేను అంతగా కష్టపడి చదివే విద్యార్థిని కాదు. అందుకే ఆ విధానం నాకు బాగా సరిపోయింది. కార్నెగీ మెలన్ అనేది అత్యుత్తమ ప్రతిభావంతులైన విద్యార్థులతో కూడిన విశ్వవిద్యాలయం. అక్కడి వాతావరణం నాకు




ఎంతో స్ఫూర్తినిచ్చింది. ప్రతి వేసవి, శీతాకాల సెలవుల్లో కూడా నేను పని చేయడానికి ప్రయత్నించేవాడిని. చాలా అరుదుగా మాత్రమే ఇంటికి వచ్చేవాడిని. అక్కడ చదువు పూర్తయ్యాక జర్మనీలో డైమ్లర్ క్రైస్లర్, GE సంస్థల్లో పనిచేశాను. ఆ తరువాత సింగపూర్ ప్రధానమంత్రి కార్యాలయంలో PS21 అనే కార్యక్రమంలో పనిచేశాను. ఇది 21వ శతాబ్దానికి అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగుల్లో ఆవిష్కరణలు, అత్యుత్తమ పనితీరును పెంచే వినూత్న కార్యక్రమం. దీంతో నాకు విస్తృతంగా పనిచేసే, ప్రయాణించే అవకాశం లభించింది. తరువాత ప్రపంచ బ్యాంకులో పని చేశాను. అది కేవలం ఆర్థిక సంస్థ కంటే జ్ఞాన ఆధారిత సంస్థగా నాకు ఎక్కువగా అనిపించేది. అనంతరం స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ, కెలాగ్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో చదవాలని అనుకున్నాను. చివరకు నా MBA కోసం కెలాగ్‌ను ఎంచుకున్నాను.

**మీ తండ్రి అనుసరించిన టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి విధానాన్ని మీరు చూశారు. అదే విధానాన్ని మీరు కొనసాగిస్తున్నారా? లేక కొత్త ఆలోచనా విధానాన్ని ఉపయోగిస్తున్నారా?**

మొదటగా... ఇది 'నాయుడి 4.0' అని చెప్పవచ్చు. ఆయన అధికారంలోకి రావడం ఇది నాలుగోసారి. ఆయన గతంలో అనుసరించిన విధానాల నుంచి మేము చాలా విషయాలు నేర్చుకున్నాం. అయితే వాటిని ఒకే నగరంలో మాత్రమే అమలు చేయడం లేదు. మేము అనేక ప్రాంతాల్లో బహుళ క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నాం. ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్, క్వాంటమ్, స్పేస్‌టెక్, డీప్‌టెక్ వంటి రంగాల్లో క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నాం. ప్రస్తుతం ఇలాంటి 22 క్లస్టర్లు ఉన్నాయి. రెండవది... కాలం చాలా మారిపోయింది. 30ఏళ్ల క్రితం హైదరాబాద్‌కు సరిపోయే మోడల్‌ను ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఒక దశాబ్దంలో అమలు చేయవచ్చు. నిరంతర ప్రభుత్వ పాలనతో అభివృద్ధి ప్రక్రియ వేగంగా సాగుతోంది. డెవలప్‌మెంట్ సైకిల్స్ కూడా చిన్నవవుతున్నాయి. ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచవ్యాప్తంగా మార్పులు వేగంగా జరుగుతున్నాయి. ఇంతకుముందు మనం ఊహించలేని అవకాశాలు ఇప్పుడు మనముందున్నాయి. అందుకే గతంలో అనుసరించిన విధానాన్ని కేవలం కాపీ చేయడం కాకుండా, కొత్త బృందంతో, కొత్త శక్తితో దాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లాలని మేము భావిస్తున్నాం.

**అమరావతి ఒక భారీ అభివృద్ధి ప్రాజెక్టు. దీని వెనుక ఉన్న ఆలోచన ఏమిటి?**

చంద్రబాబునాయుడు నగరాల నిర్మాణానికి ప్రసిద్ధి చెందారు. సైబరాబాద్‌ను ఆయన నిర్మించారని అందరికీ తెలుసు. అయితే ఆయన దృష్టిలో సైబరాబాద్ ఒక బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్టు. ఇప్పుడు ఆయన లక్ష్యం విజయవాడ-గుంటూరు మధ్య ఒక గ్రీన్‌ఫీల్డ్ నగరాన్ని నిర్మించడం. విజయవాడ, గుంటూరు మధ్యలో అత్యంత చక్కని ప్రణాళికతో రూపొందించబడిన, ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో కూడిన నగరాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మా విజన్ చాలా స్పష్టంగా ఉంది. అదే భారత్ ఇంతవరకు చూడని ప్రపంచ స్థాయి నగరాన్ని నిర్మించడం. ఇందులో భాగంగానే అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ఎకోసిస్టమ్స్, హోటళ్లు, ఆసుపత్రులు వంటి ప్రపంచ స్థాయి సదుపాయాలను కూడా అభివృద్ధి చేస్తున్నాం. అమరావతి కేవలం ఒక రాజధాని నగరం మాత్రమే కాదు.




భవిష్యత్ తరాలకు ప్రపంచ స్థాయి ప్రమాణాలను చూపించే నగరంగా ఉండాలన్నదే మా లక్ష్యం.

**గత రెండేళ్లలో మీరు సాధించిన అతిపెద్ద విజయంగా దేనిని పరిగణిస్తారు?**

గత ఏడాదిలో సుమారు 1.06 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు మారారు. దీనినే నేను మొదటిగా చెబుతాను.

**అది ఎలా సాధ్యమైంది?**

నేను విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించే సమయానికి మా ప్రాథమిక పాఠశాలల్లో కేవలం 3 శాతం పాఠశాలల్లో మాత్రమే ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేవారు. మొదటి తరగతి నుంచి నాలుగో తరగతి వరకు ఒకే ఒక్క ఉపాధ్యాయుడు 25-30 మంది పిల్లలకు బోధించాల్సి వచ్చేది. అలాంటి పరిస్థితుల్లో వారు ఎలా చదువు చెప్పగలరు? నిర్మాణాత్మక సంస్కరణల ద్వారా వన్ క్లాస్-వన్ టీచర్ సంఖ్యను 33 శాతానికి పెంచాము. ఉపాధ్యాయుల నియామక ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, సమాంతరంగా ఒక డ్యాష్‌బోర్డ్‌ను కూడా అభివృద్ధి చేశాం.

**ఇది ఎలా పనిచేస్తుంది?**

డ్యాష్‌బోర్డ్‌లో సుమారు 27 కీలక పనితీరు సూచికలు (KPIs) ఉన్నాయి. నేను పరిశీలించే KPIsనే మా ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలలకు సంబంధించిన వివరాలు అందులో చూడగలరు. అలాగే మండల స్థాయిలో విద్యా శాఖ అధికారులు, మొత్తం వ్యవస్థకు సంబంధించిన అంశాలను కమిషనర్ స్థాయిలో పరిశీలించగలరు. అన్నింటికంటే పైస్థాయిలో నాకు మొత్తం వ్యవస్థకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉంటుంది. ఈ డ్యాష్‌బోర్డ్‌ను మేమే అంతర్గతంగా అభివృద్ధి చేశాము. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో LEAP (Learning Excellence in Andhra Pradesh) పేరుతో ఒక యాప్‌ను కూడా రూపొందించాము. ఇది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ఎంతగానో ఉపయోగపడుతోంది. ఇందులో ప్రతీదీ అనుసంధానించబడి ఉంటుంది. డేటా విశ్లేషణ ద్వారా ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనాల నాణ్యత వంటి అంశాలపై కూడా నాకు ఎప్పటికప్పుడు సమాచారం అందుతుంది. మేం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి సంవత్సరం ఉత్తీర్ణత శాతాన్ని 7.5 శాతం చొప్పున మెరుగుపరిచాము. ఈ ఏడాది అది మరింత మెరుగ్గా ఉంటుందని నేను భావిస్తున్నాను.

చైతన్యరథం

# ఎఫ్‌సీవీ పొగాకు రైతుకు నష్టం రానివ్వం

- నిర్ణయించిన ధరలకు నేటినుంచే కొనగోలు
- నిబంధనలు పాటించని కంపెనీలపై కఠిన చర్యలు
- ప్రతి పొగాకు రైతుకు రూ.50 వేల వడ్డీలేని రుణం
- ఆఫ్‌స్టైల్, లోగ్రేడ్ పొగాకుకు ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సాయం
- వచ్చే సీజన్‌లో 80 మిలియన్ కేజీలకు మించి సాగుకు అనుమతి లేదు
- పొగాకు రైతుల శ్రేయస్సుపై సీఎం ప్రత్యేక దృష్టి
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి




గుంటూరు (చైతన్య రథం): ఎఫ్‌సీవీ పొగాకు రైతులను ప్రస్తుత సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. గుంటూరులోని పొగాకు బోర్డు కార్యాలయంలో ఎఫ్‌సీవీ పొగాకు కొనుగోళ్లు, ధరలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, పొగాకు పండించే ప్రాంతాల శాసనసభ్యులు, పొగాకు బోర్డు చైర్మన్, ఈడీ, కొనుగోలు సంస్థల ప్రతినిధులు, వివిధ ప్రాంతాల రైతులతో సుమారు రెండు గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. రైతుల సమస్యలు, కంపెనీల కొనుగోలు తీరు, ధరల అమలుపై సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగినట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఈ ఏడాది ఎఫ్‌సీవీ పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. పొగాకు బోర్డు 140 మిలియన్ కేజీల ఉత్పత్తికి అనుమతి ఇవ్వగా, గత సీజన్ చివరిలో మంచి ధరలు రావడంతో రైతులు ఆశతో సాగును పెంచారని, ఫలితంగా సుమారు 240 మిలియన్ కేజీల వరకు పొగాకు ఉత్పత్తి జరిగిందన్నారు. దీనికితోడు అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, సిగరెట్లకు సంబంధించిన పరిణామాలు తదితర కారణాలతో ధరలు తగ్గాయని పేర్కొన్నారు. పొగాకు బోర్డు ఏర్పడిన తర్వాత రైతుల సమస్యలపై ఈ స్థాయిలో ప్రత్యేక దృష్టి పెట్టిన ముఖ్యమంత్రి మరొకరు లేరని మంత్రి అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికే ఆరుసార్లు గంటల తరబడి సమావేశాలు నిర్వహించి, ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎఫ్‌సీవీ పొగాకు రైతులను ఈ సంక్షోభం నుంచి బయటపడేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. కేంద్ర వాణిజ్య శాఖతో పాటు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తోను పలుమార్లు చర్చించి సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకొచ్చేందుకు ప్రయత్నించామని చెప్పారు.

రైతులకు అదనపు ఆర్థిక సహాయం అందించే అంశంపై తొలుత కేంద్రంతో చర్చలు జరిపామని, అయితే ఇతర పొగాకు పండించే రాష్ట్రాల నుంచి కూడా ఇలాంటి డిమాండ్లు వచ్చే అవకాశం ఉందన్న కారణంతో ఆ ప్రతిపాదన ముందుకు సాగలేదన్నారు. దీంతో అధికారులు, రైతులు, పొగాకు బోర్డు ప్రతినిధులతో మరోసారి చర్చించి ఈ ఏడాది రైతులకు నష్టం జరగకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టామని వివరించారు. పొగాకును నాలుగు గ్రేడ్లుగా విభజించి ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే తక్కువకు కొనుగోలు చేయవద్దని కంపెనీలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. బ్రైట్ గ్రేడ్‌కు కిలో రూ.230కు తగ్గకుండా, మీడియం గ్రేడ్‌కు రూ.190కు తగ్గకుండా, ఆఫ్‌స్టైల్‌కు రూ.130కు తగ్గకుండా, లో గ్రేడ్‌కు రూ.110కు తగ్గకుండా కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ నెల 5వ తేదీన ముఖ్యమంత్రి ఈ ధరలపై నిర్ణయం తీసుకున్నారని, అనంతరం కేంద్ర సహాయ మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పొగాకు బోర్డు అధికారులు, ట్రేడర్లతో మాట్లాడి నిర్ణయించిన ధరలకు కొనుగోలు చేయాలని స్పష్టం చేశారని తెలిపారు.

అయితే కొన్ని కంపెనీలు క్షేత్రస్థాయిలో నిర్ణయించిన ధరలను పాటించడం లేదన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. అందుకే ఈరోజు ప్రత్యేక సమావేశం నిర్వహించి కంపెనీలకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశామని చెప్పారు. "రేపటి నుంచి నాలుగు గ్రేడ్లకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అనుగుణంగానే ప్లాట్‌ఫారమ్‌లపై కొనుగోళ్లు జరగాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే తీవ్ర చర్యలు తప్పవు" అని మంత్రి హెచ్చరించారు. కంపెనీల ప్రతినిధులు తమ యాజమాన్యాలతో మాట్లాడి రేపటి నుంచి నిర్ణయించిన ధరలకు కట్టుబడి కొనుగోళ్లు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. పొగాకు బోర్డు రైతులు చెల్లించిన నిధులతోనే నడుస్తున్న నేపథ్యంలో రైతులకు తిరిగి అండగా నిలవాల్సిన బాధ్యత బోర్డుపై ఉందని కేంద్రానికి స్పష్టం చేశామని మంత్రి తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించి ప్రతి రైతుకు రూ.50 వేల చొప్పున రెండు సంవత్సరాలపాటు వడ్డీలేని రుణం అందించేందుకు అంగీకరించారని చెప్పారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ, పొగాకు బోర్డు సమన్వయంతో తక్షణమే కార్యాచరణ చేపట్టి బోర్డు అనుమతితో పొగాకు సాగు చేసిన రైతులతో పాటు అనుమతి లేకుండా సాగు చేసిన రైతులు, కౌలు రైతులు సహా అర్హులైన ప్రతి పొగాకు రైతుకు రూ.50 వేల చొప్పున రెండు సంవత్సరాల వడ్డీలేని రుణం అందించేలా చర్యలు చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు.

దీనితోపాటు ఆఫ్‌స్టైల్, లో గ్రేడ్ పొగాకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అండగా నిలవాలని నిర్ణయించిందన్నారు. 94 మిలియన్ కేజీల ఆఫ్‌స్టైల్, లో గ్రేడ్ పొగాకుకు క్వింటాల్‌కు రూ.1,000 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం సహాయం అందించాలని నిర్ణయించిందని, అంటే కిలోకు రూ.10 మేర అదనపు సాయం అందుతుందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు పాలనలోనే పొగాకు రైతులకు నిజమైన మేలు జరుగుతోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పొగాకు విక్రయం జరిగిన అనంతరం రైతుల వివరాలను గుర్తించి, సంబంధిత రైతుకు రావాల్సిన మొత్తాన్ని డైరెక్ట్ బెనిఫిట్ విధానంలో నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి పరిస్థితి రాకుండా ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వచ్చే సీజన్‌లో ఎట్టి పరిస్థితుల్లోనూ 80 మిలియన్ కేజీలకు మించి ఒక్క కేజీ పొగాకు కూడా అదనంగా సాగు కాకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విత్తనాల సరఫరా దశ నుంచే నియంత్రణ తీసుకొచ్చి, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా సాగును పరిమితం చేయడం ద్వారా రైతులకు స్థిరమైన ధర లభించేలా ముందుకెళ్తామని చెప్పారు.

పొగాకు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఇన్ని చర్యలు చేపడుతున్నా కొందరు ప్రతి అంశాన్ని రాజకీయంగా మార్చి విమర్శలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి అవగాహన లేకుండా మాట్లాడితే అర్థం చేసుకోవచ్చని, కానీ నిన్నటి వరకు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్‌కు వాస్తవాలు తెలిసి కూడా రైతుల విషయంలో రాజకీయ విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 2019లో వైసీపీ హయాంలో రాష్ట్రంలో సుమారు 121 మిలియన్ కేజీల ఎఫ్‌సీవీ పొగాకు ఉత్పత్తి కాగా ధరలు తీవ్రంగా పడిపోయి రైతులు ఆందోళనకు దిగిన పరిస్థితులను అప్పటి ప్రభుత్వం ఎదుర్కొందని మంత్రి గుర్తుచేశారు. కేవలం మార్క్‌ఫెడ్ ద్వారా 10.5 మిలియన్ కేజీలు మాత్రమే కొనుగోలు చేసి చేతులు దులుపుకున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో అప్పటి ప్రభుత్వం చూపిన తీరు ఏమిటో, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులను ఆదుకునేందుకు తీసుకుంటున్న చర్యలు ఏమిటో రైతులే గమనిస్తున్నారని అన్నారు. "రైతుకు నష్టం వస్తే చూస్తూ ఊరుకునే ప్రభుత్వం మాది కాదు. మార్కెట్‌లో ఎన్ని ప్రతికూల పరిస్థితులు వచ్చినా రైతుకు సాధ్యమైనంత మేలు చేయాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం. ఎఫ్‌సీవీ పొగాకు రైతులను ఈ ఏడాది సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, పొగాకు బోర్డు సమన్వయంతో అవసరమైన ప్రతి చర్య తీసుకుంటాం" అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# ఆంధ్రప్రదేశ్ పీపీపీ పాలసీ-2026 విడుదల

**స్వర్ణాంధ్ర విజన్‌కు అనుగుణంగా రూపకల్పన**

**రాష్ట్రంలో భారీ పెట్టుబడులే ప్రధాన లక్ష్యం**

**రూ.1,500 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండింగ్**




అమరావతి (చైతన్యరథం): ఏపీ ప్రభుత్వం పీపీపీ(పబ్లిక్ – ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) పాలసీ –2026ను విడుదల చేసింది. స్వర్ణాంధ్ర విజన్–2047కు అనుగుణంగా రాష్ట్రంలో భారీ పెట్టుబడులే ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం పేర్కొంది. రవాణా, లాజిస్టిక్స్, పోర్టులు, విమానాశ్రయాలు, పట్టణ మౌలికవసతులు, వైద్యం, విద్య, పరిశ్రమలు, పునరుత్పాదక ఇంధనం, పర్యాటకం తదితర రంగాల్లో పీపీపీ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు రూ.1.23 లక్షల కోట్ల విలువైన పీపీపీ ప్రాజెక్టుల పైప్‌లైన్ ఉన్నట్లు ప్రభుత్వం తెలిపింది. 2026 –27 ఆర్థిక సంవత్సరానికి రూ.1,500 కోట్ల స్టేట్ వయబిలిటీ గ్యాప్ ఫండింగ్(వీజీఎఫ్)ను ప్రభుత్వం కేటాయించింది. ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడంలో కీలక మూలధన అవసరాలను వీజీఎఫ్ ద్వారా సర్కార్ భర్తీ చేయనుంది. ప్రాజెక్టుల ప్లానింగ్, అప్రైజల్, ప్రొక్యూర్‌మెంట్, అమలు, పర్యవేక్షణకు స్పష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ప్రారంభ దశలో ఆర్థికంగా లాభదాయకంగా లేని, భవిష్యత్తులో ఆదాయాన్ని సమకూర్చే అవకాశం ఉన్న ప్రాజెక్టులకు ప్రాజెక్ట్ వయబిలిటీ బ్రిడ్జి ఫండ్ ద్వారా వడ్డీలేని రుణాన్ని అందించే విధానాన్ని ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రైవేట్ రంగ పెట్టుబడులు, సాంకేతిక నైపుణ్యం, నిర్వహణ సామర్థ్యాలను వినియోగించుకోవడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశమని పేర్కొంది. నాణ్యమైన ప్రజాసేవలను అందించడంతో పాటు పెట్టుబడిదారులకు అనుకూలమైన మౌలికవసతుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న పీపీపీ విధానాలను పరిశీలించడంతో పాటు, సంబంధిత స్టేక్ హోల్డర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పాలసీని రూపొందించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ సంస్థలు, స్వయం ప్రతిపత్తి సంస్థలు పీపీపీ పాలసీ–2026ను అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# కీలక అధికారుల బదిలీలపై నిషేధం పొడిగింపు

అమరావతి(చైతన్యరథం): ఏపీలో కీలక అధికారుల బదిలీలపై నిషేధాన్ని ప్రభుత్వం పొడిగించింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియ నేపథ్యంలో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. కీలక ప్రభుత్వ అధికారుల బదిలీలు, పోస్టింగులపై నిషేధాన్ని అక్టోబర్ 3 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు కీలక అధికారుల బదిలీలకు బ్రేక్ పడనుంది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు జూలై 1, 2026 అర్హత తేదీగా నిర్ణయించారు. ఏపీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం(ఈసీ) సవరించింది. దీని ప్రకారం జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరించనున్నారు. క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ సెప్టెంబర్ 28 వరకు కొనసాగనుంది. అక్టోబర్ 3న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఈసీ సవరించిన షెడ్యూల్ నేపథ్యంలో బదిలీల నిషేధాన్ని ఏపీ ప్రభుత్వం పొడిగించింది. ఈ నిర్ణయం ప్రకారం ఎన్నికల జాబితా సవరణకు సంబంధించిన కీలక అధికారులు అక్టోబర్ 3 వరకు అదే స్థానాల్లో కొనసాగాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ పేరుతో జీవో 1545 జారీ అయింది.

చైతన్యరథం

# అర్హులందరికీ 'నేతన్న సేవలో'

- కొత్త దరఖాస్తులు 13,678 అందాయి..
- వారికీ రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తాం
- 71,536 మందికి ఇప్పటికే ఆర్థిక సాయం
- నేతన్నల ఆర్థిక మేలే కూటమి లక్ష్యం
- చేనేత, జౌళి శాఖా మంత్రి సవిత స్పష్టం



అమరావతి (చైతన్య రథం): అర్హులైన నేతన్నలందరికీ నేతన్నల సేవలో పథకం కింద ఆర్థిక సాయం అందిస్తామని చేనేత, జౌళి మంత్రి ఎస్ సవిత స్పష్టంచేశారు. ఇప్పటి వరకూ వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వాటిలో అర్హులను గుర్తించి, వారంలోగా రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. రాష్ట్ర సచివాయంలోని తన ఛాంబర్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నేతన్నలందరూ గౌరవ ప్రదమైన జీవనం సాగించాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా చేనేత రంగ అభివృద్ధికి కార్యక్రమాలు చేపడుతూనే, నేతన్నలకు వ్యక్తిగత లబ్ది కలిగించేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. 50 ఏళ్లు నిండిన చేనేతలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 50 ఏళ్లు నిండిన 85,678 మంది చేనేతలకు రూ.నాలుగు వేల చొప్పున పెన్షన్లు అందజేస్తున్నామ న్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినవిధంగా చేనేతలకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు. 62,541 మందికి నేతన్నల కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకం కింద 200 యూనిట్లు, 500 యూనిట్లు అందజేస్తున్నామన్నా రు. చేనేత కుటుంబాలకు మరింత ఆర్థిక మేలు కలుగజేయాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబునాయుడు ఇటీవల నేతన్నల సేవలో పథకాన్నికి శ్రీకారం చుట్టారన్నారు. ఇందులో భాగంగా 71,536 మందికి రూ.25 వేల చొప్పున్న ఆర్థిక సాయం అందించామన్నారు. అర్హులు ఇంకా ఉన్నారన్న ఉద్దేశంతో దరఖాస్తులు కూడా స్వీకరించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 13,678మంది నేత న్నల సేవలో పథకానికి దరఖాస్తులు చేసుకున్నారన్నారు. వారిలో అర్హులను గుర్తించి వారంలోగా రూ.25వేల ఆర్థిక సాయాన్ని అందజేస్తామని మంత్రి తెలిపారు.

**ఆర్థిక సాయం అందలేదనే ఫిర్యాదు రాకూడదు..**

అంతకుముందు చేనేత, జౌళి శాఖాధికారులతో మంత్రి సవిత తన ఛాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. చేనేతలకు ఆర్థిక దన్ను కల్పించాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న నేతన్న సేవలో పథకాన్ని అర్హులకు అందజేయాలన్నారు. ఈ పథకం కోసం వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, అర్హులను గుర్తించాలన్నారు. వారందరికీ ప్రభుత్వం అందజేసే పథకం కింద లబ్దిదారులుగా ఎంపిక చేయాలన్నారు. తమకు ఆర్థిక సాయం అందలేదనే ఫిర్యాదులుగానీ, దరఖాస్తులుగానీ మరోసారి రాకూడదన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లక్ష్య సాధనకు అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయాలని స్పష్టంచేశారు. సమీక్షా సమావేశంలో చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఇతర అధికారులు, వర్చువల్‌గా ఆయా జిల్లాలకు చెందిన ఏడీలు పాల్గొన్నారు.

# గొడ్డలి పార్టీ మోసాలు యువత తెలుసుకోవాలి

- ఐదేళ్ల పాలనలో ఒక్క టీచర్ పోస్టూ భర్తీ చేయలేదు
- నేడు డీఎస్సీతో ఉద్యోగాలు ఇస్తే దుష్ప్రచారం చేస్తున్నారు
- లోకేష్‌ను విమర్శించే స్థాయి వైసీపీ నాయకులకు లేదు
- జగన్‌రెడ్డికి కూటమి ప్రభుత్వం భయం పట్టుకుంది
- టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి మహమ్మద్ నూర్



అమరావతి(చైతన్యరథం): గత ఐదేళ్ల కాలంలో నిరుద్యోగులకు మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం ఈరోజు కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ముందుకెళు తుంటే డీఎస్సీలో అవకతవకలు జరిగాయంటూ లోకే ష్‌పై గొడ్డలి పార్టీ నాయకుల దుష్ప్రచారం సిగ్గుచేటని టీడీపీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ నూర్ ధ్వజమెత్తారు. వైసీపీ నాయకులకు రాష్ట్ర ప్రజలు పరీక్షల్లో జీరో మార్కులు వేసినా ఇంకా వారి తీరు మారలేదని దుయ్యబట్టారు. ప్రతిఏటా ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి గత ప్రభుత్వం కేవలం న్యూ ఇయర్ క్యాలెండర్ మాత్రమే రిలీజ్ చేశారు తప్ప ఉద్యోగాలు భర్తీ చేసిన దాఖలాలు లేవన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా జగన్‌రె డ్డి మోసం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో ఉద్యో గాలు భర్తీ చేస్తుంటే అసూయతో ధర్నాలు, దీక్షలు అంటూ దొంగ నాటకాలు ఆడుతూ ప్రజల దృష్టిని మళ్లించాలనుకోవడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. గొడ్డలి పార్టీ చేసిన మోసాలను నిరుద్యోగ యువత అర్థం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రా న్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న చంద్రబాబుపై యువతలో నమ్మకం ఉందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉద్యోగాలు కల్పించకుండా మోసగిస్తే నేడు ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం చూసి జగన్‌రెడ్డికి భయం పట్టుకుంది.. ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ ఇవ్వకుండా యువతను మోసం చేసిన గత ప్రభుత్వం ఇప్పుడు పారదర్శకంగా జరిగిన మెగా డీఎస్సీపై ఫేక్ ప్రచారం నిర్వహించి వీధి నాటకాలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డి ఎప్పుడూ యువత భవిష్యత్తుపై శ్రద్ధ చూపించలేదని, కేవలం రాజకీయ లబ్ధి పొందడమే కోసమే యువతను వాడుకు న్నారని దుయ్యబట్టారు.

# కృష్ణా సాంస్కృతిక, సంప్రదాయ వారసత్వాన్ని కాపాడుకుందాం

*శ్రీవాణి పత్రిక 500వ సంచిక విడుదల కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు*




విజయవాడ (చైతన్య రథం): కృష్ణా జిల్లా సంస్కృతి, సంప్రదాయాలను చాటి చెప్పే శ్రీవాణి మాస పత్రిక 500వ సంచిక విడుదల కార్యక్రమంలో పాల్గొనడం అత్యంత సంతోషంగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన వేడుకలో పాల్గొన్నారు. తెలుగు సంస్కృతిని, కృష్ణా జిల్లా సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే విషయంలో శ్రీవాణి పత్రిక పాత్ర అత్యంత కీలకం. నందిగామ నుండి వచ్చిన కొమరగిరి కృష్ణమోహనరావు.. మచిలీపట్నంలో విద్యా సంస్థలు ఏర్పాటు చేసి పేదలకు విద్య అందించడం హర్షణీయం. ప్రతి ఒక్కరూ చదువుకోవాలి. ప్రతి ఒక్కరూ బాగుపడాలనే లక్ష్యంతో నేటికీ వారి వారసులు చంద్రశేఖర్ చేస్తున్న కృషి అచంచలమైనది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా పి-4 కార్యక్రమానికి పిలుపునివ్వగా మొట్టమొదట స్పందించిన తమ విద్యా సంస్థల నుండి ముందుకొచ్చి పేద విద్యార్థులకు చదువు చెబుతున్నారు. మచిలీపట్నానికి ఒక చరిత్ర ఉంది. కృష్ణ పత్రిక, ఆంధ్రా బ్యాంకులాంటి అనేక ప్రఖ్యాత సంస్థలు మచిలీపట్నంలో ఏర్పాటయ్యాయి. అనేక మంది సాహితీవేత్తలు, మానవతా మూర్తులు కృష్ణా జిల్లా నుండి వచ్చారు. కృష్ణా జిల్లా ప్రాముఖ్యతను, విశిష్టతను భవిష్యత్ తరాలకు చాటి చెప్పేలా మనం పని చేసినపుడే కొమరగిరి కృష్ణమోహన్ లాంటివారి వారసత్వాన్ని నిలబెట్టిన వాళ్లం అవుతామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, ఒడిశా గవర్నర్ కంభంపాటి రామ్మోహన్, బీజేపీ ఏపీ అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తదితర నాయకులు విద్యావేత్తలు, సాహితీవేత్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రియాంక కుటుంబానికి అండగా ఉంటాం

*ప్రభుత్వం తరపున మంత్రి టీజీ భరత్ స్పష్టీకరణ - బాధిత కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం*





గద్వాల (చైతన్య రథం): రాజమండ్రిలో ఇద్దరు వ్యక్తులు నిర్లక్ష్యంగా కారు నడిపి ఢీకొట్టిన ఘటనలో మృతి చెందిన వైద్య విద్యార్థిని ప్రియాంక కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి టీజీ భరత్ పరామర్శించారు. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఎక్లాస్పూర్ గ్రామానికి వెళ్లిన మంత్రి, ప్రియాంక మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ప్రియాంక తండ్రి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.20 లక్షల ఆర్థిక సాయం చెక్కును ప్రియాంక తండ్రికి అందించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ప్రియాంక మృతిపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇందుకు కారణమైన నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుని, వారికి కఠిన శిక్షలు పడేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రియాంక చికిత్స పొందిన సమయంలో ఆసుపత్రిలో అయిన వైద్య ఖర్చులతోపాటు, ఆమె మెడికల్ పీజీ సీటుకు సంబంధించిన ఫీజు ఖర్చులను కూడా రాష్ట్ర ప్రభుత్వం తరపున అందిస్తామని మంత్రి తెలిపారు. ఈ కష్ట సమయంలో ప్రియాంక కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రియాంక కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని, కుటుంబ సభ్యులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని విధాలా తోడుగా ఉంటామని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

# మెడికో ప్రియాంక అంత్యక్రియలకు మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శైలజ





అమరావతి(చైతన్యరథం): మెడికో ప్రియాంక మృతి ఘటనపై ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ విచారం వ్యక్తం చేశారు.

తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం ఏక్లాస్పూర్‌లో ప్రియాంక అంత్యక్రియలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియాంక మృతదేహాన్ని సంద ర్శించి నివాళులర్పించారు. ఆమె కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.

# దేశంలోనే తొలిసారిగా 'తల్లీ బిడ్డ' ఎక్స్‌ప్రెస్

- సీఎం చంద్రబాబు ఆదేశాలతో '102'లు సిద్ధం
- వాహనాల్లో అత్యాధునిక భద్రతా సదుపాయాలు
- ఎయిర్ బ్యాగులు, సీట్ బెల్టులు, ఇతర సౌకర్యాల కల్పన
- తొలిదశలో 300 అధునాతన వాహనాలు సిద్ధం
- త్వరలో అందుబాటులోకి మరో 200 వాహనాలు
- నేడు నరసరావుపేటలో ప్రారంభించనున్న వైద్య మంత్రి




అమరావతి (చైతన్య రథం): తల్లీబిడ్డల సురక్షిత ప్రయాణానికి '102 'తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాల సేవలకు ప్రభుత్వం కొత్త రూపునిస్తోంది. దేశంలోనే తొలిసారిగా తల్లీ బిడ్డల భద్రత, ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అత్యాధునిక వాహనాలను కూటమి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రూపురేఖలు, బ్రాండింగ్‌ను ఖరారు చేశారు. తల్లులు, నవజాత శిశువులు సులభంగా ఎక్కడం, దిగడం, ప్రయాణంలో భద్రత, అవసరమైన సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని వాహనాలను రూపొందిస్తున్నారు. ఆసుపత్రి నుంచి ఇంటికి వెళ్లే సమయంలో తల్లి, శిశువులకు ఎదురయ్యే రవాణా సమస్యను తొలగించడం, ప్రసవానంతర సంరక్షణను మెరుగుపరచడం, అధిక ప్రమాద (హైరిస్క్) గర్భిణులకు అవసరమైన సమయంలో రవాణా అందించడం ద్వారా మాతా, శిశు మరణాలను తగ్గించడమే ఈ సేవల ప్రధాన లక్ష్యం. కొత్త వాహనాల ప్రారంభ కార్యక్రమం ఆగస్టు 11న నరసరావుపేటలో జరగనుంది. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నూతన వాహన సేవలను ప్రారంభించనున్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే కార్యక్రమానికి అనుగుణంగా జిల్లాల్లోనూ కొత్త వాహనాల సేవలు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసావాలకు గర్భిణులకు మాత్రమే సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. ఈ మేరకు రాష్ట్ర మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటన జారీ చేశారు. మాతా శిశు మరణాలను తగ్గించేందుకు ఈ సేవలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

**ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవించిన వారికే..**

రాష్ట్రవ్యాప్తంగా '102 ' (తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు) సేవల్ని ఆధునిక విధానం మరింత విస్తరించేందుకు ప్రభుత్వం మొత్తం 500 వాహనాలను సమకూర్చుతోంది. తొలిదశలో 300 వాహనాలను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. మిగిలిన 200 వాహనాలను త్వరలో అందుబాటులోకి రానున్నాయి. సదరు జిల్లాల్లో ప్రసవాల ఆధారంగా ఈ వాహనాలు కేటాయించారు. ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవించిన తల్లి, నవజాత శిశువును ఆసుపత్రి నుంచి ఇంటికి చేర్చే డ్రాప్‌బ్యాక్ సేవ పూర్తిగా ఉచితం. తల్లితోపాటు ఇద్దరు సహాయకులు కూడా ప్రయాణించవచ్చు. అధిక ప్రమాద గర్భిణులు, తీవ్ర రక్తహీనతతో రక్తమార్పిడి అవసరమైన గర్భిణులకు ప్రత్యేక పికప్, డ్రాప్‌బ్యాక్ సేవలు అందిస్తారు. 2025--26లో '102 ' సేవల ద్వారా 2,05,914 ప్రయాణాలు నిర్వహించారు. ఇందులో 1,65,093 ప్రసవానంతర డ్రాప్‌బ్యాక్ ప్రయాణాలు, 40,821 హైరిస్క్ గర్భిణుల రవాణా సేవలు ఉన్నాయి. వీటి నిర్వహణ బాధ్యతలను కన్సార్టియం ఆఫ్ విద్యవేద ఫౌండేషన్ అండ్ మెసర్స్ శ్రీనివాస టూర్స్ అండ్ ట్రావెల్స్‌కు తాజాగా ప్రభుత్వం అప్పగించింది. ఈ సంస్థనే సొంత వాహనాలను నడుపుతోంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో '102' సేవల కోసం ప్రభుత్వం రూ.37.40 కోట్ల ప్రతిపాదిత బడ్జెట్‌ను కేటాయించింది.

**భద్రతకు అధునాతన ఫీచర్లు**

కొత్త వాహనాలు ఎయిర్ కండిషన్డ్ ఎస్‌యూవీ/ ఎమ్‌యూవీ తరహాలో ఉంటాయి. గర్భిణులు, బాలింతలు సులభంగా ఎక్కేందుకు ప్రత్యేక ఫుట్‌రెస్టులు, లోపల పట్టుకునేందుకు హ్యాండ్‌రెయిల్స్ ఏర్పాటుచేశారు. దురదృష్టవశాత్తు జరిగే రోడ్డు ప్రమాదాల్లో రక్షణగా ఉండేందుకు వాహనాలలో ఆరు ఎయిర్ బ్యాగులున్నాయి. వెనుక సీట్లకు సీట్‌బెల్టులు, రివర్స్ పార్కింగ్ సెన్సార్లు, చైల్డ్ లాక్ స్లైడింగ్ డోర్లు, ఏబీఎస్, ఈబీడీ, ఈఎస్‌పీ, 80 కి.మీ. వేగం దాటితే హెచ్చరించే స్పీడ్ అలర్ట్, అగ్నిమాపక పరికరాలు ఉన్నాయి. వాహనాల్లో ఉష్ణోగ్రత నియంత్రణతో కూడిన ఏసీ ఉంటుంది. నవజాత శిశువుకు అనుకూలమైన ఉష్ణోగ్రత ఉండేలా దీనిని రూపొందించారు.

**అత్యవసరమైతే.. ఎస్ఓఎస్**

గర్భిణి కూర్చున్న సీటువద్దే ఎమర్జెన్సీ ఎస్ఓఎస్ బటన్ ఏర్పాటు చేశారు. నొక్కగానే 102 కాల్‌సెంటర్‌కు సమాచారం చేరుతుంది. వాహనం ఉన్న ప్రదేశాన్ని లైవ్ జీపీఎస్ ద్వారా కంట్రోల్ సెంటర్‌కు పంపే వీలుంది. అవసరమైతే సమీప ఆరోగ్య కేంద్రాలతో సమన్వయం చేసి వైద్య సహాయం అందిస్తారు. వాహనాల్లో ఏఐఎస్-140 ప్రమాణాలకు అనుగుణమైన జీపీఎస్/ వీఎల్‌టీడీ ట్రాకింగ్ వ్యవస్థ ఉంటుంది. జీపీఎస్‌తో పాటు భారత ఉపగ్రహ నావిగేషన్ వ్యవస్థ నావిక్ ద్వారా ద్వంద్వ ఉపగ్రహ కవరేజీ లభిస్తుంది. డ్యూయల్ సిమ్ 4జీ, నెట్‌వర్క్ లేని సమయంలో సమాచారాన్ని నిల్వ చేసే ఆఫ్‌లైన్ డేటా సదుపాయం, బ్యాకప్ బ్యాటరీ ఏర్పాటు చేశారు.

**ప్రయాణంలోనే ఆరోగ్య సూచనలు**

ప్రయాణంలో ఫోన్ ఛార్జ్ చేసుకునేందుకు మొబైల్ ఛార్జింగ్ పోర్టులు, హ్యాండ్ శానిటైజర్, టిష్యూ పేపర్, స్టెయిన్‌లెస్ స్టీల్ డస్ట్‌బిన్, ఫస్ట్‌ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచారు. ప్రత్యేక ఇంటిగ్రేటెడ్ ఆడియో వ్యవస్థ ద్వారా ప్రసవానంతర సంరక్షణ, నవజాత శిశు సంరక్షణ, తల్లిపాలు, శిశువుల పోషణ, టీకాలు, ప్రమాద సంకేతాలు, ఆరోగ్య జాగ్రత్తలపై ప్రభుత్వ సూచనలు వినిపిస్తాయి.

డ్రైవర్ యాప్ మ్యాపింగ్, కాల్‌సెంటర్ అనుసంధానం, ఆర్‌సీహెచ్ ధ్రువీకరణలను ఐటీ వ్యవస్థలోకి తీసుకొచ్చారు. జీపీఎస్ ద్వారా వాహనం ఎక్కడ ఉందో తెలుసుకుని, అందుబాటులో ఉన్న వాహనాన్ని అవసరమైన చోటుకు కేటాయించడం, ప్రయాణాన్ని పర్యవేక్షించడం సులభమవుతుంది. రాష్ట్రంలోని ఏ ఫోన్ నుంచైనా టోల్‌ఫ్రీ 102ను సంప్రదించవచ్చు.

# ఎడాపెడా వైసీపీ భూకబ్జాలు

- తిరుపతిలో మాజీ ఎమ్మెల్యే అండదండలతో వాటాలు
- సాగు భూమి లాక్కోవడానికి మార్చూరు వైసీపీ నేతల దందా
- వైసీపీ భూ దౌర్జన్యాలపై గ్రీవెన్స్‌లో వెల్లువెత్తిన అర్జీలు
- అర్జీలు స్వీకరించిన మంత్రి ఫరూక్, ఫిషరీస్ ఛైర్మన్ పెద్దిరాజు
- సమస్యలు పరిష్కరిస్తామంటూ బాధిత వర్గాలకు హామీ



మంగళగిరి (చైతన్య రథం): రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో వైసీపీ శ్రేణుల దౌర్జన్య భూదాహానికి బలైపోతున్నామంటూ బాధిత వర్గాలు గగ్గోలు పెట్టాయి. సోమవారం తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో వైసీపీ దౌర్జన్యాలపై అర్జీలు వెల్లువెత్తాయి. గ్రీవెన్స్‌లో మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఏపీ మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు అర్జీలు స్వీకరించి.. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. తక్షణం పరిష్కరించగలిగే సమస్యలపై అధికారులతో మాట్లాడి పరిష్కారానికి ఆదేశాలిచ్చారు. తిరుపతి జిల్లా ఏర్పేడుకు చెందిన కావేరి వెంకటేశ్వరరావు గ్రీవెన్స్‌లో అర్జీనిస్తూ.. గ్రామంలో ప్రభుత్వ అనాధీన భూమిని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అండదండలతో స్వాధీనం చేసుకుని.. కూనాటి రమణయ్య యాదవ్, గాలి రవి, జిపాళెం క్రిష్టయ్య, టిఎస్ సాయిభరణి కుమార్‌లు ప్రభుత్వోద్యోగులతో కుమ్మక్కై పంచుకున్నారని, భూముల్లో అంగళ్లు, జిమ్‌లు నిర్మించుకుని వ్యాపారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. వారిపై చర్యలు తీసుకోని ప్రభుత్వ అనాధీన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరారు. బాపట్ల జిల్లా మార్టూరు మండలం చిమటవారిపాలానికి చెందిన గండ శ్రీనివాసరావు అర్జీనిచ్చి.. గ్రామంలోని వైసీపీ నేతలు తన పొలంలోని పైరును ధ్వంసం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని, భూమిని లాక్కోవడానికి తన కుటుంబ సభ్యులపై భౌతిక దాడులకు పాల్పడమే కాకుండా, తమపైనే తప్పుడు కేసులు బనాయించారని మొరపెట్టుకున్నాడు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని, తనకు న్యాయం చేయాలని కోరాడు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జలదంకి మండలం కొత్తపాలెంకు చెందిన లోకిరెడ్డి శ్రీదేవి, వెంకటేశ్వర్లు రెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీనిస్తూ.. గుడ్డదొనలోని 12.62 ఎకరాల తమ పట్టా భూమి, దానిని ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూములను వైసీపీ నేత కోట ప్రసాద్‌రెడ్డి, అనుచరులు ఆక్రమించుకోవాలని చూస్తున్నారని ఫిర్యాదు చేశారు. తమకు అనుకూలంగావున్న కోర్టు ఉత్తర్వులు, పోలీసు హెచ్చరికలను లెక్క చేయడం లేదని వాపోయాడు. వీరిపై హత్యలు, అక్రమ ప్రవేశం, పురాతన ఆలయాల్లో గుప్తనిధుల త్రవ్వకాలు, బైండోవర్ కేసులు ఉన్నప్పటికీ.. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశాడు. వారిపై చర్యలు తీసుకోని సమస్యను పరిష్కరించాలని అర్జీలో కోరారు.

తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం జి యర్రంపాలెం గ్రామానికి బైరిశెట్టి వెంకట రామారావు గ్రీవెన్స్‌లో అర్జీనిస్తూ.. తాను తెలుగుదేశం పార్టీ మద్దతుదారుడిని కక్షగట్టి.. వైసీపీ ప్రభుత్వ హయాంలో భూమిని ఆన్‌లైన్‌నుంచి అక్రమంగా తొలగించారని పేర్కొన్నారు. 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో ఫిర్యాదు చేస్తే.. పూర్తి ఆధారాలను పరిశీలించిన తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ తన భూమి పత్రాలన్నీ సరైనవేనని నిర్ధారించి వెబ్‌ల్యాండ్‌లో తక్షణమే పేరు నమోదు చేయాలని తహశీల్దార్‌ను ఆదేశించినా.. ఉత్తర్వులు అమలు చేయకుండా లంచం డిమాండ్ చేస్తూ మానసికంగా వేధిస్తున్నారని పేర్కొన్నాడు. సంబంధిత అధికారిపై చర్యలు తీసుకుని.. సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశాడు.

కృష్ణాజిల్లా పామర్రు మండలం పెదపారుపూడికి చెందిన పుసునూరి కాసులు గ్రీవెన్స్‌లో అర్జీనిస్తూ.. తమ బంధువైన మచిలీపట్నానికి చెందిన గొరిపర్తి క్రాంతికుమార్, భార్య సుమజ్యోతి హెచ్‌పి పెట్రోల్ బంకులో (వెంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్) వాటా ఇస్తామని చెప్పి మోసం చేశారని వాపోయాడు. తన రిటైర్మెంట్ సొమ్ము రూ.20 లక్షలు, తన అన్న సోదరుడు పుసునూరి అప్పారావుకు చెందిన రూ.4 లక్షలు కలిపి మొత్తం రూ.24 లక్షలు క్రాంతి కుమార్‌కు ఇచ్చామన్నాడు. బంకు అమ్మకాల సొమ్మును సొంత ఖాతాలకు బదలాయించి నష్టాలు చూపించారని, బంకు మూతపడుతుందన్న భయంతో అప్పులు తెచ్చి మళ్లీ రూ.17,75,000 పెట్టుబడి పెట్టామన్నాడు. మొత్తం రెండు విడతల్లో రూ.41,75,000 పెట్టుబడి పెట్టామని, తర్వాత కూడా వారు సొంతానికి నగదు వాడుకుని బంకు అమ్మకానికి పెట్టారన్నాడు. అయితే 40 శాతం వాటాదారుడైన తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, లీజు పేరుతో అమ్మిశెట్టి వెంకటేశ్వరరావుకి బంకును రిజిస్టర్ చేసి.. కుట్రతో తమను దారుణంగా మోసం చేశారని... వారిపై చర్యలు తీసుకొని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి అర్జీలు సమర్పించిన బాధితులు.. సమస్యల పరిష్కారం కోరుతూ విన్నవించుకున్నారు. వీటితోపాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరారు. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు సమర్పించారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని, ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అర్జీలిచ్చారు. సావధానంగా అర్జీలను స్వీకరించిన మంత్రి ఫరూక్, ఏపీ మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు.. సమస్యలను పరిష్కరిస్తామంటూ బాధిత వర్గాలకు హామీ నిచ్చారు.

చైతన్యరథం

# గ్లోబల్ టూరిజంలో ఏపీ స్పెషల్

- గోదావరి పుష్కరాలకు అంతర్జాతీయస్థాయి ప్రచారం
- గ్లోబల్ టూర్ ఆపరేటర్లు ప్యాకేజీలను రూపొందించండి
- సెప్టెంబరు 10నుండి 13 వరకు విశాఖలో వార్షిక సదస్సు
- దేశ, విదేశీ టూర్ ఆపరేటర్లు హాజరు కావాలి
- ఐఏటీవో సమావేశంలో పర్యాటక మంత్రి దుర్గేష్ ఆహ్వానం




న్యూఢిల్లీ (చైతన్య రథం): దేశంలోనే అత్యంత వైవిధ్యమైన పర్యాటక ప్రాంతాలలో ఏపీ ఒకటిగా నిలుస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు, రాష్ట్రాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ (ఐఏటీవో), ట్రావెల్ ట్రేడ్ భాగస్వాములు, హోటల్ రంగానికి చెందిన ప్రముఖులతో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ సోమవారం న్యూఢిల్లీలోని తాజ్ అంబాసిడర్ హోటల్‌లో ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అపారమైన పర్యాటక అవకాశాలున్నాయని, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, చారిత్రక, తీరప్రాంత, ప్రకృతి, వెల్నెస్, క్రూయిజ్ టూరిజం విరాజిల్లుతోందన్నారు. కేంద్ర సహకారంతో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో రాష్ట్ర పర్యాటకాభివృద్ధిని వివరిస్తూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెట్టుబడిదారుల అనుకూల పర్యాటక విధానాలు, మెరుగైన రవాణా వసతులను ఉపయోగించుకొని రాష్ట్రానికి వచ్చే పర్యాటకుల సంఖ్య, వారి బస సమయం మరియు ఖర్చును పెంచేలా వినూత్న టూర్ ప్లాన్లు, డెస్టినేషన్ ఆధారిత, అనుభవపూర్వక, సర్క్యూట్ ఆధారిత పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని దేశ విదేశీ టూర్ ఆపరేటర్లను మంత్రి దుర్గేష్ ఆహ్వానించారు. ట్రావెల్ రంగానికి చెందిన భాగస్వాములతో బలమైన సంబంధాలు అవసరమని పేర్కొన్నారు. డెస్టినేషన్ ఫెమిలియరైజేషన్ విజిట్లు, ప్రచార మద్దతు, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ మరియు ఇతర భాగస్వాముల సదుపాయాల కల్పన ద్వారా టూర్ ఆపరేటర్లకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

**గోదావరి పుష్కరాలు 2027 -అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం:**

ఈ భేటీలో ప్రత్యేకించి 2027 జూన్ 26 నుండి జూలై 7 వరకు జరిగే గోదావరి పుష్కరాలు గురించి సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి 12 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ ఉత్సవాన్ని కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమంగానే కాకుండా గోదావరి తీరప్రాంత సంస్కృతి, సంప్రదాయాలు, హస్తకళలు, ఆహార సంస్కృతిని ప్రతిబింబించేలా నిర్వహించనున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో ఉన్న వందలాది ఘాట్లలో నిర్వహించే పుష్కరాలు పర్యాటక మరియు హోటల్ రంగ వ్యాపారాలకు సరికొత్త అవకాశాలను తెచ్చిపెడతాయని పేర్కొన్నారు. గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని ఆధ్యాత్మిక సర్క్యూట్లు, పంచారామ క్షేత్రాల దర్శనం, రివర్ క్రూయిజ్ అనుభవాలు, విలేజ్ అండ్ నేచర్ టూరిజం, జిఐ ఉత్పత్తుల పర్యటనలు, గ్రామీణ, ప్రకృతి ఆధారిత పర్యాటకవంటి ప్రత్యేక ప్యాకేజీలను రూపొందించాలని టూర్ ఆపరేటర్లను మంత్రి దుర్గేష్ కోరారు. పుష్కరాల కోసం ఘాట్ల అభివృద్ధి, వసతి సౌకర్యాల పెంపు, రివర్ ఫ్రంట్ అందాలను తీర్చిదిద్దడం, డిజిటల్ సేవలు, మౌలిక వసతుల కల్పన, సమగ్ర ప్రచార కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయని వివరించారు. ట్రావెల్ ట్రేడ్‌తో సుదీర్ఘకాల భాగస్వామ్యాన్ని నిర్మించుకోవడానికి ఏపీ పర్యాటక శాఖ కట్టుబడి ఉందని మంత్రి దుర్గేష్ పునరుద్ఘాటించారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులకు ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా పరిచయం చేసేందుకు ఐఏటీఓ సభ్యులు కలిసిరావాలని కోరారు. టూర్ ఆపరేటర్లు, ఇతర భాగస్వాముల మద్దతుతో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, గోదావరి పుష్కరాలు 2027ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఒక చారిత్రక పర్యాటక, సాంస్కృతిక ఉత్సవంగా తీర్చిదిద్దగలమని మంత్రి దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు.

**సెప్టెంబర్‌లో విశాఖపట్నంలో ఐఏటీఓ వార్షిక సదస్సు**

ట్రావెల్ రంగానికి చేరువయ్యే కార్యక్రమంలో భాగంగా ఏపీ పర్యాటక శాఖ, ఐఏటీవో సంయుక్తంగా 2026 సెప్టెంబరు 10నుండి 13 వరకు విశాఖపట్నంలో నిర్వహిస్తోన్న ఐఏటీఓ వార్షిక సదస్సుకు రావాలని మంత్రి దుర్గేష్ టూర్ ఆపరేటర్లకు ఆహ్వానం పలికారు. ఈ సదస్సు ద్వారా దేశ విదేశాల నుండి వచ్చే పర్యాటక నిపుణులు ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక అవకాశాలను ప్రత్యక్షంగా పరిశీలించి, భాగస్వామ్య ఒప్పందాలు చేసుకునేందుకు మంచి వేదిక లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటకరంగం అభివృద్ధికి ప్రైవేట్ భాగస్వాములు మరియు టూర్ ఆపరేటర్లకు కూటమి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం, ప్రచార మద్దతు అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు.

అనంతరం పాత్రికేయులతో జరిగిన సమావేశంలో ఏపీ పర్యాటక రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పర్యాటక రంగంలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులకు సంబంధించిన పలు ప్రశ్నలకు మంత్రి దుర్గేష్ వివరణాత్మక సమాధానాలు ఇచ్చారు. సమావేశంలో ఐఏటీవో ప్రతినిధులు రవి గోసేన్, రాజ్ నిష్ కైస్తా, రాజీవ్ మెహ్రా, సంజయ్ రజ్దన్, సునీల్ మిత్రా, దీపక్ భట్నాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ విప్లవానికి సీఎం చంద్రబాబు శ్రీకారం

**- రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య**



మంగళగిరి (చైతన్య రథం): దేశంలోనే అతిపెద్ద సంక్షేమ విప్లవానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారని రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య అన్నారు. సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. "ఈ నెల 3నుంచి 8 తేదీ వరకు సోషల్ వెల్ఫేర్ బోర్డు తరపున తొలిసారిగా ఉత్తరాంధ్ర సంక్షేమ యాత్ర చేపట్టాం. ఈ యాత్ర అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం, పాడేరు ప్రాంతాల్లో సాగింది. యాత్ర ప్రధాన ఉద్దేశ్యం.. ఏపీ ఎన్డీఏ ప్రభుత్వం గత ఐదేళ్ల పాలనలో గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ రాష్ట్రంలో కనివినీ ఎరుగని రీతిలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఉత్తరాంధ్ర ప్రజలకు తెలియజేయడం. సాంఘిక సంక్షేమ హాస్టళ్లు ,, డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల అధికారులతో సమీక్ష సమావేశాలు, విద్యార్థులతో మాటామంతీ కార్యక్రమం, ఆయా ప్రాంతాల్లో ఉన్న బహుజన కులాల ఆత్మీయ కలయికలు –ఈ సూత్రాలతో కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాం. ఏ ప్రజాప్రతినిధి అయినా లేదా ప్రజలను నమ్ముకున్న ఏ వ్యక్తి అయినా.. మరోమారు కూటమి విజయం సాధించాలంటే ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి వెళ్లాలి. దానివల్ల అక్కడ జరుగుతున్న స్థితిగతులను పూర్తిగా పరిశీలించి సూచనలు, సలహాలు ఇవ్వాలనే ఆలోచనతో చేపట్టాం. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముందుకు వచ్చిన అధికారులందరికీ ధన్యవాదాలు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేవలం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ అభివృద్ధిపై దృష్టి సారించడమే కాకుండా సంక్షేమ హాస్టళ్ల స్థితిగతుల మీద కూడా దృష్టి సారించారు. స్వయంగా చంద్రబాబే పలు హాస్టళ్లను సందర్శించారు. ముస్తాబు కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది చంద్రబాబు నాయుడే. అన్ని హాస్టళ్లలోని విద్యార్థులు పాఠశాలలకు వెళ్తున్నప్పుడు, హాస్టల్లో ఉన్నప్పుడు పరిశుభ్రత పాటించాలని తద్వారా శారీరక ఆరోగ్యంతోపాటు, మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని ఈ పథకాన్ని శ్రీకారం చుట్టారు. గొడ్డలి పార్టీ పాలనా కాలంలో సోషల్ వెల్ఫేర్ బోర్డు అనేది ఎక్కడ కనిపించేది కాదు. ఆ ఐదేళ్ల కాలంలో జగన్‌రెడ్డి పట్టించుకుంటే పాఠశాలలను పట్టించుకున్నాడే తప్ప.. మొత్తం హాస్టళ్లను, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులాలను, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఉండే హాస్టళ్లన్నింటినీ గాలికి వదిలేశాడు. ఏదో చేసేశాం అంటూ నాడు... నేడు.. అంటూ ఏవేవో ఫోటోలు చూపించేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అన్ని హాస్టళ్లలో 1350 మంది శానిటరీ వర్కర్లను సీఎం చంద్రబాబు నియమించారు. సీసీ కెమెరాలు పెట్టారు. ఆర్వో ప్లాంట్లు పెట్టారు. నిఘా పెట్టారు. సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. జగన్‌రెడ్డి అధికారం నుంచి దిగిపోతూ సోషల్ వెల్ఫేర్ బోర్డులకు తాళం వేసేశాడు. మళ్లీ చంద్రబాబు నాయుడు సీఎం అయిన తరువాత జీఓ ఆర్టీ నెం.284తో తాళం తీశాడు. జీఓ నెం. 30 ద్వారా సిబ్బంది, విధివిధానాలు, ప్రణాళిక రూపొందించి, నన్ను చైర్మన్‌గా నియమించారు. నేను చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న తరువాత ప్రతి వారం ఒక సంక్షేమ వారంగా పెట్టుకుని అన్ని హాస్టళ్లకు తిరిగాను. 14 పేజీల నివేదికను సీఎం చంద్రబాబుకు అందజేశాను. ఇప్పటికీ ఆ నివేదిక ప్రకారమే చంద్రబాబు చాలా కార్యక్రమాలు అమల్లోకి తీసుకువచ్చారు. ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో కింది కులాల బిడ్డలకు రాజ్యాంగం అనేది ఒక సంక్షేమ హక్కును హామీగా ఇచ్చింది. కాబట్టే ప్రభుత్వాలు ఆయా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయి. పిల్లలకు అందించే ఏ సంక్షేమ పథకానికి అయినా తూట్లు పడితే.. అది రాజ్యాంగానికి తూట్లు పొడవటమే అవుతుంది. రాష్ట్రంలో ఎవరూ.. ఎక్కడ.. ఏ తప్పు చేసినా కూడా ముఖ్యమంత్రినే అంటారు. కాబట్టి ప్రతి ఉద్యోగస్తుడు బాధ్యతతో వ్యవహరించాలి. విద్య మంత్రి నారా లోకేష్ కూడా హాస్టళ్ల విద్యార్థులు, ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించిన వారి మార్కులతో పెద్దఎత్తున ప్రకటనలు ఇచ్చారు. షైనింగ్ అవార్డులు అని పెట్టి రాష్ట్రవ్యాప్తంగా అత్యధికంగా మార్కులు సాధించిన విద్యార్థులను స్వయంగా పిలిచి రూ.20 వేలు అవార్డు ఇచ్చి, వారికి జ్ఞాపిక ఇచ్చి ఒక ప్రశంసా పత్రం అందజేసి సన్మానించి ప్రోత్సహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రమాణాలు పెరిగాయి. ఇవే ప్రమాణాలు మళ్లీ మళ్లీ కొనసాగించాల్సిన అవసరం ఉంది. గత ఐదేళ్ల వైసీపీ పాలనను మనం చూశాం. పరిపాలన సరిగ్గా సాగి ఉంటే రాష్ట్ర స్థితిగతి వేరే విధంగా ఉండేది. ఈ రోజున మళ్లీ చంద్రబాబు నాయుడి దార్శనిక బలంతో ఈ రెండేళ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయి. పలు కార్యాలయాలు కూడా అందుబాటులోకి వచ్చాయి" అని బాలకోటయ్య వివరించారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖరారు చేసిన
# ధరకు పొగాకు కొనుగోళ్లు జరగాల్సిందే

- ప్రక్రియలో బోర్డు అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి
- రైతుల ప్రయోజనాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ ఉపేక్షించం
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సూచన

అమరావతి /గుంటూరు (చైతన్య రథం): పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గుంటూరులోని పొగాకు బోర్డు కార్యాలయంలో ఎఫ్‌సీవీ పొగాకు కొనుగోళ్లు, ధరలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, కింజరాపు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, పొగాకు పండించే ప్రాంతాల శాసనసభ్యులు, పొగాకు బోర్డు ఛైర్మన్, ఈడీ, కొనుగోలు సంస్థల ప్రతినిధులు, వివిధ ప్రాంతాల రైతులతో సుమారు రెండు గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. రైతుల సమస్యలు, కంపెనీల కొనుగోలు తీరు, ధరల అమలుపై సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగినట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ... గుంటూరు టొబాకో బోర్డులో



సహచర మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవితో కలిసి పొగాకు రైతులు, కొనుగోలు వ్యాపారులు, పొగాకు బోర్డు అధికారులతో సమావేశమై పొగాకు కొనుగోళ్ల పరిస్థితిపై సమీక్ష నిర్వహించాం. రైతులకు న్యాయం జరిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖరారు చేసిన ధరకు పొగాకు కొనుగోళ్లు జరగాలని స్పష్టం చేశాం. ఇప్పటికే కుదిరిన ఒప్పందాలను వ్యాపారులు తప్పనిసరిగా గౌరవించాలని, కొనుగోళ్ల ప్రక్రియలో పొగాకు బోర్డు అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించాం. రైతులకు కనీస మద్దతు ధర దక్కేలా ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుంది. రైతుల ప్రయోజనాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశాం. రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. వ్యవసాయ శాఖ, పొగాకు బోర్డు సమన్వయంతో తక్షణమే కార్యాచరణ చేపట్టి బోర్డు అనుమతితో పొగాకు సాగు చేసిన రైతులతో పాటు అనుమతి లేకుండా సాగు చేసిన రైతులు, కౌలు రైతులు సహా అర్హులైన ప్రతి పొగాకు రైతుకు రూ.50 వేల చొప్పున రెండు సంవత్సరాల వడ్డీలేని రుణం అందించేలా చర్యలు చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు. లో గ్రేడ్ పొగాకు క్వింటా రూ.1000 రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తోంది. రైతులకు ఎప్పుడు కష్టం వచ్చినా అండగా నిలబడింది టీడీపీనే. 2015లో పొగాకు రైతులకు వయబులిటీ గ్యాప్ ఫండ్ ఇచ్చి ఆదుకున్నాం. గతేడాది రూ.300 కోట్లతో బర్లీ పొగాకు కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచాం. కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు.




## 17నుంచి అసెంబ్లీ, మండలి సమావేశాలు

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు 17వ తేదీ నుండి జరగనున్నాయి. ఈమేరకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు సంబంధించిన నోటిఫికేషన్ ఉత్తర్వులు జారీ చేశారు. 17వ తేదీ ఉ.9గం.లకు అసెంబ్లీ భవనంలోని అసెంబ్లీ హాల్లో శాసన సభ సమావేశాలు ప్రారంభం అవుతాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి సమావేశాలు ఈనెల 17వ తేదీ ఉ.10గం.లకు అసెంబ్లీ భవనంలోని కౌన్సిల్ హాల్లో ప్రారంభం అవుతాయని గవర్నర్ నోటిఫికేషన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సంకల్పం చేయాలి

- 'అనే నేను' శీర్షికతో పోస్టు చేయాలి: విశ్వనాథన్ విజ్ఞప్తి

విజయవాడ (చైతన్య రథం): దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడినీ భాగస్వామ్యం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'అనే నేను' కార్యక్రమంలో రాష్ట్రంలోని ప్రతి పౌరుడూ భాగస్వామ్యం కావాలని సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ కెఎస్ విశ్వనాథన్ విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర్యం లభించి 2047నాటికి వందేళ్ళు పూర్తవుతున్న సందర్భంగా ఆరోజు నాటికి వ్యక్తిగా తాము, తమ ప్రాంతం, దేశం ఏవిధంగా చెందాలని కోరుకుంటున్నారో తెలుపుతూ ప్రజలంతా సామాజిక మాధ్యమాలు వేదికగా తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. అదేవిధంగా తమ ప్రాంత, దేశ, రాష్ట్రాభివృద్ధిలో తాను ఏవిధంగా భాగస్వామ్యం కావాలనుకుంటున్నారో తెలుపుతూ "అనే నేను" శీర్షికతో సామాజిక మాధ్యమాల్లో పోస్టుల ద్వారా తమ సంకల్పాన్ని తెలియజేయాలని కోరారు. స్వాతంత్ర్య దినోత్సవంలోగా ప్రజలు స్వచ్ఛందంగా తమ అభిప్రాయాలను తెలుపుతూ తమ సామాజిక మాధ్యమ అకౌంట్ల ద్వారా తమ అభిప్రాయాలు తెలియజేయాలన్నారు.



*రాయచోటి నియోజకవర్గం వడమటి కోన బోరెడ్డిగారిపల్లెలోని స్వగృహంలో రవాణా, యువజన క్రీడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి.. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల దగ్గరకు వెళ్లడమే కాదు, ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అడుగు వేయడమే నిజమైన ప్రజాసేవని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.*

# ఆక్వా రైతుకు కూటమి భరోసా

- రూ.1.50కే విద్యుత్ సబ్సిడీ అమలు చేస్తూ జీవో
- నేడు పాలకొల్లులో రాష్ట్రస్థాయి ఆక్వా రైతు సభ
- హాజరవుతున్న మంత్రులు అచ్చెన్న, గొట్టిపాటి
- బహిరంగ సభను విజయవంతం చేయాలి: మంత్రి నిమ్మల




పాలకొల్లు (చైతన్య రథం): ఆక్వా రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆక్వా, నాన్ ఆక్వా నిబంధనలను తొలగించి అర్హులైన ప్రతి ఆక్వా రైతుకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందించేలా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపేందుకు పెద్దసంఖ్యలో రాష్ట్ర ఆక్వా రైతులు పాలకొల్లులో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలిరానున్నారు. రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో జరిగే సభకు మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఆక్వా రైతులకు రూ.1.50కే విద్యుత్ సబ్సిడీ అమలుకు సంబంధించిన జీవోను మంత్రులు వేదికపై విడుదల చేయనున్నట్టు మంత్రి నిమ్మల తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ విషయంలో పలు నిబంధనలు, పరిమితులు విధించడంతో చాలామంది రైతులు ప్రయోజనం పొందలేకపోయారని పేర్కొన్నారు. ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్, 10 ఎకరాల్లోపు సాగువంటి నిబంధనలతో సబ్సిడీని పరిమితం చేశారని విమర్శించారు. జగన్ పాదయాత్ర సమయంలో యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ.. అధికారంలోకి వచ్చిన తర్వాత నిబంధనలు, పరిమితులతో కొద్దిమంది రైతులకే ప్రయోజనం కల్పించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆక్వా రంగాన్ని ఆదుకునే దిశగా తీసుకున్న నిర్ణయంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఆక్వా, నాన్ ఆక్వా నిబంధనలను తొలగించి రూ.1.50కే విద్యుత్ సబ్సిడీ అమలు చేయడం ద్వారా ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపేందుకు భారీగా రైతులు సభకు తరలిరానున్నారు. ఆక్వా బహిరంగ సభను విజయవంతం చేయాలని మంత్రి నిమ్మల కోరారు.

# దిగ్విజయంగా 'ఇంటింటికీ తెలుగుదేశం'

- 44.25 లక్షల గడపల్లో పాలనా విజయాలు వివరించిన పార్టీ శ్రేణులు
- నేడు 3.51 లక్షల ఇళ్లకు టీడీపీ శ్రేణుల చేరువ

అమరావతి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు అందించిన ప్రయోజనాలను నేరుగా ప్రతి కుటుంబానికి వివరించాలనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ చేపట్టిన "ఇంటింటికీ తెలుగుదేశం –2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి.. సంక్షేమం" కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతుంది. గత 15 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 44.25 లక్షల ఇళ్లను సందర్శించిన పార్టీ శ్రేణులు.. ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. నేడు 3.51 లక్షల కుటుంబాలను కలిసి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు తీరును ప్రజలకు వివరించారు. ముఖ్యంగా 'సూపర్ సిక్స్' హామీల అమలు, పేదల సంక్షేమం, మహిళలు–యువతకు అందుతున్న ప్రయోజనాలు, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సహకారం, రాష్ట్రంలో జరుగుతున్న మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలను ప్రజలతో చర్చిస్తున్నారు. ఇది కేవలం పార్టీ కార్యక్రమంగా కాకుండా, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ప్రత్యక్ష అనుసంధాన వేదికగా



కొనసాగుతోంది. ప్రజల అభిప్రాయాలు, స్థానిక సమస్యలను కూడా పార్టీ శ్రేణులు తెలుసుకుంటూ వాటిని సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఎప్పటికప్పుడు సాంకేతికత ద్వారా కార్యక్రమ పురోగతిని సమీక్షిస్తున్నారు. ఆయన సూచనల మేరకు ఇంఛార్జి మంత్రులు నేడు తమకు కేటాయించిన జిల్లాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఒక్క నీటి బొట్టూ వృథాకాకూడదు

*- సాగునీటి వినియోగంలో అత్యంత జాగ్రత్త వహించాలి*

**సోమశిల, కండలేరు నీటి నిల్వ, వినియోగంపై మంత్రి ఆనం సమీక్ష**



నెల్లూరు (చైతన్య రథం): జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, సోమశిల, కండలేరు జలాశయాల్లో నీటి నిల్వలు, వాటి వినియోగం, పంటల రక్షణ అంశాలపై దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సుదీర్ఘంగా సమీక్షించారు. సోమవారం నెల్లూరు నగరంలోని సంతపేటలోగల మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశానికి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, సోమశిల, కండలేరు, ఇరిగేషన్ ఎస్ఈలు జి రామచంద్రమూర్తి, సుబ్రహ్మణ్యేశ్వరరావు, దేశ్ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు హాజరయ్యారు. సోమశిల, కండలేరు జలాశయాల్లో ఉన్న నీటిని రైతుల అవసరాల మేరకు ఎంత జాగ్రత్తగా వినియోగించుకోవాలన్న అంశంపై మంత్రి ఆనం అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం జలాశయాల పరిధిలో ఎంతమేర ఆయకట్టు సాగులో ఉంది, ఎంత నీరు అవసరం అవుతుంది, ఇప్పటివరకు ఎంత నీటిని వినియోగించామన్న సమగ్ర వివరాలను అధికారుల నుంచి మంత్రి తెలుసుకున్నారు. జలాలు దుర్వినియోగం కాకుండా అత్యంత జాగ్రత్తగా రైతుల అవసరాల మేరకు వినియోగించుకోవాలని మంత్రి ఆనం అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, ఈ క్రమంలో జిల్లాలో ఒక్క బొట్టు నీరు వృథా అయినా కూడా ఉపేక్షించేది లేదని మంత్రి స్పష్టం చేశారు. నీటిని దుర్వినియోగం చేసే వారు ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావలి ఎమ్మెల్యే వెంకట కృష్ణారెడ్డి సూచనల మేరకు కావలి కాలువ అభివృద్ధి, విస్తరణ పనులను ప్రారంభించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అలాగే నార్త్ ఫీడర్ కెనాల్ పరిధిలోని జికేవీన్ పనులను పూర్తి చేసి ఈ సీజన్‌లోనే పంటలకు నీటిని అందించాలని అధికారులకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశించారు.

## క్రోచెట్ లేస్ కళాకారులకు
# ఉచిత కళ్లజోళ్ల పంపిణీ



నరసాపురం (చైతన్య రథం): ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో నరసాపురం నియోజకవర్గ పరిధిలోని 141 మంది క్రోచెట్ లేస్ హస్తకళాకారులకు ఉచితంగా కళ్లజోళ్లు అందజేశారు. శనివారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ చేతుల మీదుగా లేసు కళాకారులకు కళ్లజోళ్లను పంపిణీ చేశారు. విజయవాడలో జరిగిన హస్తకళ మహోత్సవం సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హస్తకళాకారులందరికీ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలను గుర్తించి అవసరమైన సహాయం అందించాలని సూచించారు. ఆ ఆదేశాల మేరకు గత నెలలో నరసాపురంలో క్రోచెట్ లేస్ కళాకారుల కోసం నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో 141 మందికి కళ్లజోళ్లు అవసరమని వైద్యులు గుర్తించారు. ఈ విషయాన్ని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి అవసరమైన 141 మంది కళాకారులకు ఉచితంగా కళ్లజోళ్లు ఏర్పాటు చేశారు. కళాకారులకు అందించే కళ్లజోళ్ల నాణ్యత విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న పవన్ కళ్యాణ్, మంగళగిరి క్యాంపు కార్యాలయంలో స్వయంగా పరిశీలించిన అనంతరం కళాకారులకు పంపించారు.

## సీడ్ యాక్సెస్ రోడ్డు..
# అమరావతి ప్రగతికి యాక్సిలరేటర్!



ముందుచూపుతో కూడిన ప్రణాళిక కార్యసాధకుడి చేతిలో ఆయుధం వంటిది. ముందుచూపు- కార్యసాధన కలయికతో అసాధ్యమన్నది సుసాధ్యం అవుతుంది. ఇవి రెండు అభివృద్ధికి రెండు కళ్ళు. ఆశయాలు, ఆలోచనలు అందరికీ ఉంటాయి. ఆ ఆలోచనలకు కార్యరూపం ఇచ్చి ఎదురయ్యే అవరోధాలను అధిగ మించి లక్ష్యాన్ని సాధించే వారు మాత్రమే కార్యసాధకులు. నేటి అవసరాలను తీర్చడంతో పాటు రేపటితరాల అవసరాలను ముందుగానే అంచనా వేసి ప్రణాళికలు రూపొందించడమే ముందు చూపు. ఆ ప్రణాళికలను కాగితాలకే పరిమితం చేయ కుండా కాలంతో పోటీ పడుతూ ఆచరణలోకి తీసుకురావడమే కార్యసాధకత. ఆలోచనకు దూరదృష్టి తోడు అయితే అది ప్రణాళి కంగా మారుతుంది. ఆ ప్రణాళికకు కార్యసాధన జత కలిస్తే అది అభివృద్ధిగా రూపాంతరం చెందుతుంది. రాష్ట్రాన్ని ఐదేళ్లలో ఎలా అభివృద్ధి చెయ్యాలి అన్నదే కాదు. 20 ఏళ్ల తర్వాత కూడా ఆంధ్రప్రదేశ్ ఎలా ఉండాలి? యువతకు ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించాలి? పెట్టుబడులు, పరిశ్రమలు రాష్ట్రానికి ఎలా తీసుకురావాలి? రాజధాని ఎలా ఉండాలి? రవాణా వ్యవస్థ ఎంత వేగంగా పనిచేయాలి? సాగునీటి ప్రాజెక్టులు ఎంత వేగంగా పూర్తి చెయ్యాలి? ఉద్యోగాలు, సాంకేతికత, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఎలా బలోపేతం చెయ్యాలి? అనే ఆలోచనలు చెయ్యడమే ఆస లైన ముందు చూపు. ఈ సూత్రాన్ని రాజకీయాల్లో ఆచరణలో చూపిస్తున్న ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడు.

అమరావతి రాజధాని నిర్మాణం నవ్యాంధ్ర ప్రగతి స్వప్నం. ఈ మహా స్వప్నాన్ని నిజం చేయడంలో 'సీడ్ యాక్సెస్ రోడ్డు' ఒక ఉత్ప్రేరకంగా పనిచేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అది కేవలం తారు రోడ్డు మాత్రమే కాదు. అమరావతిని గ్లోబల్ మ్యాప్‌లో నిలబెట్టే రాజమార్గం, భవిష్యత్ తరాల బంగారు భవిష్యత్తుకు వేసే బలమైన పునాది. ఈ రహదారి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే అమరావతి కేవలం పరిపాలనా కేంద్రం గానే కాకుండా ప్రపంచం గర్వించదగ్గ అత్యాధునిక, ఆర్థికంగా శక్తివంతమైన మహానగరంగా ఆవిర్భవించడం తథ్యం. నవ్యాంధ్ర రాజధాని అమరావతి రవాణా వ్యవస్థలో సరికొత్త అధ్యాయం ప్రారంభం కాబోతోంది. రాజధాని నగరం రూపురేఖలను, భవిష్యత్ దిశ, దశలను సమూలంగా మార్చే అత్యంత ప్రాధాన్యత కలిగిన సీడ్ యాక్సెస్ రోడ్డు అందుబాటులోకి రాబోతుంది. రాజధానికి ప్రధాన ముఖద్వారంగా నిలిచే ఉండవల్లి స్టీల్ బ్రిడ్జిని ఈ నెల 13న సీఎం చంద్రబాబు ప్రారంభించబోతు న్నారు. అమరావతి మహానగర రవాణా వ్యవస్థకు ఈ సీడ్ యాక్సెస్ రోడ్డు వెన్నెముక వంటిది. అమరావతి మాస్టర్ ప్లాన్‌లో భాగంగా అత్యం త కీలకమైన ఆర్టీరియల్ రహదారిగా రూపొందించిన ఈ ప్రాజెక్టు మొత్తం 21 కిలోమీటర్ల పొడవునా సాగుతుంది. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి మొదటి నుంచి అనేక అవరోధాలు ఎదురయ్యా యి. గత వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పక్కన పెట్టడం వల్ల రాజధాని ప్రాంతానికి రాకపోకలు సాగించడం ఇబ్బందిగా పరిణ మించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరా వతి పునర్నిర్మాణాన్ని ప్రాధాన్యతాంశంగా తీసుకొని ముందుగా సీడ్ యాక్సెస్ రోడ్డును సిద్ధం చేసింది. ఎన్ని రాజకీయ, చట్టపరమైన అడ్డంకులు ఎదురైనా ఆగస్టు 15 నాటికి రహదారిని అందుబాటులోకి తెస్తామన్న సీఎం చంద్రబాబు సంకల్పం నెరవేర బోతుంది. అమరావతి నిర్మాణం వేగం అందుకున్న తరుణంలో రాజధాని వైపు దూసుకువచ్చే అభివృద్ధి రథానికి ఈ సీడ్ యాక్సెస్ రోడ్డు అమరావతి అభివృద్ధి వేగాన్ని పెంచే యాక్సిలరేటర్‌గా నిలవబోతుంది. వేగవంతమైన రవాణా వ్యవస్థ ఉన్న చోటే వేగవం తమైన ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది. రాజధాని గుండెకు చేరే రక్తనాళాల్లాంటివే ఆధునిక రవాణా మార్గాలు.

సీడ్ యాక్సెస్ రోడ్డు మీద పరుగులు తీయబోయేది కేవలం వాహనాలు మాత్ర మే కాదు, అమరావతి అభివృద్ధి ఆశయాలు కూడా. రాజధాని పూర్తిగా అభివృద్ధి చెందాక రోజుకు వేలాది వాహనాలు రాకపోక లు సాగించే అవకాశం ఉంది. ఆ సమయంలో కొత్తగా రోడ్లు వేయడం కంటే ముందు చూపుతో భవిష్యత్ అవసరాలను అంచ నా వేసి మౌలికవసతులను నిర్మించడం సరైన పరిపాలనా నిర్ణయం.

ఆంధ్రప్రదేశ్ తలరాతను మార్చబోయే అమరావతి మహానగర నిర్మాణంలో రహదారులు కేవలం ప్రయాణ మార్గాలు మాత్రమే కావు..అవి ఆ ప్రాంత ఆర్థిక వ్యవస్థకు, ప్రగతి రథానికి చక్రాలు. రాజధాని ప్రాంతాన్ని ఒక అంతర్జాతీయ స్థాయి ఆర్థిక, పారి శ్రామిక కేంద్రంగా మార్చడంలో ఈ మహా రాజమార్గం పోషించ బోయే పాత్ర అసాధారణమైనది. ప్రపంచంలో ఏ నాగరికత వర్ధిల్లినా, ఏ మహానగరం రాజసంతో వెలుగొందినా, దాని వెనుక బలమైన రవాణా వ్యవస్థల రహస్యం దాగుంటుంది. రోడ్లు కేవలం రాకపోకలకు మాత్రమే కాదు అవి జాతి సంపదను, ప్రజల తలరాతలను మార్చే అభివృద్ధి నాడులు. నేడు నవ్యాంధ్ర రాజధాని అమరావతి మహానగరాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దే మహాయజ్ఞం లో రవాణా రంగానికి ఒక సరికొత్త స్పీడ్ ఇంజన్ తోడు కానున్న ది. అమరావతి ఎప్పుడు పూర్తవుతుంది? మనం చూస్తామా అని ప్రశ్నించుకునే వారు నేడు అమరావతి అభివృద్ధి ప్రణాళికలు ఒక్కొ క్కటిగా కార్యరూపం దాల్చుతున్న వేళ అమరావతి ఇంత వేగంగా పూర్తి అవుతుంది అనుకోలేదు అనుకుంటున్నారు. అందుకు మౌలికవసతులలో సీడ్ యాక్సెస్ రోడ్డు ఒకటి. అమరావతిలోకి పెట్టుబడులు, పరిశ్రమలు, వ్యాపారం, ఉపాధి అవకాశాలు, భవిష్యత్ నగర జీవనం వేగంగా చేరేందుకు వేసిన ప్రధాన అభివృద్ధి మార్గం. రాజధానికి చేరుకోవడానికి గంటల సమయా న్ని తగ్గించి, ప్రయాణాన్ని సులభతరం చేసి, ప్రాంతాల మధ్య దూరాన్ని తగ్గించడమే ఆధునిక నగర నిర్మాణంలో అసలైన ప్రణా ళిక. ఆ లక్ష్యంతో నిర్మించిన సీడ్ యాక్సెస్ రోడ్డు అమరావతి రవాణా ముఖచిత్రాన్ని మార్చనున్నది. రోడ్డు నిర్మిస్తే వాహనాలు వస్తాయి. కానీ సరైన ప్రణాళికతో నిర్మించిన రవాణా కారిడార్ వస్తే అభివృద్ధి వస్తుంది. భూముల విలువ పెరుగుతుంది, వ్యాపా రాలు విస్తరిస్తాయి, కొత్త సంస్థలు ఏర్పాటు అవుతాయి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి, నగరం చుట్టూ ఆర్థిక కార్యకలాపాలు విస్తరిస్తాయి. అందుకే అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డును కేవలం రహదారి ప్రాజెక్టుగా కాదు. ఇది రాజధాని ఆర్థిక కార్యకలాపా లకు కొత్త ఊపిరి, నగర విస్తరణకు కొత్త దిక్సూచి, అభివృద్ధి వేగానికి కొత్త ఇంజన్ అవుతుంది.

రాష్ట్రంలోని వివిధ ప్రధాన ప్రాంతాల నుంచి అమరావతికి రాకపోకలు సాగించే ప్రయాణికులు, పారిశ్రామికవేత్తలు, అధికా రులకు ఈ స్పీడ్ యాక్సెస్ రోడ్డు సమయాన్ని భారీగా ఆదా చేస్తుం ది. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అత్యంత వేగంగా, సురక్షితంగా గమ్యస్థానం చేరుకునేలా ఈ రోడ్డుకు రూపకల్పన జరిగింది. క్వాంటమ్ వ్యాలీ, ఐటీ హబ్స్, లాజిస్టిక్స్, మౌలికవసతుల ప్రాజెక్టు లకు సరుకు రవాణా ఎంతో ముఖ్యం. సీడ్ యాక్సెస్ రోడ్ల ద్వారా రవాణా ఖర్చులు తగ్గి పెట్టుబడులు తరలిరావడానికి మార్గం సుగ మమవుతుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మితమవుతున్న రాజధాని మౌలికసదుపాయల్లో ఈ రహదారి నగరానికి తలమాని కంగా నిలవనుంది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అద్భుతమైన ఇంజనీరింగ్ ప్రమాణాలతో రూపుదిద్దుకుంది. ఈ సీడ్ యాక్సెస్ రోడ్డు అందుబాటులోకి రావడంతో రాజధాని కీర్తి నలుదిశలా వ్యాపించడమే కాకుండా..ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ సరికొత్త పరుగులు తీయనుంది.

**- నీరుకొండ ప్రసాద్**

చైతన్యరథం







## గిరిజన సంస్కృతి పరిరక్షణతోపాటు

# విద్య, ఉపాధికి సమప్రాధాన్యత

### *గిరిజన కళలకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడమే లక్ష్యం - గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం మల్లిఖార్జున నాయక్*

విజయవాడ (చైతన్య రథం): గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు, కళలు, నృత్య రీతులను పరిరక్షించడంతో పాటు గిరిజన విద్యార్థులు విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా రాష్ట్ర ప్రభుత్వం సమప్రాధాన్యత ఇస్తోందని గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం. మల్లిఖార్జున నాయక్ తెలిపారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన సాంస్కృతిక పరిశోధన మరియు శిక్షణ మిషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం-2026లో భాగంగా రెండో రోజు ట్రైబల్ డాన్స్ ఫెస్టివల్, ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన కళాకారులు తమ సంప్రదాయ నృత్యాలు, కళారూపాలను ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం మల్లిఖార్జున నాయక్ మాట్లాడుతూ.. గిరిజన సంస్కృతిని కాపాడుకుంటూనే ఆధునిక విద్యను అభ్యసించడం ద్వారా గిరిజనుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గురుకుల విద్యాలయాలు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. గిరిజన కళలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామన్నారు.

థింసా నృత్యానికి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడంలో గిరిజన సంక్షేమ శాఖ చేసిన కృషిని ఆయన అభినందించారు. మిగిలిన గిరిజన నృత్యాలు, కళారూపాలు, కళాకారులకు కూడా అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకురావడానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. గిరిజన పరిశోధనా సంస్థ ద్వారా రాష్ట్రంలోని గిరిజన కళాకారుల పూర్తి వివరాలతో కూడిన డేటాబేస్ రూపొందించడంతో పాటు, వారి సంప్రదాయ సంగీత వాయిద్యాలను సేకరించి భద్రపరుస్తామని తెలిపారు. వర్ధమాన కళాకారులు, శిక్షకులకు అవసరమైన శిక్షణ అందించి వారి ప్రతిభను ప్రోత్సహిస్తామని వెల్లడించారు. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహకారంతో గిరిజన సాంస్కృతిక విభాగాన్ని మరింత బలోపేతం చేసేందుకు పలు కార్యక్రమాలను రూపొందిస్తున్నామని చెప్పారు. కూచిపూడి, భరతనాట్యం వంటి సంప్రదాయ కళలకు లభిస్తున్న ప్రాధాన్యతతో సమానంగా గిరిజన నృత్య రీతులకు కూడా గుర్తింపు, ప్రోత్సాహం కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.



**గిరిజన సంస్కృతి, అభివృద్ధికి అనేక కార్యక్రమాలు**

గిరిజన సాంస్కృతిక పరిశోధన మరియు శిక్షణ మిషన్ డైరెక్టర్ డా. మందారాణి స్వాగత ఉపన్యాసం చేస్తూ.. గిరిజనుల అభివృద్ధి, సంస్కృతి పరిరక్షణ కోసం గిరిజన సంక్షేమ శాఖ, ట్రైబల్ రీసెర్చ్ మిషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. 2024లో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆమోదించిన నిధులతో విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు, ఉపాధి రంగాలపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్ (మైసూర్) భాగస్వామ్యంతో ఆరు గిరిజన భాషల్లో ప్రైమర్లు, నిఘంటువులను ఈ-మాడ్యూల్స్ రూపంలో రూపొందిస్తున్నామని తెలిపారు.

సికిల్ సెల్ వ్యాధిపై గిరిజన భాషల్లో అవగాహన మాడ్యూల్స్ రూపొందించి ఐటీడీఏలకు అందించామని చెప్పారు. పీఎం-జన్మన్ పథకం కింద మౌలిక వసతులపై అధ్యయనానికి కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపిందన్నారు. టెర్రకోట, క్లే మోడలింగ్, వెదురు ఉత్పత్తులు, పూసల తయారీ తదితర రంగాల్లో గిరిజనులకు ఉపాధి శిక్షణలు అందిస్తున్నామని తెలిపారు. గతంలో జాతీయ ఖేల్ మహోత్సవ్ నిర్వహించడంతో పాటు భోగాపురం వద్ద భారీ స్థాయిలో నిర్వహించిన థింసా నృత్య ప్రదర్శన గిన్నిస్ వరల్డ్ రికార్డును సాధించిందని గుర్తుచేశారు.

**గిరిజన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు విద్యే బలమైన ఆయుధం**

గురుకులాల కార్యదర్శి గౌతమి మాట్లాడుతూ.. ఆదివాసీల సంస్కృతి, కళలు వారి జీవన విధానంలో అంతర్భాగంగా ఉన్నాయని అన్నారు. వారి ఉజ్వల భవిష్యత్తుకు విద్యే అత్యంత శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. గురుకులాల ద్వారా విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే గురుకులాల్లో అడ్మిషన్లు 10 శాతం పెరిగాయని, వచ్చే ఏడాది వాటిని 25 శాతానికి పైగా పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. విద్యార్థుల ఉన్నత చదువులకు అవసరమైన శిక్షణ అందించేందుకు ఐఐటీ మద్రాస్, ఫిజిక్స్ వాలా వంటి సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామని తెలిపారు. విద్యతో పాటు హెల్త్ మానిటరింగ్ సిస్టమ్, పారిశుధ్య కార్మికుల నియామకం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గురుకులాల్లో చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

**గిరిజన కళలకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలి**

గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎస్. భార్గవి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని గొప్ప పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. 2024లో విజయవాడలో, 2025లో పాడేరులో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించామని గుర్తుచేశారు. అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు రావడంలో, థింసా నృత్యం గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, ప్రోత్సాహం ఎంతో కీలకమని పేర్కొన్నారు. థింసా, కొమ్ముకోయ, సవర ఆర్ట్, చెంచు చెంచాట, తప్పెటగుళ్లు, లంబాడీ తదితర గిరిజన కళారూపాలను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.

రాష్ట్రంలోని సుమారు 27 లక్షల మంది గిరిజనులకు విద్య, వైద్యం, ఉపాధి, రహదారులు, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. గిరిజనుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి కృతజ్ఞతలు తెలిపారు.

గిరిజన కళాకారుల సమగ్ర డేటాను రూపొందించి, ట్రైబల్ రీసెర్చ్ మిషన్ ద్వారా వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. యోగా తరహాలో గిరిజన నృత్యాలను కూడా పాఠశాల విద్యలో ఒక భాగంగా చేర్చి భావితరాలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 13,500 మంది విద్యార్థులు, 1,300 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొని సాధించిన గిన్నిస్ వరల్డ్ రికార్డు గిరిజనుల్లోని సహజ ప్రతిభకు నిదర్శనమని ఆమె ప్రశంసించారు. యానాది, నక్కల, చెంచు వంటి ప్రత్యేక గిరిజన తెగల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీఏసీ సభ్యులు రావుల కొండలు, ఎస్టీ సెల్ నాయకులు ధారూనాయక్, ట్రైకార్ ఎండీ మణికుమార్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ట్రైబల్ రీసెర్చ్ మిషన్ అధికారులు, గిరిజన కళాకారులు, విద్యార్థులు, కళాభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పేదరిక నిర్మూలనే కూటమి ప్రభుత్వ ధ్యేయం : మంత్రి కొండపల్లి



గజపతినగరం (చైతన్యరథం): పేదరిక నిర్మూలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగి స్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మదు పాడ గ్రామంలో రూ.57.30లక్షలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ఆదివారం ప్రారంభించారు. అలాగే ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించి, ప్రజల సమస్యను తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. జగన్ చేసిన అప్పులకు రాష్ట్రం 30 ఏళ్లు వెనుకబడిపోయిందన్నారు. మంత్రి నారా లోకేశ్ యువగళంలో చేసిన హామీల మేరకు 20లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన దిశగా రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావడానికి అహర్నిసలు పని చేస్తున్నారన్నారు. అనంతరం గ్రామానికి చెందిన రెడ్డి శ్రీనివాసరావుకు సీఎం రిలీఫ్ ఫండ్ 1లక్షా 50వేల చెక్కును అందజే శారు. అనంతరం పురిటిపెంట గ్రామంలో రూ.53లక్షలతో నిర్మించిన ఎంఆర్‌సీని ప్రారంభించారు. అనంతరం స్థానిక టీడీపీ కార్యాలయంలో యువతతో సమావేశం నిర్వహించి.. రానున్న ఎన్నికలపై దిశా నిర్దే శం చేశారు. డీఈవో యు.మాణిక్యంనాయుడు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మక్కువ శ్రీదర్, ఏఎంసీ చైర్మన్ పీవీవీ గోపాలరాజు, పీఏసీఎస్ చైర్మన్ లెంక బంగారునా యుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దసరా నాటికి ఆకివీడు రామాలయం... డిప్యూటీ స్పీకర్ ఆర్ఆర్ఆర్

ఏలూరు (చైతన్యరథం): పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంలోని ఆకివీడు పెదపేటలో నిర్మిస్తున్న రామాలయం నిర్మాణం దసరా నాటికి పూర్తి చేసేలా డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు చర్యలు తీసుకుంటున్నారు. రామాలయం నిర్మాణానికి ఉన్న న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయిననేపథ్యంలో ఆకివీడు రామాలయ నిర్మాణ పనులలో రఘురామకృష్ణరాజు వేగం పెంచారు. ఈ క్రమంలోనే సోమవారం సాయంత్రం ఆకివీడు రామాలయం ప్రాంగణాన్ని రఘురామ సందర్శించారు. ఆలయ పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ వివరాలను సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. రామాలయ నిర్మాణం కోసం కృష్ణ శిలతో శిలాకృతులను రూపొందించామన్న రఘురామ.. ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయన్నారు. శిలాకృతుల అమరికను ఆగస్టు 16వ తేదీన ప్రారంభిస్తామని.. ఆలయ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. అక్టోబర్ 20వ తేదీ విజయదశమి నాటికి ఆకివీడులో రామాలయాన్ని సిద్ధం చేయాలని సంకల్పించినట్లు రఘురామ వివరించారు. మరోవైపు దేవాలయానికి తూర్పు వైపున ఆనుకుని ఉన్న 9 సెంట్ల స్థలాన్ని ఆలయ అభివృద్ధి కోసం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఆలయ పునర్నిర్మాణ పనులలో భాగంగా ఈ స్థలాన్ని కూడా సుందరీకరించే ఆలోచనలో ఉన్నారు. మరోవైపు ప్రముఖ స్థపతి శివనాగిరెడ్డి ఆధ్వర్యంలో ఆకివీడు రామాలయం నిర్మాణం చేపడుతున్నారు. ఆలయ నిర్మాణం కోసం విరాళాలు కూడా సేకరించారు. కొన్ని శతాబ్దాల పాటు ఆలయం చెక్కుచెదరకుండా ఉండేలా కృష్ణ శిలతో ఆలయాన్ని నిర్మిస్తున్నారు. అయితే ఆలయ నిర్మాణాన్ని, అనుమతుల జారీని సవాల్ చేస్తూ కొంతమంది సుప్రీంకోర్టులో పిటిషన్లు వేయగా.. ఇటీవల న్యాయస్థానం ఆ పిటిషన్లు కొట్టివేసింది. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి రామాలయ నిర్మాణం చేపడుతున్నారని.. దీనిని అడ్డుకోవాలంటూ దాఖలైన పిటిషన్‌తో పాటుగా, అనుమతులు లేకుండా జరుగుతున్న ఆలయ నిర్మాణాన్ని అడ్డుకోవాలంటూ దాఖలైన పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. ఈ నేపథ్యంలో రామాలయ నిర్మాణ పనులలో వేగం పెంచారు. ఈ క్రమంలోనే అక్టోబర్ నెలలో వచ్చే విజయదశమి నాటికి నిర్మాణ పనులు పూర్తి చేసి రామాలయాన్ని భక్తుల కోసం సిద్ధం చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఆగస్టు 16 నుంచి శిలాకృతుల అమరిక ప్రారంభించనున్నారు.

## అర్హులందరికీ పింఛన్లు అందిస్తాం : ఎమ్మెల్యే కూన రవికుమార్

ఆమదాలవలస (చైతన్యరథం): అర్హులందరికీ పింఛన్లు అందిస్తామని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సోమవారం ఆమదాలవలస పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలో కొత్తగా మంజూరైన 50 స్పౌస్, రోల్‌బ్యాక్ పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఆధారంలేని కుటుంబాలకు పెన్షన్లు ఆర్థికంగా భరోసా కల్పిస్తాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.



ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

## చాగంటిపాడును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): ఉంగుటూరు మండలం చాగంటిపాడు గ్రామంలో నిర్వహించిన '2 ఏళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ గత రెండేళ్లలో ఎన్డీయే ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, గన్నవరం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. అనంతరం రూ.9.50 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాజకీయ విమర్శల కంటే అభివృద్ధి కార్యక్రమాలే ప్రజలకు మేలు చేస్తాయని అన్నారు. చాగంటిపాడు గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా కోరుతున్న తూర్పు డొంక రహదారి సమస్యను పరిష్కరించేందుకు రూ.50 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. గతంలో పలుమార్లు శంకుస్థాపనలు జరిగినా పనులు పూర్తి కాలేదని, ఈసారి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించే దశకు తీసుకొచ్చామని చెప్పారు. జల జీవన్ మిషన్ కింద వాటర్ ట్యాంక్ అభివృద్ధికి మరో రూ.50 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. గ్రామంలో మిగిలి ఉన్న 264 మీటర్ల సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ.18.65 లక్షలు ఆమోదించామని, అవి పూర్తయితే గ్రామంలో ప్రధాన రహదారి సమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయని తెలిపారు. ఇప్పటికే గ్రామంలో రూ.68 లక్షల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి రూ.40 లక్షలతో 152 విద్యుత్ స్తంభాల మార్పిడి చేపట్టామని, గ్రామస్తులు కోరిన బోర్‌వెల్ ఏర్పాటు కోసం అధికారులకు ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. ఒక ప్రాంతంలో ఉన్న డ్రైనేజీ సమస్యను కూడా త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో పరిశుభ్రత నిర్వహణలో అధికారులు, సచివాలయ సిబ్బంది బాగా పనిచేస్తున్నారని అభినందించారు. చాగంటిపాడు తనకు ఎంతో ప్రత్యేకమైన గ్రామమని, గత ఎన్నికల్లో 327 ఓట్ల మెజారిటీ ఇచ్చి అండగా నిలిచిన ప్రజల విశ్వాసాన్ని ఎప్పటికీ మరవలేనని అన్నారు. గన్నవరం నియోజకవర్గంలో కూటమికి అత్యధిక శాతం మద్దతు తెలిపిన గ్రామాల్లో చాగంటిపాడు ఒకటని పేర్కొన్నారు. అధిక విద్యుత్ బిల్లుల సమస్యను ఎదుర్కొంటున్న కుటుంబాలు సౌర విద్యుత్ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

### ●ఆపన్నులకు అండగా సీఎం సహాయ నిధి : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక




కురుపాం (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబాలకు అందించి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గం గుమ్మలక్ష్మీపురం మండలంలోని కురుపాం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నాడు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జియ్యమ్మవలస మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన తాడెల సాయికుమార్‌కు రూ.44,276, చినమేరంగి గ్రామానికి చెందిన బెహరా రామ శంకర పాత్రోకు రూ.79,258, గరుగుబిల్లి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన ఎజ్జల సంతోష్‌కు రూ.60,734 విలువైన చెక్కులను అందించారు. అనారోగ్యం, వైద్య చికిత్స వంటి కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరికి, ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డొంకాడ రామకృష్ణ, జియ్యమ్మవలస మండల కన్వీనర్ జోగి భుంజగరావు, తదితరులు ఉన్నారు.

## వేమూరులో రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): బూతుమల్లి గ్రామ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని, ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు అన్నారు. రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం.. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన వేమూరు మండలంలోని బూతుమల్లి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన తల్లికి వందనం, మహిళా శక్తి, అన్నదాత సుఖీభవ, దీపం–2, ఎన్టీఆర్ భరోసా, సూపర్ సిక్స్ తదితర సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రూ.92 లక్షల వ్యయంతో నిర్మించిన 900 మీటర్ల సీసీ, బీటీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం, గ్రామాల సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. బూతుమల్లి గ్రామంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ ప్రతి కుటుంబానికి భరోసా ఇస్తున్నాయని తెలిపారు.

## కనిగిరి టీడీపీలో చేరికలు... ఆహ్వానించిన ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



కనిగిరి (చైతన్యరథం): హెచ్‌ఎంపాడు మండలం వీర్రాంపురం గ్రామానికి చెందిన 13 వైకాపా కుటుంబాలు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరాయి. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో కనిగిరి అమరావతి మైదానంలో టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ.. టీడీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రాబోయే రోజుల్లో కనిగిరి నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి లోకేష్ సహకారంతో మరింత ముందుకు తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతలపాడు మండల టీడీపీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, నాయకులు కోటపాటి శేషయ్య, చీకటి వెంకటసుబ్బయ్య, తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

## ఏపీలో 45,440 సూక్ష్మ పరిశ్రమలకు పీఎంఈజీపీ ద్వారా అండ

● రాజ్యసభలో ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నకు కేంద్రం వివరణ



న్యూఢిల్లీ / కాకినాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం ద్వారా సూక్ష్మ పరిశ్రమల స్థాపన, ఉపాధి కల్పన, రుణ సదుపాయాలు, మార్కెట్ అవకాశాలపై రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు సోమవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ కీలక వివరాలు వెల్లడించింది. కేంద్ర ఎంఎస్‌ఎంఈ శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే రాజ్యసభలో సమాధానం ఇస్తూ, 2008-09 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో పీఎంఈజీపీ కింద 45,440 సూక్ష్మ పరిశ్రమలకు సహాయం అందించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా పీఎంఈజీపీని మరింత బలోపేతం చేసేందుకు తయారీ రంగంలో గరిష్ట ప్రాజెక్టు వ్యయ పరిమితిని రూ.25 లక్షల నుంచి రూ.50 లక్షలకు, సేవల రంగంలో రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచినట్లు కేంద్రం వెల్లడించింది. అలాగే, ఔత్సాహికులకు Entrepreneurship Development Programme (EDP) శిక్షణ అందించడం, సాంకేతిక అభివృద్ధి మరియు విస్తరణ కోసం అర్హత కలిగిన యూనిట్లకు అదనపు ఆర్థిక సహాయం అందించడం వంటి చర్యలు చేపట్టినట్లు తెలిపింది. పీఎంఈజీపీ యూనిట్లకు మార్కెట్ విస్తరణ, డిజిటల్ విశ్వసనీయత పెంపు కోసం MSME TEAM కార్యక్రమం, ఆన్‌లైన్ మార్కెటింగ్ కోసం e-Khadi పోర్టల్, రుణ దరఖాస్తుల ప్రక్రియను సులభతరం చేసేందుకు PMEGP పోర్టల్, జన సమర్థ్ పోర్టల్ వంటి డిజిటల్ వేదికలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కేంద్రం వివరించింది. బ్యాంకర్ల సమీక్ష సమావేశాలు, హెల్ప్‌డెస్క్‌లు, అవగాహన కార్యక్రమాలు, శిక్షణా సంస్థలు మరియు బ్యాంకులతో సమన్వయం ద్వారా పథకం ప్రయోజనాలను మరింత మంది యువత, ఔత్సాహికులకు చేరువ చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

# సామాజిక భద్రతలో ఏపీ దేశానికే ఆదర్శం

●సంక్షేమం-అభివృద్ధి ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

●క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలి: దేవినేని ఉమా



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన యూనిట్ ఇన్‌చార్జిల శిక్షణ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనిట్ ఇన్‌చార్జిలకు పార్టీ సంస్థాగత నిర్మాణం, కమిటీల విధులు, బాధ్యతలు, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. పార్టీకి బూత్, యూనిట్ ఇన్‌చార్జిలే క్షేత్రస్థాయిలో కీలకమైన వారధులని, ప్రతి కార్యకర్తతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య అనుసంధానంగా పనిచేయాలని సూచించారు. ప్రతి ఇంటితో సంబంధాలు పెంచుకోవడంతో పాటు ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక భద్రతలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలుస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటోందన్నారు. పెన్షన్లు, మహిళా సంక్షేమం, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి--నైపుణ్య అవకాశాలు, పేదల సంక్షేమం వంటి అనేక రంగాల్లో ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. గత పాలనలో నిర్వీర్యమైన వ్యవస్థలను పునరుద్ధరిస్తూ అభివృద్ధి--సంక్షేమాన్ని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. రాష్ట్రాన్ని పెట్టుబడులకు, పరిశ్రమలకు, ఉపాధి అవకాశాలకు అనుకూలంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వాస్తవాలను వివరించడంతో పాటు ప్రతిపక్షాల అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టడంలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సాంకేతికత, సోషల్ మీడియాను సమర్థంగా వినియోగిస్తూ పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ విజయాలను ప్రతి కుటుంబానికి చేరవేయాలని సూచించారు. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, యువనేత నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని దేవినేని ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు.

## తోట్లవల్లూరు-బద్రిరాజుపాలెం చిన్న కట్ట రోడ్డు అభివృద్ధి పనులకు శ్రీకారం

తోట్లవల్లూరు (చైతన్యరథం): తోట్లవల్లూరు నుంచి బద్రిరాజుపాలెం వెళ్లే సుమారు 2 కిలోమీటర్ల చిన్న కట్ట రోడ్డు అభివృద్ధి పనులకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. ప్రజల రాకపోకలకు ఎంతో ఉపయోగకరమైన ఈ చిన్న కట్ట రోడ్డు ప్రస్తుతం ఉన్న పరిస్థితిని మెరుగుపరిచి, ప్రయాణానికి అనువుగా తీర్చిదిద్దే పనులు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా రోడ్డుకు ఇరువైపులా పెరిగిపోయిన చెట్లు, పిచ్చి మొక్కలను తొలగించి రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రహదారిని అభివృద్ధి చేస్తున్నారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే తోట్లవల్లూరు, బద్రిరాజుపాలెం గ్రామాల ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయి. ఈ రహదారి అభివృద్ధి పనులకు రామినేని కుటుంబయ్య అందించిన సహకారం ప్రత్యేకంగా అభినందనీయమని వీరంకి వెంకట గురుమూర్తి తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## కైకలూరు విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



కైకలూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన సోమవారం కలిదిండి మండలంలో జరిగిన కైకలూరు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాజీమంత్రి, శాసనసభ్యులు జోనల్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశ ప్రాంగణంలో ఏర్పాట్లు పరిశీలించారు. అధినేత పార్టీ శ్రేణులందరితో ఎంతో ఆప్యాయంగా, ఆత్మీయతతో మాట్లాడిన తీరు నన్ను ఎంతగానో ఆకట్టుకుందని ప్రత్తిపాటి తెలిపారు. ఈ ప్రత్యేక సమావేశంలో పార్టీ జోనల్ కోఆర్డినేటర్‌గా నేనూ భాగస్వామిని కావడం ఎంతో సంతోషంగా అనిపించింది. అధినేత సమావేశానంతరం, కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనా విజయాలు, తిరుగులేని అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ టీడీపీ అధినాయకత్వం చేపట్టిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమ విజయంతం, త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలు, కూటమి పార్టీల సమన్వయం, పరస్పర సహకారంపై టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేయడం జరిగిందని ప్రత్తిపాటి తెలిపారు.

# తూర్పులో అభివృద్ధి వేగవంతం

●రూ.2 కోట్లతో డ్రైయిన్లు, మంచినీటి పైపులైన్ల నిర్మాణం

●శంకుస్థాపన చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): అభివృద్ధికి నూతన అధ్యాయం లిఖిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సోమవారం స్థానిక జామియా నగర్, అరుంధతి నగర్ ప్రాంతాల్లో అవుట్ ఫాల్ డ్రెయిన్, మంచినీటి పైపు లైన్ల నిర్మాణానికి రూ.2 లక్షలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ... నియోజకవర్గంలో డ్రెయిన్లు, రోడ్లు, మంచినీటి పైపు లైన్ల నిర్మాణం వేగవంతంగా చేపడుతున్నామని తెలిపారు. అందులో భాగంగా జామియా నగర్‌లో రూ.1.50 లక్షలతో అవుట్ ఫాల్ డ్రెయిన్ నిర్మించబోతున్నామని చెప్పారు. అరుంధతి నగర్, మంగళదాస్ నగర్, అంబేద్కర్ నగర్, రాజగోపాల్ నగర్ ప్రాంతాలను కలుపుతూ రూ.50 లక్షలతో మంచి నీటి పైపు లైను ఏర్పాటు చేస్తామన్నారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పదేళ్ళ వెనక్కి వెళ్లిందని విమర్శించారు. ప్రధాన ప్రాంతాల్లో సైతం రోడ్లు నిర్మాణం చేపట్టిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మారుమూల కాలనీలకు మంచినీళ్లు కూడా అందించలేదని మండిపడ్డారు. సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో రూ.350 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. వంద కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు.

## కొండంత అండగా కార్యకర్తల సంక్షేమ నిధి : ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



దెందులూరు (చైతన్యరథం): కార్యకర్తలకు తెలుగుదేశంపార్టీ కొండంత అండగా నిలుస్తుందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన టీడీపీ కార్యకర్తకు రూ.5 లక్షల సభ్యత్వ భీమా ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అందజేశారు. నియోజకవర్గానికి చెందిన గురజాల సురేష్ అనే పెదవేగి మండలం బాపిరాజుగూడెంకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారు. కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి మంజూరైన రూ.5 లక్షల భీమా పరిహారాన్ని సోమవారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ముఖ్య ఉద్దేశమని, ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం కోసమే నారా లోకేష్ పార్టీ సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడంతో పాటు కార్యకర్తల పిల్లల చదువుల కోసం వారి అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేతి వృత్తుల వారందరు శ్రమైక జీవన సౌందర్యానికి ప్రతీకలు : వై.వీ.బీ రాజేంద్రప్రసాద్




ఉయ్యూరు (చైతన్యరథం): ఉయ్యూర ఏపీ ఎన్జీఓ హోమ్‌లో ఆటో వర్కర్స్ అండ్ బ్యాటరీస్, టైర్స్ రంగానికి చెందిన యూనియన్ నాయకుల ఆత్మీయ సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ వై.వీ.బీ రాజేంద్ర ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టూ వీలర్స్ మెకానిక్స్, ఆటోమొబైల్ ఇండస్ట్రీకి చెందిన వాళ్లందరూ కూడా శ్రీశ్రీ గారు చెప్పినట్లు శ్రమైక జీవన సౌందర్యానికి ప్రతీకలు. ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి వరకు కూడా ఎంతో కష్టపడి, మరి ఆయిల్ లో, ఆ బురదలో, మట్టిలో దాదాపు కలిసిపోయి చేతులకి, ఒంటికి, బట్టలకి ఆ ఆయిల్ మరకలు పులుముకుని, ఎంతో కష్టపడి మన వెహికల్స్ అన్నింటినీ కూడా రిపేర్ చేస్తూ ఉంటారు. మన ఉయ్యూరులోనే దాదాపు 100 మంది ఉన్నారు. భవిష్యత్తులో టెక్నాలజీ మారుతోంది. ఇకముందు ఓల్డ్ టెక్నాలజీ పోయి అంతా ఏఐ యుగం, ఎలక్ట్రానిక్ యుగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రానిక్ వెహికల్స్ వస్తున్నాయి. ఆ నూతన టెక్నాలజీకి అప్‌గ్రేడ్ అయ్యి, వీళ్లందరూ కూడా వాళ్ల వాళ్ల పనుల్లో విజయవంతం కావాలని, దానికి సంబంధించిన ఏ విధమైన సహాయ సహకారాలు అందించడానికైనా సరే ఎల్లవేళలా వాళ్ల సోదరుడిగా తాను సిద్ధంగా ఉంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు రాజేంద్రప్రసాద్‌ని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ ఫజులుల్ మజీద్, బైక్ మెకానిక్ యూనియన్ ప్రెసిడెంట్ అక్బర్ బాషా, యూనియన్ సెక్రటరీ అబ్దుల్ మాబూద్, తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు సయ్యద్ అజ్మతుల్లా మరియు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాల పనుల పురోగతిపై ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ సమీక్ష

**● ఆగష్టు 15వ తేదిన మొదటి ఫేజ్‌లోని టిడ్కో గృహా లబ్ధిదారులకు ఇళ్లు అందజేస్తామని హామీ**



జగ్గయ్యపేట (చైతన్యరథం): జగ్గయ్యపేట-బలుసుపాడు రోడ్డులో ఉన్న టిడ్కో గృహాల సముదాయం వద్ద మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడ్కో గృహాల సముదాయంలో జరుగుతున్న పనుల పురోగతిని ఎమ్మెల్యే పరిశీలించారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల పనులపై అధికారులతో సమీక్షించారు. పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ... ఆగస్టు 15వ తేదీన మొదటి ఫేజ్‌లో ఉన్న టిడ్కో గృహాల లబ్ధిదారులందరికీ ఇళ్లను అందజేయడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ... టిడ్కో గృహాల సముదాయంలో లబ్ధిదారులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు జగ్గయ్యపేట మున్సిపాలిటీ పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యంగా గృహాల పరిసర ప్రాంతాల్లో అవసరమైన వీధి దీపాలను మున్సిపాలిటీ తరపున ఏర్పాటు చేసి, రాత్రివేళల్లో కూడా ప్రజలకు భద్రతతో కూడిన వాతావరణం కల్పిస్తామని చెప్పారు. ఆగస్టు 15వ తేదీన టిడ్కో లబ్ధిదారులకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా పనులను సమన్వయంతో పూర్తి చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తెలిపారు.

## బాపట్ల రైల్వే స్టేషన్‌లో పునఃప్రారంభమైన లిఫ్ట్ సేవలు... ఎంపీ సూచనలతో సమస్య పరిష్కారం

బాపట్ల (చైతన్యరథం): బాపట్ల రైల్వే స్టేషన్‌లో నిలిచిపోయిన లిఫ్ట్ మరమ్మతు పనులు పూర్తయి, తిరిగి ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చింది. ఇటీవల నిర్వహించిన "డయల్ యువర్ బాపట్ల ఎంపీ" కార్యక్రమంలో ఒక ప్రయాణికుడు బాపట్ల రైల్వే స్టేషన్‌లో లిఫ్ట్ పనిచేయకపోవడం వల్ల వృద్ధులు, మహిళలు మరియు దివ్యాంగులు ప్లాట్‌ఫామ్‌లు మారేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. సమస్య తీవ్రతను గుర్తించిన లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ వెంటనే రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి, లిఫ్ట్ మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఎంపీ పిలుపునకు స్పందించిన రైల్వే అధికారులు వెంటనే రంగంలోకి దిగి, లిఫ్ట్ సమస్యను పరిష్కరించారు. ప్రస్తుతం లిఫ్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడంతో ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోయాయి.

## కార్పొరేషన్ ఎన్నికలకు టీడీపీ శ్రేణులు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి

**● ఓటర్ల జాబితాపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు**



విజయవాడ (చైతన్యరథం): సింగ్‌నగర్‌లోని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యుల కార్యాలయంలో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అధ్యక్షతన ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ... విజయవాడ కార్పొరేషన్ ఎన్నికలు అక్టోబర్ లేదా నవంబర్‌లో జరిగే అవకాశం ఉన్నందున పార్టీ శ్రేణులు ఎన్నికలకు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని సూచించారు. ఎన్నికలకు ఎప్పుడు నోటిఫికేషన్ వచ్చినా ఎదుర్కొనే విధంగా ప్రతి డివిజన్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఓటర్ల జాబితాపై ప్రత్యేక దృష్టి సరించలి, రాబోయే ఎన్నికల్లో ఓటర్ల జాబితా అత్యంత కీలకమని, ప్రతి డివిజన్‌కు సంబంధించిన ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి, ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరించాలని సూచించారు. మరణించిన వారి పేర్లు కొనసాగుతున్నాయా, చిరునామా మారిన ఓటర్ల వివరాలు సక్రమంగా ఉన్నాయా, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉన్నాయా, పొరపాటున ఎవరి ఓటైనా తొలగించబడిందా అనే అంశాలను పరిశీలించాలన్నారు, కొత్తగా అర్హత పొందిన ప్రతి ఒక్కరి ఓటును నమోదు చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ఒక్క ఓటును కూడా నిర్లక్ష్యం చేయకూడదని, ప్రతి డివిజన్‌లో ఓటర్ల సంఖ్య, పోలింగ్ బూత్‌ల వివరాలు, పార్టీ బలాబలాలపై నాయకులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కూటమి పార్టీలతో సమన్వయంతో ఎన్డీయే కూటమిలో భాగస్వాములైన బీజేపీ, జనసేన పార్టీలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల కార్యాచరణను రూపొందించుకోవాలని సూచించారు.

## కిసాన్ క్రెడిట్ కార్డులపై లోక్‌సభలో కేశినేని శివనాథ్ ప్రశ్నకు కేంద్రం సమాధానం

**●కేసీసీ రుణ పరిమితి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు**



న్యూ ఢిల్లీ / విజయవాడ (చైతన్యరథం) : కిసాన్ క్రెడిట్ కార్డుల అమలు, రైతులకు అందుతున్న రుణ సదుపాయాలు, సకాలంలో రుణాలు చెల్లించే రైతులకు ఇస్తున్న ప్రోత్సాహకాలు, అలాగే కేసీసీ రుణ పరిమితి పెంపుపై ఎంపీ కేశినేని శివనాథ్, ప్రశ్నకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సమాధానం ఇచ్చింది. 2026 ఆగస్టు 10న లోక్‌సభలో సమర్పించిన సమాధానంలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి పలు కీలక అంశాలను వెల్లడించారు.

కేంద్ర బడ్జెట్ 2024-25లో చేసిన ప్రకటనకు అనుగుణంగా, జన్ సమర్థ్ పోర్టల్ ద్వారా కిసాన్ క్రెడిట్ కార్డుల జారీ ప్రక్రియను మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో ప్రారంభించినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.అదేవిధంగా, ఉత్తరప్రదేశ్‌లో జన్ సమర్థ్ పోర్టల్ ద్వారా కేసీసీల జారీని పైలట్ ప్రాతిపదికన చేపట్టినట్లు వెల్లడించింది.ఈ రాష్ట్రాల్లో జన్ సమర్థ్ పోర్టల్ ద్వారా రైతులకు మంజూరు చేసిన KCCల రాష్ట్రాల వారీ, జిల్లాల వారీ వివరాలను అనుబంధం-1లో పొందుపరిచినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

**కేసీసీ రుణ పరిమితి రూ.5 లక్షలకు పెంపు**

కిసాన్ క్రెడిట్ కార్డు కింద రైతులు పొందే రుణ పరిమితిపై కూడా కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. 2025-26 కేంద్ర బడ్జెట్‌లో, కేసీసీ ద్వారా తీసుకునే రుణాల కోసం సవరించిన వడ్డీ రాయితీ పథకం కేసీసీ కింద రుణ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో కేసీసీ ద్వారా వ్యవసాయ కార్యకలాపాలకు రుణాలు పొందే రైతులకు అదనపు ఆర్థిక సౌలభ్యం కల్పించే అవకాశం ఏర్పడింది.

**రైతులకు మరింత ఆర్థిక సహకారం లక్ష్యం**

కిసాన్ క్రెడిట్ కార్డు వ్యవస్థ ద్వారా రైతులకు వ్యవసాయ అవసరాల కోసం సకాలంలో, సులభంగా రుణ సదుపాయం కల్పించడం కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యాల్లో ఒకటిగా ఉంది. సవరించిన వడ్డీ రాయితీ పథకం, సకాలంలో రుణం చెల్లించే రైతులకు ప్రోత్సాహకాలు, కేసీసీ రుణ పరిమితి పెంపు వంటి చర్యల ద్వారా రైతులపై ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.రైతులకు సంబంధించిన కేసీసీ రుణాలు, జన్ సమర్థ్ పోర్టల్ ద్వారా కార్డుల జారీ, రుణ పరిమితి పెంపు వంటి కీలక అంశాలను పార్లమెంటులో ప్రస్తావించడం ద్వారా రైతుల ఆర్థిక అవసరాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టిని ఆకర్షించారు.

## కూటమి పాలనలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు

**● విజయవాడలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న**



విజయవాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని స్థానిక ప్రజలు తెలిపారని మాజీ శాసనమండలి సభ్యులు పశ్చిమ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ బుద్ధా వెంకన్న తెలిపారు, సోమవారం 51 డివిజన్ వాగులో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు కొంచెం దుర్గారావు ప్రధాన కార్యదర్శి బెవర రవికుమార్, ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బుద్ధా వెంకన్న హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అందించే సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని ప్రజలు ఎంతో ఆనందంగా తెలుపుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పరిపాలనలో పెన్షన్లు, తల్లికి వందనం, ఫ్రీ బస్సు, ఉచిత గ్యాస్ తదితర పథకాలు అమలు కావడంతో సంతోషాలతో ఉన్నారని వ్యక్తపరిచారు. పర్యటనలో భాగంగా ఒక నాయి బ్రాహ్మణ సెలూన్ షాప్ దగ్గర షాపు యజమాని బుద్ధ వెంకన్నను ఆపి ఈ ప్రభుత్వం నారా చంద్రబాబునాయుడు మా సెలూన్ షాప్‌లకు 200 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇవ్వడం జరిగిందని, ప్రతినెల ఒక్క రూపాయి కూడా మేము బిల్లు కట్టుకోకుండా ఉపయోగించుకుంటున్నామని, ఇప్పుడు ఉన్నటువంటి ఎన్డీఏ గవర్నమెంట్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు, సీనియర్ మహిళా నాయకురాలు బంక నాగమణి, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుకాసి కిరణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు, ఈ ది నాగేశ్వరరావు, కుంచెం బాలకృష్ణ, వడిపిన రామచంద్రరావు, నవిరి మహేష్ పోతిన ధర్మారావు, షేక్ మదీనా, పుప్పాల దుర్గ, పొట్నూరి శేషు, గూడేల మాధవరావు, కోరగంజి వినోద్, కిలిమి నాగరాజు, గాబు నూకరాజు, కాకి సత్యనారాయణ, కొల్లి రాజు, శంకర్, వల్లెపు నాగరాజు, సగురుపిళ్ళా సోము, వడిసిలా అప్పారావు మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

**● ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో పట్టాభిరామ్, ఎమ్మెల్యే గద్దె**



విజయవాడ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇంటింటికీ తెలుగుదేశం- 2 ఏళ్ల నమ్మకం' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. టీటీడీ అధికార ప్రతినిధి, స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామమోహన్‌రావుతో కలిసి విజయవాడ 13వ డివిజన్‌లో సోమవారం ఉదయం ఇంటింటికి వెళ్లి ప్రజలను పలకరించారు. లక్ష్మీపతినగర్ టిఫిన్ బండి దగ్గర నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన ప్రగతిని, సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. పండుగ వాతావరణంలో సాగుతోన్న ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేతలు గడపగడపకు వెళ్లి, ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్త్రీశక్తి, తల్లికి వందనం, పింఛన్ పెంపు, రైతు సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, వివిధ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధుల వివరాలను తెలియజేసే ప్రచార పత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 'సూపర్ సిక్స్' హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేసినట్లు చెప్పారు. అనేక సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అందుతున్న ప్రయోజనాలను ఆయన వివరించారు. టీడీపీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పట్టాభిరామ్ పిలుపు ఇచ్చారు. కష్టపడిన ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని, అటువంటివారికి మంచి భవిష్యత్ ఉంటుందని పట్టాభిరామ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ ముమినేని ప్రసాద్, టీడీపీ నేత గద్దె ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యాయ సంఘ నాయకులు చలసాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కలిదుండి సీఎం చంద్రబాబు పర్యటనలో పాల్గొన్న గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

ఏలూరు (చైతన్యరథం): ఏలూరు జిల్లా కలిదిండి గ్రామంలో సోమవారం జరిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ముందుగా గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు ఎమ్మెల్యే రాము చేరుకున్నారు. అక్కడ ఉన్న మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారథి, కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్, సహచర ఎమ్మెలతో ఎమ్మెల్యే రాము కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం కలిదిండి చేరుకున్న సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే రాము స్వాగతం పలికారు. కలిదుండి తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన 22 ఏ పట్టాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాము, ప్రజా వేదిక సభలో పాల్గొన్నారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# అర్హులైన ప్రతి వెలిగొండ నిర్వాసితుడికి ప్రభుత్వం అండగా ఉంటుంది : ఎమ్మెల్యే కందుల



మార్కాపురం (చైతన్యరథం): వెలిగొండ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతంలోని యువత, రైతులకు మరింత మేలు జరుగుతుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ప్రాజెక్టు ద్వారా సాగునీటి వసతులు మెరుగుపడి వ్యవసాయ రంగానికి కొత్త ఊపునిచ్చే అవకాశం ఉందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసి రైతులను నిలువునా దగా చేశారని కానీ తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసి మూడు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఒక నెలలోపు వెలుగొండ సాగర్‌కు జలాలు ఇస్తామని అన్నారు. ఇకనైనా వైసీపీ నాయకులు యువతను రెచ్చగొట్టవద్దని హితవు పలికారు. వెలుగొండ ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులైన ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పెనుగొండతో పాటు ప్రాజెక్టు పరిధిలోని నిర్వాసిత గ్రామాల ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అర్హత కలిగిన ప్రతి నిర్వాసితుడికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పునరావాసం, పరిహారం, కేటాయించిన ప్లాట్లలో మౌలిక వసతులు తదితర అంశాలపై నిర్వాసితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వెలుగొండ ప్రజల తరఫున కూడా ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారికి అవసరమైన సహకారం అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# యువతను రెచ్చగొట్టేలా వైసీపీ నాయకుల తీరు

**●డీఎస్సీపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు : ఎల్.సి రమణారెడ్డి**



నెల్లూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేపట్టడాన్ని రాష్ట్రంలోని యువత స్వాగతిస్తున్న తరుణంలో వైసీపీ నాయకులు యువతలో విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం దారుణమని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎల్.సి రమణారెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం నెల్లూరు టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎల్.సి రమణారెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, 5,36,690 మంది అర్హత కలిగిన నిరుద్యోగ ఉపాధ్యాయులు పరీక్షకు హాజరు కాగా 148 రోజులలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఆన్‌లైన్ విధానంలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ పరీక్షను నిర్వహించి, ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ప్రతిభావంతులైన 15,941 మంది ఉపాధ్యాయులను సెలక్ట్ చేయడం జరిగిందన్నారు. పది నెలలు ఉపాధ్యాయ వృత్తిలో పనిచేస్తూ, ప్రతిభా పాఠాలను బోధిస్తూ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మమేకమై ఉన్న మా ఉపాధ్యాయుల మీద అసత్య మరియు నిరాధారమైన ఆరోపణలు, అసంబద్ధమైన పదజాలంతో, దుష్ప్రచారాలతో 300 పైగా హైకోర్టులో రిట్ పిటిషన్‌లు వేయించడమే కాక, నిరుద్యోగులను మోసం చేస్తున్నారని అన్నారు. వైసీపీ నాయకులు ఎన్ని అక్రమ కేసులు వేసినా హైకోర్టు కొట్టివేసిందని అయినా సిగ్గులేకుండా వైసీపీ నాయకులు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క సారిగా డీఎస్సీని ఏర్పాటు చేయడం చేతగానీ వాళ్లు కూడా నేడు కూటమిపై ఆరోపణలు చేస్తున్నారని, ఆరోపణలు చేయడం కాదని ఆధారాలు ఉంటే నిరూపించాలన్నారు.

# అర్జీలను వెంటనే పరిష్కరించాలి : ఎమ్మెల్యే థామస్



జీడీ నెల్లూరు (చైతన్యరథం): ఎస్.ఆర్.పురం మండలంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ లకు ఎక్కువ శాతం రెవెన్యూ సంబంధిత శాతం అర్జీలు వస్తున్నాయని, అందులో మండల స్థాయిలో పరిష్కరించగలిగిన అర్జీలను ఖచ్చితంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఎస్.ఆర్.పురం మండలంలో ఎంపిడిఒ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్థానిక జిడి నెల్లూరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ వి.యమ్ థామస్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ రాజేంద్రన్, డిఆర్ ఓ మోహన్ కుమార్, ట్రైనింగ్ కలెక్టర్ వెంకటేష్, చిత్తూరు ఆర్డిఓ శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం నాణ్యతగా ఉండాలని అయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. గడువు ముగిసేలోగా అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమం నందు ప్రజల నుంచి వివిధ సమస్యలపై 217 వినతులు స్వీకరించారు.

# వరద ముప్పుకు శాశ్వత పరిష్కారం... రూ.50కోట్లతో మారనున్న నెల్లూరు రూపురేఖలు

**● మన్సూర్ నగర్ వాసులకు తప్పనున్న వరద ముప్పు : డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్**



నెల్లూరు (చైతన్యరథం): నగరంలో వరద ముప్పునకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా డ్రైన్ల ఆధునీకీకరణ పనులు వేగంగా సాగుతున్నాయి. మూలాపేటలోని గచ్చు కాలువ పనులను డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ అధికారులతో కలిసి పరిశీలించారు. అభివృద్ధి పనుల వల్ల ఏ ఒక్క పేదవాడికీ ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని, ఒకవేళ ప్రత్యామ్నాయం అవసరమైతే పూర్తి పరిహారం చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు.. ఈ సందర్భంగా రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... మంత్రి నారాయణ ప్రత్యేక దృష్టి సారించి, నీటిపారుదల శాఖ మంత్రి మరియు ముఖ్యమంత్రితో మాట్లాడి 50 కోట్ల నిధులు మంజూరు చేయించి నెల్లూరు నగరంలోని 12 ప్రధాన కాలువల ఆధునీకీకరణ పనులు చేపట్టారని తెలిపారు. అందులో భాగంగా మూలాపేట ప్రాంతంలో 310 మీటర్ల పొడవైన గచ్చు కాలువ పనుల్లో ఇప్పటికే 210 నుండి 220 మీటర్ల పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. డ్రైన్ పనుల వల్ల ఇళ్లు దెబ్బతింటాయేమోనని స్థానిక పేద ప్రజలు ఆందోళన చెందడంతో, నారాయణ ఆదేశాల మేరకు ఇరిగేషన్, రెవిన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలన చేశామని... ఏ ఒక్క పేదవాడికి చిన్నపాటి ఇబ్బంది కూడా కలగకుండా పనులు పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఏదైనా సమస్య ఎదురైతే ఖచ్చితంగా వారికి ప్రత్యామ్నాయ పరిహారం చూపిస్తామన్నారు. గతంలో 7 నుండి 8 అడుగుల లోతు పూడికతో నిండిపోవడం వల్ల వర్షాలు వస్తే మన్సూర్ నగర్ అంతా మునిగిపోయి ఇళ్లలోకి నీరు చేరేదని, భవిష్యత్తులో అలాంటి పరిస్థితులు రాకూడదనే దూరదృష్టితోనే ఈ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ నాని, క్లస్టర్ ఇంచార్జ్ ప్రసాద్, కార్పొరేటర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రూ.17 కోట్లతో 168 అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీకారం

**● జెన్-జి యువతతో కలిసి ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి**



నెల్లూరు (చైతన్యరథం): రానున్న రోజుల్లో యువతరం ఆకాంక్షలు తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో ఆత్మీయ సమావేశాలు నిర్వహించి, యువత ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా స్థానిక శాసనసభ్యుడిగా పనిచేస్తానని నెల్లూరు రూరల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం రూ.17 కోట్ల వ్యయంతో 168 అభివృద్ధి పనులను జెన్-జి యువతతో కలసి ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ... యువతరాన్ని అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యులను చేయాలనే ఉద్దేశంతోనే జెన్ జీలతో కలిసి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. సోమవారం ఉదయం 27వ డివిజన్ ఏ.సి.సుబ్బారెడ్డి స్టేడియం వద్ద 17 కోట్ల వ్యయం, 168 అభివృద్ధి పనులను జెన్-జి నలుగురు విద్యార్థినీ, విద్యార్థులు లోకేశ్వరి, లక్ష్మీ జ్యోతి, హిరణ్ కుమార్, మౌర్యలతో కలిసి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఓ ఏడాది క్రితమే రామలింగాపురం అండర్ బ్రిడ్జి రోడ్డుని 15 ఏళ్ళ యువకుడి చేత ప్రారంభింపచేశామని, 26 నెలల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పూర్తైన, జరుగుతున్న, టెండర్లు పిలిచిన, టెండర్లు పిలవబోతున్న అభివృద్ధి పనుల విలువ అక్షరాలా రూ.857 కోట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెడనలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ... పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత



పులివెందుల: డీఎస్సీపై వైసీపీ నిర్వహించిన ర్యాలీలో ఆ పార్టీ కార్యకర్తలు కళాశాల విద్యార్థులు మాత్రమే ఉన్నారని టీడీపీ పులివెందుల ఇన్చార్జ్ బీటెక్ రవి అన్నారు. డీఎస్సీ రాసిన విద్యార్థులు ఎవరూ ఆ ర్యాలీలో లేరని చెప్పారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనర్ విద్యార్థులకు వైసీపీ కండువాలు వేసి ర్యాలీలు చేయడం బాధిస్తోందన్నారు. పులివెందులలో విద్యార్థులు ర్యాలీకి రాకపోతే కళాశాలలు నడవనివ్వబోమంటూ కొందరు వైకాపా నేతలు యాజమాన్యాలను బెదిరించారని ఆరోపించారు. వైసీపీ ఎంపీ అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ర్యాలీలో ఇలా చేయడమేంటని బీటెక్ రవి ప్రశ్నించారు.

# పెడనలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ... పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత



పెడన (చైతన్యరథం): పట్టణంలోని 2, 3వ వార్డుల్లో ఘనంగా నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ స్థానిక కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... ప్రతి ఇంటిని సందర్శించి గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ నిర్ణయాలను కరపత్రాల ద్వారా వివరించారు. అదే సమయంలో ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తున్నామని, ఇప్పటికే చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ మరియు చేనేత కార్మికులకు రూ.25 వేల ఆర్థిక సహాయం హామీని నెరవేర్చామని పేర్కొన్నారు. చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి అర్హత కలిగిన చేనేత కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికీ చేరేలా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, మహిళలు, యువత మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీ డీఎస్సీ డ్రామాపై టీఎన్ఎస్ఎఫ్ వీధి నాటకంతో కౌంటర్

**●గత ఐదేళ్లు నోటిఫికేషన్ ఇవ్వకుండా ఇప్పుడు నిరుద్యోగులపై ప్రేమ ఎందుకు జగన్ : కొట్టే హేమంత్**




తిరుపతి (చైతన్యరథం): డీఎస్సీ నోటిఫికేషన్‌పై వైసీపీ నేతలు చేస్తున్న రాజకీయ ప్రచారానికి కౌంటర్‌గా, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులకు జరిగిన అన్యాయాలను ప్రజలకు వివరించేందుకు టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తిరుపతి ఎం.ఆర్.పల్లి సర్కిల్ వద్ద వినూత్న వీధి నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు కొట్టే హేమంత్ రాయల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వీధి నాటకంలో రాజకీయ నాయకుల పాత్రలకు మాస్కులు ధరించి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, భూమన అభినయ్‌రెడ్డి, నారా లోకేష్, నారా చంద్రబాబునాయుడు తదితర పాత్రలను ప్రతీకాత్మకంగా ప్రదర్శించారు. అలాగే జడ్జి, లాయర్, నిరుద్యోగ యువత పాత్రలను ఏర్పాటు చేసి, డీఎస్సీ నియామక ప్రక్రియకు సంబంధించిన అంశాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వీధి నాటకం ద్వారా వివరించారు. 2019–2024 వరకు వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూసిన నిరుద్యోగులకు సరైన అవకాశాలు కల్పించలేని ప్రభుత్వం, గత ఐదేళ్లలో డీఎస్సీ నోటిఫికేషన్ గురించి పట్టించుకోకుండా ఇప్పుడు నిరుద్యోగులపై ప్రేమ ఎలా పుట్టుకొచ్చిందని టీఎన్ఎస్ఎఫ్ ప్రశ్నించింది. అదేవిధంగా, వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజకీయ ప్రత్యర్థులు, విద్యార్థులు మరియు ఉద్యమకారులపై కేసులు పెట్టిన తీరును, అనంతరం ఆయా కేసులపై న్యాయస్థానాల్లో జరిగిన పరిణామాలను కూడా ఈ వీధి నాటకంలో ప్రదర్శించారు. కోర్టుల తీర్పులు, న్యాయపరమైన అంశాలను ప్రతీకాత్మకంగా చూపిస్తూ ప్రజలకు వివరించారు. అదేవిధంగా తిరుపతి నగరానికి సంబంధించిన గంజాయి, డ్రగ్స్ సిండికేట్, మాఫియా వ్యవహారాలు, టీటీడీకి సంబంధించిన టిడిఆర్ బాండ్ల వ్యవహారం తదితర ప్రజా సమస్యలను కూడా వీధి నాటకంలో ప్రస్తావించారు. ముఖ్యంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా, డ్రగ్స్‌కు బానిసలుగా మారే పరిస్థితులు ఏర్పడుతున్నాయంటూ టీఎన్ఎస్ఎఫ్ నాయకులు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ అంశాలకు సంబంధించి అభినయ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి పాత్రలను ప్రతీకాత్మకంగా చూపిస్తూ నాటకంలో వివరించారు. గత ఐదేళ్లలో ఎదురైన సమస్యలను, అప్పటి రాజకీయ పరిస్థితులను ప్రజలకు గుర్తుచేస్తూ, డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూసిన వేలాది మంది నిరుద్యోగులను పట్టించుకోకుండా వదిలేసిన వైసీపీకి ఇప్పుడు అకస్మాత్తుగా నిరుద్యోగులపై ప్రేమ ఎందుకు పుట్టుకొచ్చిందని టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ప్రశ్నించారు. ఈ వీధి నాటక పాత్రను టీఎన్ఎస్ఎఫ్ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ అధ్యక్షుడు బిశాటి వెంకటేష్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్కే నాయుడు, విద్యార్థి సంఘాల నాయకులు హేమాద్రి తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో కూటమి విజయోత్సవ ర్యాలీ... పాల్గొన్న టీడీపీ శ్రేణులు

కుప్పం (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కుప్పం నియోజకవర్గంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ ఘనంగా జరిగింది. కుప్పం చెరువు కట్ట నుంచి ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వరకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీగా పాల్గొని ర్యాలీ నిర్వహించారు. కూటమి శ్రేణుల నినాదాలతో కుప్పం ప్రధాన రహదారులు సందడిగా మారాయి. ర్యాలీ అనంతరం ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు కుప్పం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని నాయకులు పేర్కొన్నారు.



గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అవినీతి, అక్రమాలు, విధ్వంసకర పాలనతో ప్రజలు విసిగిపోయారని కూటమి నాయకులు విమర్శించారు. ఆ పాలనకు ముగింపు పలికి అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనకు ప్రజలు మద్దతు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందన్నారు. కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. భారీ సంఖ్యలో ప్రజలు, కూటమి శ్రేణులు పాల్గొనడంతో విజయోత్సవ ర్యాలీ ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్డీఏ కుటుంబ సభ్యులు, అభిమానులు, ప్రజలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# పేదల ఆరోగ్యానికి అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే కందికుంట

**●50 మంది లబ్ధిదారులకు రూ.36.57 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత**



కదిరి (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజల ఆరోగ్య అవసరాలకు అండగా నిలుస్తూ, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ అందజేశారు. కదిరి పట్టణ ఆర్ అండ్ బి వసతి గృహం నందు నిర్వహించిన కార్యక్రమంలో కదిరి నియోజకవర్గానికి చెందిన 50 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.36,57,468 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద కుటుంబాలకు అనారోగ్యం, వైద్య చికిత్స ఖర్చులు ఆర్థికంగా భారంగా మారకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతోందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ CMRF ద్వారా ఆర్థిక సహాయం అందేలా తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పేదల వైద్య అవసరాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వేగంగా ఆర్థిక సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కదిరి నియోజకవర్గంలో ఇప్పటివరకు 654 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.5,49,45,785 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం విషయంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ, కదిరి నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించినందుకు లబ్ధిదారులు ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# మీ సమస్యలు పరిష్కరించి మీకు సేవ చేయడమే నా బాధ్యత : ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం (చైతన్యరథం): విద్యార్థుల భవిష్యత్తుకు తోడుగా ఉండి విద్యకు ప్రాధాన్యత కల్పించి వారికి మరింత ప్రోత్సాహం అందించడం కోసం సరైన రవాణా సౌకర్యం లేక పాఠశాలలకు నడుచుకుంటూ వెళ్తున్న గ్రామీణ ప్రాంతాల 9,10 తరగతి, ఇంటర్ విద్యార్థులకు కానుకగా సైకిళ్లు అందిస్తున్నామని గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి మధ్యాహ్న భోజనం పేరును కూడా జగన్ పేరుపెట్టుకుని, చివరికి గుడ్డు, గరిట, జగ్గుపై బొమ్మలు వేయించుకోవడమే కాకుండా పిల్లలకు ఇచ్చే బ్యాగు, పుస్తకాలు, బెల్టు, టై పై కూడా బొమ్మలు వేసుకుని రాజకీయం చేసాడని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. నేడు లక్ష్మంపల్లి గ్రామంలో స్థానిక నాయకులతో కలసి ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో పాల్గొని రెండేళ్ల సంక్షేమం, అభివృద్ధిని వివరించి, వారిని ఆప్యాయంగ పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామీణ విద్యార్థులకు ప్రోత్సాహక కానుకగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అందిస్తున్న సైకిళ్ల పంపిణీని శెట్టూరు మండలం లక్ష్మంపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించగా టీడీపీ మండల, స్థానిక నాయకులు ఎమ్ ఈ ఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందంతో కలసి పాల్గొని సైకిళ్లు విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ... విద్యార్థుల బంగారు భవిష్యత్తును అత్యుత్తమంగా తీర్చిదిద్దడం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అందులో భాగంగానే కార్పొరేట్ స్థాయిలో మౌళిక వసతులు కల్పించి అదే తరహాలో స్కూల్ యూనిఫామ్ దగ్గర నుంచి షూస్, బెల్ట్, బ్యాగ్, పుస్తకాలు అందించి, నాణ్యమైన సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తూ పాఠశాలలను బలోపేతం చేస్తున్నారని, రాష్ట్రానికి భోగాపురం ఒక వైభవని నేడు దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభం అవడం మన రాష్ట్రానికి గర్వకారణమని, అందరికి అమ్మవడి అని చెప్పి తీరా అందించే సమయానికి ఒక్క ఇంట్లో ఒక్కరికే ఇచ్చి వారి చదువులను తుంగలో తొక్కడన్నారు.కేవలం అమ్మవడి పథకం ద్వారా కేవలం 5500 కోట్లు అందించారని, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు తల్లిదండ్రుల బాధలు తెలుసుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంట్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్ చదివే విద్యార్థులు ఎంతమంది ఉంటే అందరికి తల్లికివందనం అందిస్తామని హామీ ఇచ్చి నేడు 10,190 కోట్లు కేటాయించి ప్రతి తల్లి ఖాతాకు జమ చేసి నిబద్ధత చాటుకున్నారని అందులో కూడా చాలీ చాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న 30,000 మంది అంగన్వాడీ ఉపాధ్యాయులకు అందించి కూటమి ప్రభుత్వం గొప్ప మనసు చాటుకుందని తెలిపారు. అంతే కాకుండా గతంలో విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేసి ఉపాధ్యాయులను బ్రాంది షాపుల వద్ద ఉంచారని అన్నారు. ఎన్నికల ముందు గ్రామాలకు వెళ్లిన సందర్భంలో చాలా చోట్ల విద్యార్థులు పుస్తకాల బ్యాగులు మోసుకుని నడుచుకుంటూ రావడం చుసి బాధ కలిగి అనాడే అనుకున్నా విద్యార్థులకు ఏదో ఒక రాకంగా వారి ఇబ్బందులు తొలగించాలని నిర్ణయించుకున్నానని నేడు వారికి సైకిళ్లు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని, వారికి అనవసరపు పనులకు కేటాయించకుండా చదువుకునేందుకు ఎక్కువ సమయం కేటాయించి వారి బంగారు భవిష్యత్తుకు బాసటగా నిలవాలన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కార్యాలయంలో మొబైల్ సేవలు ప్రారంభం




మడకశిర (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు, ప్రజలకు అవసరమైన సేవలను మరింత చేరువ చేసేందుకు మడకశిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మొబైల్ హెల్ప్‌లైన్ సేవలను ప్రారంభించారు. మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి కలిసి ఈ మొబైల్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు, ఇతర ప్రజా సమస్యలను నేరుగా ఎమ్మెల్యే కార్యాలయానికి తెలియజేసేందుకు ఈ సేవలు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. మడకశిర నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి కుటుంబానికి ఈ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను తెలియజేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజా హెల్ప్‌లైన్ నంబర్ 08493 – 293431 మడకశిర నియోజకవర్గ ప్రజలు ప్రజా సమస్యలు, అభ్యర్థనలు మరియు ఇతర అవసరాల కోసం పై హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించవచ్చు అని తెలిపారు.

ప్రవాసాంధ్ర

చైతన్యరథం

# లండన్‌లో మంత్రి నారాయణ బృందం పర్యటన

## అమరావతి ఐకానిక్ భవనాల తుది డిజైన్లపై ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్, హఫీజ్ కాంట్రాక్టర్స్, ఎల్‌అండ్‌టీ ప్రతినిధులతో చర్చ





**లండన్:** అమరావతిలో నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల తుది డిజైన్లపై చర్చించేందుకు రాష్ట్ర మంత్రి నారాయణ నేతృత్వంలోని అధికారుల బృందం లండన్‌లో పర్యటిస్తోంది. డిజైన్లు రూపొందించిన ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్ కార్యాలయాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్, హఫీజ్ కాంట్రాక్టర్స్, ఎల్‌అండ్‌టీ సంస్థల ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు. అమరావతిలో నిర్మిస్తున్న అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ టవర్ల వెలుపలి డిజైన్లపై ప్రధానంగా చర్చించారు. ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణ పనుల తీరుతో పాటు భవిష్యత్తులో ఐకానిక్ భవనాల నిర్మాణ ప్రక్రియకు సంబంధించి ఆర్కిటెక్ట్‌లు, కన్సల్టెన్సీ, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో మంత్రి చర్చించారు.

అమరావతి అసెంబ్లీ భవనం పైభాగంలో నిర్మించనున్న ఎత్తైన టవర్ డిజైన్‌పై సుదీర్ఘంగా చర్చించారు. దీనిని అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించేలా డిజైన్ చేయడం, నిర్మాణ విధానాలకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. ఈ టవర్ ద్వారా అమరావతి రాజధాని ప్రాంతాన్ని వీక్షించేలా టూరిస్ట్ ప్రాంతంగా రూపొందించే అంశంపై కూడా చర్చించారు. అసెంబ్లీ భవనం పైభాగంలో నిర్మించనున్న టవర్ నిర్మాణానికి సంబంధించి ఎల్‌అండ్‌టీ సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. టవర్ నిర్మాణానికి సంబంధించిన డిజైన్, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలను ప్రజెంటేషన్‌లో వివరించారు.

అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ టవర్ల వెలుపలి డిజైన్లపై కూడా సమావేశంలో చర్చించారు. ప్రస్తుతం నిర్మాణాలు జరుగుతున్న తీరుకు అనుగుణంగా డిజైన్ల విషయంలో అవసరమైన సూచనలను ఎప్పటికప్పుడు చేయడం, నిర్మాణ దశలను బట్టి డిజైన్లకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్ ప్రతినిధులతో మంత్రి చర్చించారు. అమరావతి ఐకానిక్ భవనాల నిర్మాణాలు జరుగుతున్న తీరుపై సమీక్షించారు. ప్రస్తుతం చేపడుతున్న నిర్మాణ ప్రక్రియతో పాటు భవిష్యత్తులో చేపట్టాల్సిన నిర్మాణ దశలపై ఆర్కిటెక్ట్‌లు, కన్సల్టెన్సీ ప్రతినిధులతో మంత్రి నారాయణ చర్చించారు. ఆయన వెంట సీఆర్డీఏ కమిషనర్ విజయరామరాజు, అదనపు కమిషనర్ అభిషేక్ కుమార్, చీఫ్ ఇంజినీర్లు వున్నారు.



## ఏపీఎన్ఆర్‌టీ గల్ఫ్ రీజినల్ కో-ఆర్డినేటర్

# వాసుదేవరావుకు ఘన సత్కారం

**సింగపూర్:** ఏపీఎన్ఆర్‌టీ గల్ఫ్ రీజినల్ కో–ఆర్డినేటర్ వాసుదేవరావు ముక్కెర్లను సింగపూర్‌లోని ప్రవాసాంధ్రులు ఘనంగా సత్కరించారు. జూరాంగ్ రీజినల్ ఏరియా పరిధిలోని బూన్‌లే పార్క్‌లో శ్రీకాకుళం జిల్లా పాలవలస పీఎస్‌ఏ ట్రస్టు ప్రతినిధి బాబూరావు, ఇతర సభ్యుల ఆధ్వర్యంలో ఈ వేడుక ఆత్మీయ వాతావరణంలో జరిగింది. పీఎస్‌ఏ ట్రస్టు ప్రతినిధి బాబూరావు మాట్లాడుతూ... వాసుదేవరావు గత 21 ఏళ్లుగా గల్ఫ్ దేశాల్లో నివసిస్తూ ప్రవాస భారతీయులకు, ముఖ్యంగా తెలుగు ప్రజలకు ఎనలేని సేవలందిస్తున్నారని కొనియాడారు. వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ముందుంటున్నారన్నారు. మన శ్రీకాకుళం జిల్లాకు చెందిన వ్యక్తి గల్ఫ్‌లో రీజినల్ కో– ఆర్డినేటర్‌గా కీలక బాధ్యతలు చేపట్టడం జిల్లా ప్రజలందరికీ ఎంతో గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. సత్కార గ్రహీత వాసుదేవరావు మాట్లాడుతూ... బూన్‌లే పార్క్‌లో బాబూరావు, ట్రస్టు సభ్యులు, కార్మిక సోదరులు తనపై చూపిన అభిమానం, చేసిన ఆత్మీయ సన్మానం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో పలువురు తెలుగు ప్రముఖులు, కార్మికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏపీ అభివృద్ధిలో ఎన్ఆర్ఐలు భాగస్వాములు కావాలి

## ఫ్రాన్స్ టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో మహేష్ పిలుపు




**పారిస్:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఎన్ఆర్ఐలు భాగస్వాములు కావాలని ఎన్ఆర్ఐ టీడీపీ నేత మహేష్ గనుపూరు పిలుపునిచ్చారు. పారిస్ నగరంలోని ప్రసిద్ధ ఈఫిల్ టవర్ వద్ద ఫ్రాన్స్ దేశ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ, పార్టీని విదేశాల్లో మరింత బలోపేతం చేయడం, సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. వేలాది మంది అభ్యర్థులు ఎంతోకాలం కష్టపడి చదివి డీఎస్సీ రాసి తమ ప్రతిభతో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించారని ఆయన గుర్తు చేశారు. అభ్యర్థుల కష్టాన్ని, ప్రతిభను రాజకీయ ప్రయోజనాల కోసం అవమానించడం సరికాదన్నారు. వాస్తవాలు తెలియకుండా తప్పుడు ప్రచారాలు చేయడం వల్ల అభ్యర్థుల కుటుంబాల్లో ఆందోళన నెలకొంటుందన్నారు.

భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్రమోదీ అత్యంత వైభవోపేతంగా ప్రారంభించడం అభినందనీయమని మహేష్ గనుపూరు అన్నారు. ఇది ఉత్తరాంధ్రతో పాటు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక, పారిశ్రామిక, పర్యాటక రంగాల అభివృద్ధిలో కీలకంగా మారుతుందన్నారు. భోగాపురం నుంచి ప్యారిస్‌తో పాటు ఇతర ఐరోపా దేశాలకు నేరుగా విమాన సర్వీసులు ప్రారంభించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, విద్య శాఖ మంత్రి లోకేష్ చొరవ తీసుకోవాలని మహేష్ కోరారు. ఏపీలోని ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి యూరప్, అమెరికా, మధ్య ప్రాచ్య దేశాలకు వెళ్లే ప్రయాణికులకు నేరుగా అంతర్జాతీయ విమాన సౌకర్యం అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం, వ్యయం తగ్గడంతో పాటు వాణిజ్య సంబంధాలు కూడా మరింత బలపడతాయన్నారు. ప్రవాసాంధ్రుల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఎన్ఆర్ఐలకు అవగాహన కల్పించాలని నిర్ణయించారు. సమావేశంలో సంతోష్ పిల్లా, పవన్‌కుమార్ మాచా, పురంధర్ చౌదరి వేమూరి, హేమంత్ గెల్లి, వేదవ్యాస్ పువ్వాడ, చరణ్ చౌదరి దబ్బారా, తరుణ్ తేజ యారం, హనుమాన్ చౌదరి పరిటాల, చరిత్‌వంశీ గంట, మణికంఠ అమరేశ్వరపు, నన్నపనేని హరికిరణ్ చౌదరి, గోపి చందు పల్లపు, అరక్షి ఆకాశ్ కొల్లి, గోల్డెన్ బాబు ముvv్వ, మణికంఠ యెమినేని, అభినవ్ చౌదరి వెలివెల్లి, రామకాంత్ ఆదిగొప్పుల, భువనచంద్ర మోర్ల తదితరులు పాల్గొన్నారు.



# ఐర్లాండ్‌లో మెరిసిన తెలుగు యువతులు


## 'మిస్ ఇండియా యూనివర్స్ ఐర్లాండ్-2026' రన్నరప్‌లుగా నిఖిత, రాజరాజేశ్వరి

**డబ్లిన్:** ఐర్లాండ్ రాజధాని డబ్లిన్‌గ్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'మిస్ ఇండియా యూనివర్స్ ఐర్లాండ్–2026' పోటీల్లో తెలుగు యువతులు విజేతలుగా నిలిచారు. నమ్మిడి ఐర్లాండ్ ఈవెంట్ ఈవెంట్ ఆర్గనైజేషన్ నిర్వహించిన పోటీల్లో అక్కడ నివసిస్తున్న వివిధ రాష్ట్రాల భారతీయ యువతులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనగా కేరళకు చెందిన అనుమోల్ కిరీటాన్ని గెల్చుకుంది. ఖమ్మం జిల్లా వైరాకు చెందిన మాదినేని నిఖిత ప్రథమ రన్నరప్‌గా నిలవగా వరంగల్ జిల్లాకు చెందిన రాజరాజేశ్వరి ద్వితీయ రన్నరప్‌గా ఎంపిక య్యారు. నిఖితకు 1,000 యూరోలు, రాజరాజేశ్వరికి 750 యూరోలను నిర్వాహకులు అందజేశారు. 2022లో ఐర్లాండ్‌లో ఎమ్మెస్ పూర్తి చేసిన నిఖిత ఓ ప్రముఖ కనస్ట్రక్షన్ కంపెనీలో ఈవెంట్ మేనేజర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆమె తల్లి సునీత వైరా పురపాలక సంఘం కౌన్సిలర్‌గా వున్నారు.



# వెనక్కి తగ్గిన ట్రంప్?

**- 'అణు' అంశం లేకుండానే ఇరాన్‌తో డీల్**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో యుద్ధం విషయంలో మనసు మార్చుకుని వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. అణు ఒప్పందం లేకుండానే ఆయన యుద్ధాన్ని ముగించాలని భావిస్తున్నారని సమాచారం.

ఓవైపు తరిగిపోతున్న ఆయుధ నిల్వలు.. మరోవైపు ముంచుకొస్తున్న మధ్యంతర ఎన్నికలు.. ఇటు ఇరాన్‌తో ఎంతకీ తెగని చర్చలు.. వీటన్నింటి మధ్య అమెరికాలో ట్రంప్ సర్కార్ దిక్కుతోచని స్థితిలో పడింది. పశ్చిమాసియాలో సుదీర్ఘ యుద్ధంతో లాభం కంటే నష్టమే ఎక్కువ కన్పిస్తుండటంతో సొంత దేశంలోనే అధ్యక్షుడు ట్రంప్‌నకు తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. దీంతో యుద్ధం నుంచి బయటపడేందుకు అగ్రరాజ్యం మార్గాలు వెతుకుతోంది. ఈ క్రమంలో ఆది నుంచి పట్టుబట్టిన 'న్యూక్లియర్ డీలను సైతం పక్కనబెట్టేందుకు ట్రంప్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. అణు అంశాలు లేకుండానే టెహ్రాన్‌తో ఒప్పందం చేసుకోవాలని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా సంచలన కథనం ప్రచురించింది.

ఇరాన్ ఎలాంటి షరతులు లేకుండా హర్మూజ్ జలసంధిని పూర్తిగా అందుబాటులోకి తెస్తే ఆ దేశంతో ఒప్పందం కుదుర్చుకుందామని ట్రంప్ తన సన్నిహిత వర్గాలకు ప్రైవేటుగా చెప్పినట్లు సమాచారం. అణు డీల్ లేకుండానే ఈ యుద్ధాన్ని ముగించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఆయన పేర్కొన్నారట. శాంతి ఒప్పందం విషయంలో ఇటీవల అమెరికా-ఇరాన్ మధ్య జరిగిన చర్చలు ఫలించలేదు. మరోవైపు, పశ్చిమాసియాలో ఘర్షణలు ఎంతకాలమైనా కొనసాగించేందుకు టెహ్రాన్ సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలు వెలువడ్డాయి. ఈ పరిణామాల నేపథ్యంలోనే ట్రంప్ అణు ఒప్పందంపై వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది.

మరోపక్క హర్మూజ్ జలసంధిని తెరిచే విషయంలో ఇరాన్ తన డిమాండ్లను స్పష్టంగా చెబుతోంది. అమెరికా దిగ్బంధనాన్ని వెంటనే ఎత్తివేయడంతో పాటు ఈ ప్రాంతం నుంచి అగ్రరాజ్య దళాలు వెళ్లిపోవాలని టెహ్రాన్ డిమాండ్ చేసింది. యుద్ధాన్ని శాశ్వతంగా ముగించేవరకూ హర్మూజ్‌ను తెరవబోమని కరాఖండీగా చెప్పింది. ఇవన్నీ చర్చలకు అడ్డంకిగా మారాయి.

**ఎన్నికల ఎఫెక్ట్**

మరోవైపు, అమెరికాలో మధ్యంతర ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. ఈ ఏడాది నవంబరులో అక్కడ ఎన్నికలు జరగనున్నాయి. ఇక, హర్మూజ్లో నౌకల రవాణాకు అంతరాయం కొనసాగుతుండటంతో చమురు ధరలు దిగిరావట్లేదు. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని యుద్ధం నుంచి బయటపడాలని ట్రంప్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, బహిరంగంగా మాత్రం ఈ ఉద్రిక్తతలపై ట్రంప్ చేస్తున్న ప్రకటనలు భిన్నంగా ఉంటున్నాయి. తాజాగా ఓ మీడియాతో మాట్లాడుతూ... "ఇరాన్ తో చర్చల విషయంలో తొందరేం లేదు. మేం ప్రశాంతంగా ఉన్నాం. ఆ దేశంలో ద్రవ్యోల్బణం తీవ్రంగా ఉంది. వారి వద్ద సరిపడా నగదు లేదు' అని వ్యాఖ్యానించడం గమనార్హం.

# పశ్చిమాసియాలో ఇప్పటికీ 20కిపైగా యుద్ధనౌకలు



**- ఇరాన్‌కు అమెరికా సైన్యం హెచ్చరిక**

ఇరాన్‌తో పాక్షిక స్థాయి చర్చలు జరుగుతున్నాయని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఇరాన్‌ను అమెరికా సైన్యం మరోసారి హెచ్చరించింది. పశ్చిమాసియాలో ఇప్పటికీ 20కిపైగా యుద్ధనౌకలు సిద్ధంగానే ఉంచామని చెప్పింది. ఈ మేరకు యూఎస్ సెంట్రల్ కమాండ్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఇరాన్ దిగ్బంధనం అమల్లోకి వచ్చిన నాటి నుంచీ ఇప్పటివరకూ 55 కమర్షియల్ నౌకలను దారి మళ్లించామని, రెండింటిని కదలకుండా చేశామని చెప్పింది. మరో రెండు నౌకలపై తమ సిబ్బంది ఎక్కి దిగ్బంధనాన్ని కట్టుదిట్టంగా అమలు చేశామని పేర్కొంది. 'యూఎస్ఎస్ రాస్'పై మా నావికులు కట్టుదిట్టమైన పహారా కాస్తున్నారు. యూఎస్ఎస్ రాస్ సహా 20కి పైగా యుద్ధ నౌకలను అక్కడ మోహరించాము. కట్టుదిట్టమైన దిగ్బంధనాన్ని అమలు చేస్తున్నామని పేర్కొంది.

**తీవ్ర పరిణామాలే: ఇరాన్**

మరోవైపు, అమెరికాకు ఇరాన్ కూడా మళ్లీ తీవ్ర హెచ్చరికలు చేసింది. ఒకవేళ అగ్రరాజ్య సిబ్బంది తమ దేశంలో అడుగుపెడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆ దేశ బ్రిగేడియర్ జనరల్ అలీ జహన్ షాహీ హెచ్చరించారు. ప్రత్యర్థి చర్యలకు గట్టిగా బదులిస్తామన్నారు. హోర్ముజ్‌ను తెరవాలంటే తమ డిమాండ్స్‌కు అమెరికా అంగీకరించాల్సిందేనన్నారు.

# రష్యాపై ఉక్రెయిన్ భీకరదాడి

**- 13 మంది మృతి**

రష్యాపై ఉక్రెయిన్ పెద్ద డ్రోన్ దాడులకు పాల్పడింది. నాలుగేళ్ల క్రితం యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి మాస్కోపై కీవ్ చేసిన దాడుల్లో ఇదే అతిపెద్దదని స్థానిక మీడియా కథనాలు వెల్లడించారు. ఈ దాడుల్లో 13మంది ప్రాణాలు కోల్పోగా.. 75 మంది తీవ్రంగా గాయపడ్డారు. 21మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో సొంత పౌరులతో పాటు విదేశీయులు కూడా ఉన్నట్లు రష్యా వెల్లడించింది. 456 ఉక్రేనియన్ డ్రోన్లను కూల్చివేసినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. నిజ్నెకామ్స్ నగరంలోని చమురు శుద్ధి క్షేత్రం సహా పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్నట్లు కీవ్ ప్రకటించింది. ఈ ప్రాంతం రష్యా రాజధాని మాస్కోకు సుమారు 800 కిలోమీటర్ల దూరంలో ఉంది. పారిశ్రామిక ప్రాంతాలతో పాటు నివాస ప్రాంతాలను కూడా డ్రోన్లు తాకినట్లు అధికారులు తెలిపారు. దాడిలో టానెకో చమురు శుద్ధి కర్మాగారం కూడా దెబ్బతిన్నట్లు సమాచారం. దాడి సమయంలో చమురు శుద్ధి కర్మాగారం వద్ద మంటలు చెలరేగినట్లు రష్యా అధికారులు వెల్లడించారు.



కొంతకాలంగా రష్యాలోని ఇంధన మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్ డ్రోన్ దాడులు చేస్తోంది. రష్యా యుద్ధ సామర్థ్యానికి అవసరమైన ఇంధన సరఫరాపై ఒత్తిడి తీసుకురావడం ఈ దాడుల వెనుక వ్యూహంగా కనబడుతోంది. రష్యా సైనిక సామర్థ్యాన్ని తగ్గించే ప్రయత్నాల్లో భాగంగా ఆ దేశానికి కీలక ఆదాయ మార్గాలైన చమురు క్షేత్రాలపై దాడులు చేస్తున్నట్లు తెలిపింది.



**కీవ్‌పై విరుచుకుపడ్డ మాస్కో.**

సోమవారం రష్యా కూడా ఉక్రెయిన్లోని అనేక ప్రాంతాలపై భీకర దాడులు చేసింది. ఈ దాడుల్లో 5మంది ప్రాణాలు కోల్పోయారని.. అనేక నివాసాలు ధ్వంసమయ్యాయని కీవ్ సైనిక వర్గాలు వెల్లడించాయి. తమ దేశంలోని పలు ప్రాంతాలపై రష్యా 126 డ్రోన్లను ప్రయోగించిందని ఉక్రెయిన్ వైమానిక దళం తెలిపింది. దాదాపు పదివేల ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని పేర్కొంది.

## ఆందోళనకరంగా జో బైడెన్ ఆరోగ్యం



అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ఆరోగ్య పరిస్థితి ఆందోళనకంగా ఉంది. ఆయనకు క్యాన్సర్ మరింత విస్తరించిందని, చికిత్సలో తీవ్ర నొప్పితో బాధపడుతున్నారని ఆయన కుమారుడు హంటర్ బైడెన్ వెల్లడించారు. క్యాన్సర్ ఎముకలను దాటి ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపించిందని ఆయన తెలిపారు. బీబీసీ 'న్యూస్నైట్' కార్యక్రమానికి ఇచ్చిన ఇంటర్వ్యూలో హంటర్ బైడెన్ మాట్లాడుతూ.. శారీరకంగా జో బైడెన్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. అయితే ఈ వ్యాఖ్యలపై స్పందించేందుకు జో బైడెన్ ప్రతినిధి నిరాకరించారు. తనకు ప్రోస్టేట్ క్యాన్సర్ ఉన్నట్లు 2025 మేలో జో బైడెన్ వెల్లడించారు. అది దూకుడుగా వ్యాప్తి చెందే రకమని, అప్పటికే ఎముకలకు పాకిందని వైద్యులు గుర్తించినట్లు ఆయన కార్యాలయం తెలిపింది. అనంతరం ఆయన రేడియేషన్ చికిత్స, హార్మోన్ థెరపీ తీసుకుంటున్నట్లు సమాచారం.

## చమురు నౌకపై ఇరాన్ దాడి



హర్మూజ్‌లో మరోసారి తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తాయి. ఈ జల సంధిలో ప్రయాణిస్తున్న ఒక చమురు ట్యాంకర్ పై ఇరాన్ క్షిపణులతో దాడులు చేసింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ దాడుల్లో పక్కనే ఉన్న మరో చమురు నౌక కూడా స్వల్పంగా దెబ్బతిన్నట్లు అధికారులు వెల్లడించారు. అయితే ఇవి ఏ దేశానికి చెందిన ట్యాంకర్లు, సిబ్బంది ప్రాణాలతో ఉన్నారా లేదా అనే వివరాలు తెలియాల్సి ఉంది. హర్మూజ్ లోని జల మార్గాలపై ఒమన్, అమెరికా చర్చలు జరుపుతున్న వేళ ఈ దాడులు జరగడం గమనార్హం. మరోవైపు దక్షిణ ఇరాన్ గగనతలంలో చక్కర్లు కొడుతున్న అమెరికా ఎంక్యూ-9 డ్రోన్ ను ఇరాన్‌కు చెందిన ఐఆర్ జీసీ దళాలు కూల్చివేశాయని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి.

ఇదిలా ఉండగా.. సౌదీ అరేబియా-హూతీల మధ్య ఘర్షణలు కొనసాగుతున్నాయి. సౌదీ సైనికులే లక్ష్యంగా ఓడరేవుపై హూతీలు జరిపిన దాడుల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. ఇక, అరామ్‌కోకు చెందిన జాజన్ రిఫైనరీపైనా హూతీలు క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడ్డారు. ఈ ఘటన కారణంగా చమురుశుద్ధి కేంద్రం వద్ద భారీగా మంటలు చెలరేగాయి. దీంతో రిఫైనరీని తాత్కాలికంగా మూసివేశారు.

## చైనాలో 'డాల్ఫిన్' బీభత్సం

**- 10 లక్షల మందికిపైగా తరలింపు**



చైనా లో భారీ వర్షాలు, ఈదురు గాలులు బీభత్సం సృష్టిస్తున్నాయి. శక్తివంతమైన డాల్ఫిన్ తుపాను తీరాన్ని తాకడంతో ఆ ప్రాంతం వణుకుతోంది. భారీ వర్షాల కారణంగా కొండ చరియలు విరిగి పడటం, వరదలు పోటెత్తే ప్రమాదం ఉండటంతో తీరప్రాంత నగరాల్లోని దాదాపు 10లక్షల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. జెజియాంగ్ ప్రావిన్స్‌లో 1,500కు పైగా తాత్కాలిక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. షాంఘైలో 24 గంటల వ్యవధిలో దాదాపు 313 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. గత 150 ఏళ్ల చరిత్రలో ఇదే అత్యధిక వర్షపాతమని అధికారులు పేర్కొన్నారు. వందకు పైగా వీధులు జలమయం అవ్వడంతో ఇళ్లలోనే ఉండాలని ప్రజలకు సూచించారు. తుపాను కారణంగా షాంఘైలోని రెండు ప్రధాన విమానాశ్రయాల్లో 1,300కు పైగా విమాన సర్వీసులను రద్దు చేశారు. కొండచరియలు విరిగిపడడంతో అనేక ప్రాంతాల్లో రోడ్డు, రైలు మార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. చైనాలోని డాల్ఫిన్ తుపాను ప్రభావం తైవాన్, భారత్లపైనా పడే అవకాశం ఉన్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. దీనివల్ల చైనా సరిహద్దుల్లో ఉన్న భారత భూభాగంలోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపాయి.

# నాడు బీడు భూమి..నేడు సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్

**- నాటి బీసీసీఐ కార్యదర్శి జై షా కృషి**

ఒకప్పుడు బీడులా ఖాళీగా ఉన్న 40 ఎకరాల భూమి.. ఇప్పుడు ప్రపంచ స్థాయి క్రికెట్ మౌలిక సదుపాయాలకు చిరునామాగా మారింది. బీసీసీఐ ఆధ్వర్యంలో బెంగళూరులో ఏర్పాటైన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీఓఈ) వెనుక బీసీసీఐ మాజీ కార్యదర్శి, ఐసీసీ ప్రస్తుత ఛైర్మన్ జై షా పాత్ర అత్యంత కీలకం. కొంతకాలంగా ఆటగాళ్ల ఫిట్‌నెస్ గురించి సీఓఈ తరుచూ వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా బెంగళూరు సీఓఈను బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్, కార్యదర్శి దేవజిత్ సైకియా, ఇతర అధికారులు సందర్శించారు. సీఓఈ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అయితే 40 ఎకరాల బీడు భూమి నుంచి అత్యాధునిక సదుపాయాలతో కూడిన 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'గా రూపుదిద్దుకున్న తీరును దేవజిత్ సైకియా వివరించారు.

**అందరినీ ఒప్పించి.. వేగంగా పనులు**

సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్‌లోని



సభ్యులందరినీ జై షా ఒప్పించారని సైకియా తెలిపారు. అప్పటివరకు ఉన్న తాత్కాలిక నేషనల్ క్రికెట్ అకాడమీ వ్యవస్థకు స్వస్తి పలికి.. ఆధునిక సదుపాయాలతో కొత్త కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. పనులు ప్రారంభించేందుకు ముందు ఎన్నో న్యాయపరమైన సమస్యలు ఎదురయ్యాయి. జై షా స్వయంగా పలుమార్లు ఇక్కడికి వచ్చి ఆ అడ్డంకులను పరిష్కరించారు. భూమిని క్రమబద్ధీకరించాల్సి వచ్చింది. 40 ఎకరాల భూమి ఖాళీగా ఉండటంతో దానిని స్వాధీనం చేసుకునేందుకు చాలామంది ప్రయత్నించారు. అప్పుడు జై షా కృషి మరువలేనిది. చివరకు అన్ని సమస్యలను పరిష్కరించిన తర్వాత 2022 ఫిబ్రవరి 14న పనులు ప్రారంభించామని సైకియా తెలిపారు.

**రెండేళ్లలోనే భారీ మౌలిక సదుపాయాలు..**

నేషనల్ క్రికెట్ అకాడమీ నుంచి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు మారే ప్రక్రియలో భారత మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ కూడా కీలక పాత్ర పోషించారు. రాహుల్ ద్రవిడ్ భారత జట్టు ప్రధాన కోచ్‌గా వెళ్లిన తర్వాత.. అకాడమీ కార్యకలాపాల్లో కొనసాగింపు ఉండేలా జై షా, అప్పటి బీసీసీఐ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ తనను సంప్రదించారని లక్ష్మణ్ గతంలో వెల్లడించాడు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నిర్మాణంలో జై షా ప్రత్యక్షంగా చూపిన ఆసక్తిని కూడా లక్ష్మణ్ గుర్తుచేసుకున్నాడు. ఆర్కిటెక్ట్‌లు, ఎల్‌అండ్‌టీ ప్రతినిధులతో జరిగిన సమావేశాలకు హాజరవుతూ.. ప్రతి అంశాన్ని పర్యవేక్షించేవారని చెప్పాడు. దాదాపు రెండేళ్ల వ్యవధిలోనే మొత్తం మౌలిక సదుపాయాలు సిద్ధమయ్యాయి. జై షా చూపించిన ఆసక్తి, పట్టుదల ఇందుకు ప్రధాన కారణాల్లో ఒకటి అని లక్ష్మణ్ పేర్కొన్నాడు. 2022 ఫిబ్రవరి 14న ఈ నిర్మాణ పనులు ప్రారంభించగా.. 2024 నవంబర్‌లో సీఓఈ కార్యకలాపాలు మొదలైన సంగతి తెలిసిందే.




## కఠోర శ్రమతో టెస్ట్ జట్టులోకి రీ ఎంట్రీ!

భారత టెస్టు జట్టులోకి రెండేళ్ల తర్వాత సర్ఫరాజ్ ఖాన్ తిరిగి వచ్చాడు. శ్రీలంకతో ఆగస్టు 15 నుంచి ప్రారంభం కానున్న రెండు టెస్టుల సిరీస్‌కు టీమ్ మేనేజ్‌మెంట్ అతడిని ఎంపిక చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్ గాయం కారణంగా జట్టుకు దూరం కావడంతో సర్ఫరాజ్ ఖాన్‌కు అవకాశం దక్కింది. అయితే జట్టులో స్థానం కోల్పోయిన అతడు.. రీఎంట్రీ ఇవ్వడం వెనుక ఎంతో కఠోర శ్రమ ఉంది. ఏడాదిన్నరగా కశ్మీర్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకుంటూ.. ఏకంగా 17 కిలోల బరువు తగ్గాడు. అనూహ్యంగా జట్టులో చోటు సంపాదించుకున్న సర్ఫరాజ్.. ఈసారైనా నిరూపించుకుంటాడా? అనేది చూడాల్సి ఉంది.

ముంబైలో వర్షాల కారణంగా సరిగ్గా సాధన చేసే అవకాశం లేకపోవడంతో సర్ఫరాజ్ కశ్మీర్‌కు వెళ్లాడు. అక్కడ నెట్ బౌలర్లు, రాష్ట్ర జట్టు ఆటగాళ్లతో కలిసి గంటల తరబడి బ్యాటింగ్ సాధన చేశాడు. అంతేకాకుండా ముంబైలోని ఎంసీఏ ఇండోర్ సదుపాయంలో ఆస్ట్రోటర్ఫ్‌పై స్కిల్స్ ట్రైనింగ్ తీసుకున్నాడు. కుర్లాలోని ఎర్ర మట్టి పిచ్‌లపై స్పిన్‌ను ఎదుర్కొంటూ ప్రత్యేకంగా సాధన చేశాడు. ఐపీఎల్ తర్వాత ముంబై టీ20 లీగ్‌లోనూ సర్ఫరాజ్ ఆకట్టుకునే ఇన్నింగ్స్‌లు ఆడాడు. దీంతో తన ఆటను మెరుగుపరుచుకోవడంతో పాటు.. స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కొనేందుకు ప్రత్యేకంగా సిద్ధమయ్యాడు.

**స్పిన్ ఆడటంలో దిట్ట..**

సాయి సుదర్శన్ గాయం ఇంకా పూర్తిగా తగ్గకపోవడంతో సెలక్టర్ల ముందు సర్ఫరాజ్, రుతురాజ్ గైక్వాడ్, షేక్ రషీద్ పేర్లు పరిశీలనకు వచ్చాయి. వీరిలో స్పిన్‌ను సమర్థంగా ఎదుర్కొనే విషయంలో సర్ఫరాజ్ సరైన ఎంపికగా భావించారు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్ తర్వాత ప్రస్తుత భారత జట్టులో స్పిన్‌ను అత్యుత్తమంగా ఆడగల బ్యాటర్లలో సర్ఫరాజ్ ఒకడని జట్టు వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు ధ్రువ్ జురెల్ స్పిన్‌ను ఎదుర్కొనే విషయంలో ఇబ్బందులు పడుతున్నాడు. సర్ఫరాజ్‌కు స్వీప్‌తో పాటు రివర్స్ స్వీప్ ఆడే సామర్థ్యం ఉండటంతో శ్రీలంక స్పిన్ పిచ్‌లపై అతడు కీలకంగా మారే అవకాశం ఉంది. ప్రస్తుతం తిరిగి జట్టులో చోటు దక్కించుకున్న సర్ఫరాజ్.. శ్రీలంక స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య, తదితరులను ఎదుర్కొని తనను తాను నిరూపించుకోవాల్సి ఉంది.

## నేనైతే ఎప్పుడూ సిద్ధమే.. ఎంపిక సెలెక్టర్ల ఇష్టం

భారత జాతీయ జట్టు తరఫున ఆడేందుకు సదా సిద్ధంగానే ఉంటానని సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ అన్నాడు. 2027 వన్డే ప్రపంచ కప్ నేపథ్యంలో భువీని టీమిండియాలోకి తిరిగి తీసుకోవాలన్న డిమాండ్లు వినిపిస్తోన్న సంగతి తెలిసిందే. ఇటీవల ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున అద్భుత ప్రదర్శన చేసిన భువీ.. 28 వికెట్లు పడగొట్టి వరుసగా జట్టు రెండోసారి టైటిల్ సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ప్రస్తుతం బుమ్రా సహా భారత పేసర్లు పలువురిని గాయాల సమస్య వేధిస్తుండటంతో భువీని జట్టులోకి తీసుకోవాలన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆగస్టు 14 నుంచి జరగనున్న యూపీ టీ20 లీగ్‌లో భువీ లఖ్‌నవూ ఫాల్కన్స్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు.

ఈ లీగ్‌కు ముందు భువీ మాట్లాడుతూ.. 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆడే అవకాశంపై స్పందించాడు. జాతీయ జట్టు నుంచి పిలుపు వస్తే ఎందుకు వద్దంటాను? భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు ఎప్పుడూ సిద్ధమే. అయితే ఎంతమేర సిద్ధంగా ఉన్నానో కచ్చితంగా చెప్పలేను. నా పని క్రికెట్ ఆడటమే. అందుకే యూపీ టీ20 లీగ్‌లో ఆడేందుకు వచ్చా. మరో స్థాయికి వెళ్లాలనే ఉద్దేశంతో ఇక్కడి రాలేదు. ఐపీఎల్‌లోనూ జట్టు కోసం పరుగులు, వికెట్లు సాధించి మ్యాచ్‌లు గెలిపించాలనే ఉద్దేశంతోనే ఆడాను. ఎవరో ఏదో చెప్పారనో.. ఇంకా వేరే కారణాలతోనో ఇక్కడ ఆడటం లేదు. జాతీయ జట్టులో ఆడేందుకు ఎంత సిద్ధంగా ఉన్నానన్నది నా




చేతుల్లో లేదు. నన్ను ఎంపిక చేయాలా? వద్దా? అనేది సెలెక్టర్ల నిర్ణయం' అని భువీ స్పష్టం చేశాడు.

## రెండేళ్ల క్రితమే హెడ్ కోచ్‌గా అవకాశం



భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్ పదవిపై మాజీ క్రికెటర్, బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) హెడ్ వీవీఎస్ లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. 2023లోనే తనకు భారత జట్టు హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం వచ్చిందని.. అయితే వ్యక్తిగత కారణాలతో ఆ పదవిని స్వీకరించలేకపోయానని వెల్లడించాడు. సీఓఈని మరింత పటిష్ఠంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతోనే ఆ బాధ్యతల్లో కొనసాగాలని నిర్ణయించుకున్నట్లు తెలిపాడు.

టీమిండియా ఆటగాళ్లలో వరుసగా గాయాలు వెలుగు చూస్తున్న నేపథ్యంలో బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్, కార్యదర్శి దేవజిత్ సైకియా, ఇతర ఉన్నతాధికారులు ఆదివారం బెంగళూరులోని సీఓఈని సందర్శించాడు. ఆటగాళ్ల పునరావాసం, గాయాల నిర్వహణ కార్యక్రమాలపై లక్ష్మణ్‌తో సమీక్ష నిర్వహించాడు. అనంతరం లక్ష్మణ్, సైకియాతో పాటు బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్, ఇతర ఉన్నతాధికారులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడాడు. 2023లో నాకు టీమిండియా హెడ్ కోచ్‌గా అవకాశం వచ్చింది. కానీ వ్యక్తిగత కారణాల వల్ల ఆ బాధ్యతలు స్వీకరించలేకపోయాను. ఈ విషయంపై ఐసీసీ ఛైర్మన్ జై షాతో రెండుసార్లు మాట్లాడాను. ఆయన నా పరిస్థితిని అర్థం చేసుకున్నారు. బీసీసీఐ నాకు ఇచ్చిన స్వేచ్ఛతో నా ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే అవకాశం లభించింది. ఇప్పుడు దేవజిత్ సైకియా, ఇతర బీసీసీఐ అధికారులు కూడా అదే విధంగా సహకరిస్తున్నారు. మరో రెండేళ్లు సీఓఈ హెడ్‌గా కొనసాగాలని నిర్ణయించుకున్నాను. హెడ్ కోచ్ బాధ్యతలు తీసుకోకపోయినా.. ఇక్కడి నుంచి వెళ్లేలోపు సీఓఈకి పటిష్ఠమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తానని బీసీసీఐకి హామీ ఇచ్చాను. నిర్మాణం, విధివిధానాలు, ప్రోటోకాల్స్ అన్నింటినీ పక్కాగా ఏర్పాటు చేయడమే నా లక్ష్యం అని లక్ష్మణ్ వివరించాడు.

## లవ్లీనాకు ప్రధాని మోదీ ప్రశంసలు



కామన్వెల్త్ గేమ్స్ 2026 సందర్భంగా భారత మ్యాప్‌ను తప్పుగా ముద్రించడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన బాక్సర్ లవ్లీనా బోర్గోహెయిన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. గ్లాస్గోలోని ఓ రెస్టారెంట్‌లోని హ్యాండ్ టవల్స్‌పై జాతీయ పతాకంలో ఈశాన్య రాష్ట్రాలు కనిపించకపోవడాన్ని గమించిన లవ్లీనా.. వెంటనే సిబ్బందికి చెప్పి సరి చేయించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనను ప్రస్తావించిన మోదీ.. దేశం పట్ల ఆమెకున్న గౌరవాన్ని అభినందించారు. కామన్వెల్త్ గేమ్స్‌లో పతకాలు సాధించిన భారత అథ్లెట్లతో ప్రధాని మోదీ తన నివాసంలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో కేంద్ర క్రీడల మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, సహాయ మంత్రి రక్షా ఖడ్సే, భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉష, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లవ్లీనాను ఉద్దేశించి మోదీ సరదాగా.. 'ఏమైంది? రెస్టారెంట్ వాళ్లతో గొడవ పడుతున్నారట?' అని అడిగారు. దీనికి ఆమె నవ్వుతూ.. 'సర్.. కామన్వెల్త్ గేమ్స్‌లో మేం చాలా బాగా ఆడాం. చివరి రోజు కావడంతో అందరం సంతోషంగా వేడుక చేసుకుంటున్నాం. అక్కడ జాతీయ పతాకాన్ని తప్పుగా ముద్రించి పెట్టారు. అది నాకు నచ్చలేదు. అందుకే రెస్టారెంట్ సిబ్బందికి మర్యాదగా చెప్పాను. వాళ్లు కూడా వెంటనే దాన్ని సరిచేశారు' అని వివరించింది. కాగా లవ్లీనా చర్యను మోదీ అభినందించారు. 'గేమ్స్ పూర్తయ్యాయి. మీరు విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంటున్న సమయంలో కూడా ఆ మ్యాప్ ప్రాముఖ్యాన్ని గుర్తించడం గొప్ప విషయం. గెలుపు సంబరాల్లోనూ దేశ ప్రతిష్ఠను గుర్తించి అభ్యంతరం వ్యక్తం చేయడం సామాన్యమైన విషయం కాదు. చాలా కాలం పాటు ప్రజలు దాన్ని గుర్తుంచుకుంటారు' అని ప్రశంసించారు.

# విద్యార్థుల నిరసనలపై చర్చకు సిద్ధమే

- **హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇస్తారు**
- **పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు**



దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనలు, వారిపై పోలీసు చర్యలపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ అంశంపై ఉద్యమించిన విద్యార్థులపై పోలీసుల అనుచిత తీరుపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా వివరణ ఇవ్వాలనే డిమాండ్‌పై ప్రతిపక్షాలు పార్లమెంటు ఉభయ సభలను స్తంభింపజేస్తున్నాయి. ఈ క్రమంలో కిరణ్ రిజిజు సోమవారం కీలక ప్రకటన చేశారు. విద్యార్థుల ఉద్యమానికి సంబంధించిన ప్రతి అంశంపైనా చర్చించేందుకు కేంద్రం సిద్ధమేనని ఆయన సోమవారం తెలిపారు. విద్యార్థుల నిరసనలు, పోలీసు చర్యలపై లోక్‌సభలో చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా దీనిపై సమాధానం ఇస్తారని ప్రకటించారు. అయితే, సభా కార్యక్రమాలను అడ్డుకునేలా విపక్షాలు హంగామా చేయకూడదని స్పష్టం చేశారు.

విద్యార్థుల ఉద్యమం, దానికి సంబంధించిన పరిణామాలపై పూర్తి స్థాయి, సవివరమైన చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అయితే చర్చ జరుగుతున్నప్పుడు, హోంమంత్రి లేదా ప్రభుత్వం సమాధానం ఇస్తున్న సమయంలో విపక్షాలు సభలో అంతరాయం కలిగించకూడదు. హోంమంత్రి ఇచ్చే సమాధానాన్ని వారు వినాలని రిజిజు పేర్కొన్నారు. విద్యార్థుల ఆందోళనల సందర్భంగా ఢిల్లీలో పెల్లెట్ గన్స్, బీహార్‌లోని సివాన్‌లో ఏకే-47 వినియోగంపై పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా వివరణ ఇవ్వాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా, కేంద్ర మంత్రి తాజా ప్రకటనతో పార్లమెంట్‌లో ఎలాంటి వాడీవేడి చర్చ జరగనుందోననే ఆసక్తి నెలకొంది.

## విద్యార్థుల అసెంబ్లీ ముట్టడి

# రాంచీలో ఉద్రిక్తత





జార్ఖండ్ రాజధాని రాంచీలో విద్యార్థులు చేపట్టిన ఆందోళన ఉధృతమైంది. ఉద్యోగ నియామక పరీక్షల్లో అవకతవకలు, పేపర్ లీక్‌లపై చర్యలు తీసుకోవాలంటూ జేపీఎస్‌సీ, జేఎస్‌ఎస్‌సీ అభ్యర్థులు, విద్యార్థులు సోమవారం అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజధానిలో గందరగోళం నెలకొంది. నిరసనకారులను చెదకొట్టేందుకు పోలీసులు తొలుత వాటర్ కేనన్లు, తరువాత లాఠీఛార్జ్ కూడా చేశారు. కాగా, ఈ నిరసనల్లో పాల్గొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుంచి వేలాది మంది రైళ్లు, బస్సులు, ఇతర వాహనాల్లో రాంచీకి చేరుకున్నారు.

అసెంబ్లీ వైపు కదులుతున్న విద్యార్థులను అడ్డుకునేందుకు పోలీసులు భారీగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. అయితే ఆందోళనకారులు వాటిని దాటుకుంటూ ముందుకు సాగారు. పరిస్థితి అదుపు తప్పకుండా పోలీసులు వాటర్ కేనన్లు ప్రయోగించారు. వాటర్ కేనన్లతో నీళ్లు చిమ్ముతుండగా.. కొందరు విద్యార్థులు నృత్యాలు చేస్తూ తమ నిరసనను కొనసాగించారు. మరోవైపు, లాఠీఛార్జ్ చేయగా పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. పోలీసుల చర్యలను లెక్కచేయని కొందరు విద్యార్థులు బారికేడ్లపైకి ఎక్కి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నియామక పరీక్షల్లో పేపర్ లీక్‌లు, అవకతవకలపై విద్యార్థులు మండిపడుతున్నారు. పరీక్షల వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావడంతో పాటు తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని పట్టుబడుతున్నారు.

మరోవైపు.. విద్యార్థుల ఆందోళనకు మద్దతుగా సీఎం హేమంత్ సోరెన్ నివాసం వెలుపల బీజేపీ నేతలు నిరసనకు దిగారు. నియామక పరీక్షల్లో ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ ఆ పార్టీ నేతలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, విద్యార్థుల ఆందోళన, పోలీసుల చర్యలతో రాంచీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని విద్యార్థులు తేల్చిచెబుతున్నారు.

ప్రిలిమినరీ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలతో ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్కు చెందిన ముగ్గురు సభ్యులు ఆదివారం తమ పదవులకు రాజీనామా చేశారు. వీరిని సీఐడీ అధికారులు ఆగస్టు 10 నుంచి విచారించనున్నారు. ఇప్పటికే ఈ వ్యవహారంలో 10 మందిని అరెస్టు చేసిన పోలీసులు.. దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇదిలాఉంటే ఆందోళనకారులతో చర్చలు జరిపిన ప్రభుత్వం.. వారి డిమాండ్లలో అనేక అంశాలపై సానుకూలంగా స్పందించింది. కానీ, కేసు విచారణను సీబీఐకు అప్పగించాలన్న డిమాండ్‌పై స్పష్టత ఇవ్వకపోవడంతో తమ నిరసన కొనసాగిస్తున్నట్లు విద్యార్థులు ప్రకటించారు.

# ముందుగా 'తమిళ్ తాయ్ వాజ్తు' ఆలపించాల్సిందే

**- తమిళనాడు శాసనసభ ఏకగ్రీవ ఆమోదం**



తమిళనాడులో భాషా, సాంస్కృతిక గుర్తింపునకు సంబంధించిన కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల ప్రారంభంలో 'తమిళ్ తాయ్ వాజ్తు'ను తప్పనిసరిగా ఆలపించేలా ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని తమిళనాడు శాసనసభ సోమవారం ఏకగ్రీవంగా ఆమోదించింది.

తీర్మానం ప్రకారం తమిళనాడులోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, ఇతర అధికారిక కార్యక్రమాల ప్రారంభంలో 'తమిళ్ తాయ్ వాజ్తు'ను ఆలపించాల్సి ఉంటుంది. ముఖ్యమంత్రి విజయ్ ప్రవేశపెట్టిన తీర్మానానికి అధికార పక్షంతో పాటు ప్రతిపక్ష పార్టీల నుంచి కూడా మద్దతు లభించింది. డీఎంకే, అన్నాడీఎంకే, కాంగ్రెస్, పీఎంకే, వీసీకే, సీపీఐ, బీజేపీ, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్, తదితర పార్టీల సభ్యులు తీర్మానానికి మద్దతు తెలిపారు. అనంతరం తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందింది.

'తమిళ్ తాయ్ వాజ్తు' విషయంలో తమిళనాడులో రాజకీయ వివాదం కొనసాగుతోంది. ముఖ్యమంత్రి విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముందుగా వందే మాతరం, జాతీయ గీతం తర్వాత 'తమిళ్ తాయ్ వాజ్తు'ను ఆలపించడంపై విమర్శలు వచ్చాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో గతంలోలాగానే ముందుగా 'తమిళ్ తాయ్ వాజ్తు' గీతాన్ని ఆలపించాలనే డిమాండ్ మరింత బలపడింది. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో తాజాగా ఆమోదించిన తీర్మానం ప్రాధాన్యం సంతరించుకుంది..

'తమిళ్ తాయ్' కథేంటంటే..

ప్రముఖ తమిళ పండితుడు, ప్రొఫెసర్ పి.సుందరం పిళ్లై 1891లో 'మనోన్మణియం' అనే నాటకాన్ని రచించారు. ఆ నాటకం ప్రారంభంలో తమిళ భాషను, తమిళ నేలను 'తమిళ తాయి' (తమిళ తల్లి)గా కీర్తిస్తూ 'నీరారుమ్ కడలుడుత్త' పేరుతో పద్యాలను రాశారు. రానురాను ఇవి తమిళ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయి. వివిధ సాంస్కృతిక, విద్యా కార్యక్రమాల ప్రారంభంలో ఈ పద్యాలను పాడటం ఒక అనవాయితీగా మారింది.



## ట్రిబ్యునళ్ల సంస్కరణల బిల్లుకు ఆమోదం

ట్రిబ్యునళ్ల నియామక ప్రక్రియను బలోపేతం చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన "ట్రిబ్యునళ్ల సంస్కరణల బిల్లు-2026"కు లోక్‌సభ ఆమోదం తెలిపింది. సోమవారం సభలో వివిధ అంశాలపై విపక్ష ఎంపీల నినాదాల మధ్య ఎలాంటి చర్చ లేకుండానే ఈ బిల్లు మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. ట్రిబ్యునళ్ల నియామకాల్లో పారదర్శకత, స్వతంత్రత, ఏకరూపతను తీసుకురావడంతో పాటు వాటి పనితీరులో సమర్థతను పెంచడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వం పేర్కొంది.

ఈ బిల్లు చట్టంగా మారితే దేశంలో "నేషనల్ ట్రిబ్యునల్స్ కమిషన్" ఏర్పాటవుతుంది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి లేదా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి నేతృత్వం వహించే ఈ కమిషన్లో ఛైర్‌పర్సన్‌తో పాటు ఇద్దరు న్యాయ, ఇద్దరు సాంకేతిక రంగ నిపుణులు సభ్యులుగా ఉంటారు. ఈ కొత్త చట్టం ద్వారా ట్రిబ్యునళ్ల నియామకాలు, అర్హతలు, పదవీకాలం, వేతనాలు, సభ్యుల తొలగింపు తదితర అంశాలపై స్పష్టమైన నిబంధనలు అమల్లోకి రానున్నాయి. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ బిల్లు తీసుకువచ్చినట్లు కేంద్రం వెల్లడించింది. కాగా, ఈ బిల్లు అమల్లోకి వస్తే ప్రస్తుతం ఉన్న 2021 నాటి ట్రిబ్యునళ్ల సంస్కరణల చట్టం రద్దవుతుంది.

## కాలువలో కొట్టుకుపోయిన వ్యాన్

**- 9 మంది మృతి**



మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువను దాటుతున్న క్రమంలో ఓ వ్యాన్ నీటిలో కొట్టుకుపోయింది.

ఈ ఘటనలో బాలిక సహా తొమ్మిది మంది మృతి చెందారు. మరో ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. మొత్తం 11 మంది ప్రయాణికులతో ఓ వ్యాన్ సాత్వస్ నుంచి కాడ్లావడకు బయల్దేరింది. మార్గమధ్యంలో సారంగపర పట్టణ సమీపంలో ఝిరి కాలువ భారీ వర్షాల కారణంగా ఉప్పొంగి ప్రవహిస్తోంది. అయినప్పటికీ.. వ్యాన్ డ్రైవర్ దానిని దాటేందుకు యత్నించాడు.

ఈ క్రమంలోనే ప్రవాహ ఉధృతికి వాహనం నీటిలో కొట్టుకుపోయింది. ఈ ఘటనలో తొమ్మిది మంది మృతి చెందారు. మరో ఇద్దరు ఈదుకుంటూ సురక్షిత ప్రాంతానికి చేరుకున్నారు. మృతులను దేవాస్ ప్రాంతానికి చెందినవారిగా గుర్తించారు.

కాలువలో ప్రవాహం అధికంగా ఉందని, ముందుకు వెళ్లొద్దని గ్రామస్థులు అంతకుముందే వ్యాన్ డ్రైవర్‌ను హెచ్చరించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే గ్రామస్థులు తాళ్లు కట్టి సహాయక చర్యలు చేపట్టారు. బాలిక సహా తొమ్మిది మంది మృతదేహాలను వెలికితీశారు.

చైతన్య రథం సినిమా
మంగళవారం 11 ఆగస్టు 2026 X

# వామికాకు మంచిరోజులు..



అందాల భామ వామికా గబ్బికి ప్రస్తుతం మంచిరోజులు వచ్చినట్లుగా కనిపిస్తోంది. బాలీవుడ్ క్లాసిక్ చిత్రం 'జబ్ వుయ్ మెట్' ద్వారా చిత్ర పరిశ్రమలోకి వచ్చిన వామికా.. ఆ తర్వాత తెలుగులో 'భలే మంచి రోజు' సినిమాతో మన ప్రేక్షకులను అలరించింది. అనంతరం 'మాలై నేరత్తు మాయకమ్' చిత్రంతో కోలీవుడ్‌లోనూ మంచి ఎంట్రీ ఇచ్చింది. ఆయా సినిమాల్లో ఆమె నటనకు, పర్ఫార్మెన్స్‌కు మంచి మార్కులే పడినా, కొత్త అవకాశాలు మాత్రం అనుకున్న స్థాయిలో తలుపు తట్టలేదు. వచ్చిన ఏ చిన్న అవకాశాన్ని వదలకుండా తన టాలెంట్‌ను నిరూపించుకుంటూ ముందుకు సాగిన వామికా.. సినిమా అవకాశాల్లో కాస్త గ్యాప్ వచ్చినప్పటికీ, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను వామిక బాగా సద్వినియోగం చేసుకుంది. వరుస వెబ్ సిరీస్‌లలో నటిస్తూ ఫుల్ బిజీగా మారింది.

దాదాపు దశాబ్దం తర్వాత కోలీవుడ్‌లో లోకేష్ కనగరాజు నటించిన 'డీసీ' చిత్రంతో మళ్లీ గ్రాండ్ రీ-ఎంట్రీ ఇచ్చి భారీ విజయాన్ని అందుకుంది. 'డీసీ' సినిమాలో వ్యభిచార గృహంలో మగ్గిపోయి, బయటి ప్రపంచం తెలియని చీకటి జీవితాన్ని అనుభవించిన చంద్ర పాత్రలో వామిక కనబరిచిన నటనకు ప్రేక్షకుల నుంచి, విమర్శకుల నుంచి ప్రశంసల వర్షం కురుస్తోంది. ముఖ్యంగా సెకండాఫ్‌లో ఆమె ఇచ్చిన పర్ఫార్మెన్స్, ప్రధాన నటీనటులతో పాటు లోకేష్ కనగరాజు పాత్రను సైతం డామినేట్ చేసేలా సాగడం విశేషం. ఈ చిత్రం తమిళంలోనే కాకుండా తెలుగులోనూ భారీ కలెక్షన్లతో దూసుకుపోతోంది. దీనికి తోడు బాలీవుడ్‌లో 'భూత్ బంగ్లా' చిత్రంతోనూ ఘన విజయం సాధించడంతో, ఈ ఒక్క ఏడాదే ఆమెకు డబుల్ హిట్ లభించినట్లయింది. ఈ సక్సెస్‌తో వామికా గ్రాఫ్ ఒక్కసారిగా పైకి లేచింది. ప్రస్తుతం తెలుగులో ఎంతో క్రేజ్ ఉన్న 'గూఢచారి' సీక్వెల్‌లో నటిస్తూ బిజీగా ఉంది. ఇది కాకుండా తమిళం, హిందీ భాషల్లో మరో అరడజను సినిమాలతో ఫుల్ బిజీగా మారిపోయింది.

## 'లెనిన్' దర్శకుడికి రవితేజ ఛాన్స్!



'లెనిన్' సినిమా సక్సెస్‌తో దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరుకు డిమాండ్ పెరిగింది. మురళీ కిషోర్.. మాస్ మహారాజా రవితేజతో సినిమా చేయనున్నారనే వార్త ఇప్పుడు టాలీవుడ్‌లో చక్కర్లు కొడుతోంది. మూడేళ్ల క్రితమే మురళీ కిషోర్ ఓ కథను రవితేజకు వినిపించారట. కథ నచ్చినప్పటికీ.. మాస్ ఎంటర్‌టైన్‌మెంట్ కొంత తక్కువైందని భావించి అప్పట్లో ఆయన ఆ ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టారట. అయితే దర్శకుడి టేకింగ్, కథ చెప్పే విధానం రవితేజకు నచ్చడంతో అప్పటి నుంచే మురళీ కిషోర్‌పై మంచి అభిప్రాయం ఏర్పడినట్లు సమాచారం. ఇప్పుడు 'లెనిన్' విజయం ఆ నమ్మకాన్ని మరింత పెంచిందని టాక్. దీంతో ఈసారి ఎలాగైనా మురళీ కిషోర్‌తో కలిసి పనిచేయాలని రవితేజ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

ఇటీవల ఇద్దరి మధ్య కథకు సంబంధించిన చర్చలు కూడా జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్‌ను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించే అవకాశముందని టాక్. అయితే రవితేజ చేతిలో ప్రస్తుతం పలు సినిమాలు ఉన్నాయి. ఈ బిజీ షెడ్యూల్లో రవితేజ-మురళీ కిషోర్ సినిమా వెంటనే సెట్స్‌పైకి వెళ్లే అవకాశం లేకపోయినా.. ఈ కాంబినేషన్ మాత్రం దాదాపు ఖరారైనట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. మరోపక్క 'లెనిన్' తర్వాత మురళీ కిషోర్‌కు మరిన్ని ఆఫర్స్ వస్తున్నాయని తెలుస్తోంది.

## ముందు కాలుస్తాం.. తర్వాత మాట్లాడతాం!

అత్యంత శక్తిమంతమైన పోలీసు అధికారి పాత్రలో సీనియర్ నటి టబు సందడి చేయనున్నారు. ఇందులో భాగంగా 'ముందు కాలుస్తాం.. తర్వాత మాట్లాడతాం..' అంటున్నారు. విలక్షణ నటుడు విజయ్ సేతుపతి ప్రధానపాత్రలో పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'స్లమ్ డాగ్'. '33 టెంపుల్ రోడ్' అనేది ఉపశీర్షిక. ఇందులో గౌరీ హెగ్డే అనే పవర్‌ఫుల్ డిప్యూటీ కమిషనర్ పాత్రలో టబు నటిస్తున్నారు. ఆమె పాత్రను పరిచయం చేస్తూ చిత్ర బృందం సోమవారం వీడియో విడుదల చేసింది.





# కాంబో కుదిరినట్లేనా?

సూపర్‌స్టార్ మహేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా షేర్ చేసిన ఏఐ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. అర్జున్ రెడ్డి నుంచి యానిమల్ వరకు ప్రతి సినిమాలోనూ, తన ప్రతి ఆలోచనలోనూ ఒక విలక్షణమైన ముద్ర వేసే ఈ ఫైర్‌బ్రాండ్ డైరెక్టర్, సోషల్ మీడియాలో ఎలాంటి పోస్ట్ పెట్టినా అది ఒక సంచలనమే అవుతుంది. మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా చేసిన ఒక వినూత్న ప్రయోగం ఇప్పుడు టాలీవుడ్‌లో సరికొత్త చర్చకు తెరలేపింది.

మహేష్ తండ్రి, సూపర్ స్టార్ కృష్ణ ఐకానిక్ మూవీ కిరాయి కోటిగాడులోని మాస్ సీన్‌ను ఆ వీడియోలో రీ-క్రియేట్ చేశాడు. 'పేరు కోటిగాడు.. ఊరు తెనాలి. ఉద్యోగం కిరాయి తీసుకొని కాళ్లూ చేతులు విరగ్గొట్టడం' అంటూ కృష్ణ చెప్పే మాస్ డైలాగ్‌ను మహేష్ బాబు గొంతుతో, ఆయన బీడీ వెలిగిస్తున్న ఆల్ఫా మాస్ లుక్‌లో ప్రెజెంట్ చేసి అందరినీ షేక్ చేశాడు. ఇక దీంతో మహేష్ ఫ్యాన్స్ అందరూ సందీప్ - మహేష్ కాంబో ఫిక్స్





అయిన్నట్లే అని చెప్పుకొస్తున్నారు. గతంలో ప్రచారం పొందిన 'డెవిల్' ప్రాజెక్ట్‌పై సందీప్ హింట్ ఇచ్చారా అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. వారణాసి తరువాత మహేష్ .. సందీప్ రెడ్డి దర్శకత్వంలోనే ఒక సినిమా చేయనున్నాడని టాక్ నడుస్తోంది. ఒకవేళ భవిష్యత్తులో మహేష్ బాబుతో సందీప్ రెడ్డి వంగా సినిమా తీస్తే, అది కచ్చితంగా అత్యంత పవర్‌ఫుల్, రా యాటిట్యూడ్ ఉన్న క్యారెక్టర్‌తోనే ఉంటుందని ఫ్యాన్స్ బలంగా నమ్ముతున్నారు.

కాగా ఇక తనకు బర్త్ డే విషెస్ చెప్పిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ మహేష్ పోస్ట్ పెట్టారు. 'వారణాసి' తనకెంతో ప్రత్యేకమైన చిత్రమని పేర్కొన్నారు. ఆ సినిమా విడుదల కోసం తానెంతో ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. అభిమానులంతా గర్వపడేలా 'వారణాసి' ఉంటుందన్నారు.

# 'ఇంద్రపుత్ర'గా కిరణ్ అబ్బవరం

యువ కథానాయకుడు కిరణ్ అబ్బవరం 'ఇంద్రపుత్ర' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఇటీవల 'చెన్నై లవ్ స్టోరీ'తో తన ఖాతాలో మరో రూ. 50 కోట్ల సినిమాను కిరణ్ జమ చేసుకున్నాడు. 'క', 'కె-ర్యాంప్' తర్వాత కిరణ్ అబ్బవరం నటించిన 'చెన్నై లవ్ స్టోరీ'కి డివైడ్ టాక్ వచ్చినా... కలెక్షన్స్ మాత్రం నిర్మాతలను సంతృప్తి పరిచాయి. తరువాత తన 13వ చిత్రానికి కిరణ్ స్వయంగా దర్శకత్వం వహిస్తున్నాడు. దీనికి 'రియాలిటీ' అనే పేరును పరిశీలిస్తున్నారు. ఈ సినిమాతో కన్నడ నటి దేవికా భట్ తెలుగు సినిమా రంగంలోకి అడుగుపెడుతోంది. జాయ్ ఫిలిమ్స్ బ్యానర్ పై సుధాకర్ చాగంటి దీనిని నిర్మిస్తున్నారు. ఈ మూవీని డిసెంబర్ లో విడుదల చేయాలన్నది కిరణ్ అబ్బవరం ఆలోచన. ఆ తర్వాత అతని 14వ సినిమా సుకుమార్ రైటింగ్స్ లో ఉండబోతోంది. అశోక్ బండ్రెడ్డి, వంశీ నందిపాటి నిర్మించే ఈ చిత్రంతో సుకుమార్ శిష్యుడు వీరా కోగటం దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఇదో






క్రైమ్ థ్రిల్లర్ మూవీ.

దీని తర్వాత కిరణ్ అబ్బవరం మరో పాన్ ఇండియా మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఆ మధ్య సుధీర్ బాబుతో 'జటాధర' చిత్రాన్ని నిర్మించిన ప్రేరణా అరోరా.. జీ స్టూడియో తో కలిసి ఈ సినిమాను నిర్మించబోతున్నారు. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన ఓ పోస్టర్ ద్వారా స్వయంగా కిరణ్ అబ్బవరం సోమవారం చేశాడు. ఈ మైథలాజికల్ మూవీకి 'ఇంద్రపుత్ర' అనే పేరు పెట్టారు. అక్టోబర్ లో ఇది సెట్స్ పైకి వెళు తుంది. వచ్చే యేడాది జనం ముందుకు వస్తుంది. ఈ సినిమాను శ్రీకాంత్ పుప్పాల డైరెక్ట్ చేయబోతున్నాడు.

## మెగాస్టార్ సినిమాలో మీనాక్షి



అందాలతార మీనాక్షి చౌదరికి మెగాస్టార్ సినిమాలో అవకాశం వచ్చినట్లుగా తెలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవి, బాబీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సెకండ్ మూవీ ప్రస్తుతం సెట్స్ మీద ఉంది. ఇది 2027 సంక్రాంతికి వస్తుందని చెబుతున్నారు. ఈ సినిమాలో మీనాక్షి చౌదరి ఓ స్పెషల్ రోల్ చేయబోతోందట. ఇందులో చిరంజీవి సెకండ్ హాఫ్‌లో వచ్చే ఫ్లాష్ బ్యాక్ లో మాఫియా డాన్ గా కనిపించబోతున్నారని సమాచారం. ఓ డిఫరెంట్ లుక్ ను చిరంజీవి కోసం ట్రై చేస్తున్నారని, అది సినిమాకు హైలైట్ అవుతుందని అంటున్నారు. కెవిఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఈ సినిమాను వెంకట్ నారాయణ భారీగా తీస్తున్నారు. అయితే మీనాక్షి చౌదరి పాత్రకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.